శ్రీ రస్తు.

సత్యవిజయము.

అను

నామాంతరముగలశుద్ధాంధ్రనిర్వచనహారిశ్చంద్రోపాఖ్యానము

ఇది

కులాలకులుండును, ఆఙ్గ్లేయభైషజ్యకర్మచాతురీధురీణుండును,
ప్రస్తుతము అనంతపుర మండలములోని పెనుగొండ
పురనివాసియునగు,
అయ్యనకోట పార్థసారథి శ్రేష్ఠి
విరచితము.

మొదటికూర్పు

బళ్ళారి డి. వి. క్రిష్ణక్ అండుకంపెనివారి
రమావిలాస ముద్రాక్షరశాలయందు
ముద్రింపంబడియె.

1897.

దీనివెల రూ ౧—౦—౦ అంచెకూలి ౦—౨.

[All rights reserved.]

OPINIONS OF THE PRESS
AND
PUNDITS.

శ్రీ సత్యవిజయకృతివిమర్శనము.

——✻ శ్రీ యాంధ్రభాషా సంజీవని. ✻——

చెన్నపురి — హేవిళంబి నామ సం॥ జ్యేష్ఠమాసము.

సత్యవిజయము — ఇదియొకయచ్చ తెలుఁగుపద్యకావ్యము. ఇద్ది, అనంతపుర మండలములోని పెనుగొండలోనుండెడు, మ॥రా॥రా॥శ్రీ, అయ్యనకోట. పార్థసారధి సెట్టిగారిచే రచింపఁబడినది. ఈయది మిక్కిలిచక్కఁగానున్నది. ఇయ్యది సర్వకళాశాలాధ్యక్షులు వీక్షించిరేని, బి. ఏ. పట్టపరీక్షకుం దెలుఁగునఁబఠనీయగ్రంథముగా నిర్ణయింతురనియెంతుము.

సీ॥ కబ్బమచ్చ తెలుంగుగంగడు నొప్పెడుసత్యవిజయనామ సముచితంబు। ఘనహరిశ్చంద్రసత్కథపద్యమయమగుఁ బార్థసారథి బాల్యపరిచితంబు। నగుటనియ్యది గనసయ్యెడు నవనీతభాండంబనంగను బ్రబ్బునుబ్బు। భాగ్యవంతులకబ్బుఁబర కింపఁజవులుబ్బు నెఱపజ్ఞానాగ్నినిజమనియెడి। నేయిపొదవెడు నొక్కరూపా యనిచ్చి। కొనుఁడు చవుకగజనులు పెన్గొండనుండు। నట్టియయ్యనకోటన్వయాబ్ధి శ్శ్యుఁబరఁగు। పార్థసారధి సెట్టిప్రౌఢవ్యక్తిని॥

———:O:———

శ్రీఅముద్రితగ్రంథ చింతామణి.

సంపుటము. 10.) నెల్లూరు. జూన్ 1897. (సంచి. 6.

కృతివిమర్శనము.

1. పెనుగొండలోఁ బ్రస్తుతమునందాంగ్లేయ ప్రైమరీ [illegible] పాఠశాలయందు [illegible] అయ్యనకోట పార్థసారధి శెట్టిగారిచే రచి

యిఁవఁబడిన "సత్యవిజయమను నామాంతరముగల శుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానము" విమర్శనమునకై గ్రంథకర్తగారిచేఁ బంపఁబడి మాకార్యస్థానమలంకరించి నందున నదముట్టిలికించితిమి. ఇక్కవి కులాలకులుఁడు. మానెల్లూరు పట్టణవాసుఁడు. రాజకీయోద్యోగమునకై పెనుగొండలోఁగాఁపురమున్నవాఁడు. కుమ్మరవారిలోనొకకుమ్మరమొల్లదక్కఁ దక్కినవారెరును గ్రంథముల వ్రాసినట్లగపడదు. శ్రీమత్తిక్కనగారు నెల్లూరునందు భారతము రచియించుకాలమునఁగుమ్మరగురునాథుండను నొకరుఁడు లేఖరిగానున్నట్టులోకప్రసిద్ధమైనవదంతియున్నది. అది యటుండనిండు శ్రీపార్థసారథిశ్రేష్ఠిగారిగ్రంథమును మిగుల రమణీయముగ వ్రాసియున్నారు. వీరుశంకరకవి విరచితహరిశ్చంద్రోపాఖ్యానమును మాతృకగాఁగొని దీనినిశుద్ధాంధ్రనిర్వచనముగా రచియించియున్నారు. వీరు కొన్నిస్థలములయందు దానినతిక్రమించి మంచిమార్గములంబోయియున్నారు. అర్ధానుస్వారనియమమున్నీడక, రేఫశకట రేఫసాంకర్యములేక, క్త్వార్థకసంధిరాకుండునట్లునియమముగా రచించియున్నారు. శైలితోఁబాటు తెలుఁగుసామెతలనేకములగపడుచున్నవి. శ్లేషగలపద్యములచటచటఁగనఁబడుచున్నవి. ఈగ్రంథమునందలి చమత్కారముంజూపుటకు మాయభీష్టము చొప్పున విమర్శించినఁ బ్రతిపద్యమును మరలనిందుఁ బ్రకటింపఁబడవలసియున్నదిగాన నాపద్ధతిని విరమించుచున్నారము.

2. ఈగ్రంథమునందలి తృతీయాశ్వాసమున 205వ మాలినీవృత్తమున "సిరిపడఁతిబొజుంగా చేవరా కాసిగొంగా" యనియున్నది. బొజుంగనవిటుఁడనివిస్పష్టముగదా. సిరిపడఁతిబొజుంగా యను సంబుద్ధిపరముగానని తోఁచుచున్నది. బొజుఁగుశబ్దముభర్తయందుఁ బ్రయోగింపఁబడియుండలేదు. సిరిపడఁతికి విష్ణువుభర్తగానివిటుఁడుగాదుగదా. అచ్చతెలుఁగురామాయణమున బొజుఁగుశబ్దము విటునిపరముగఁబ్రయోగింపఁబడియున్నది. ఎట్లన,

క॥ సిరులచెలిమగనియడుగునఁ। గరమరుదుగఁబొడమిముజ్జగంబులయందుఱ్।
గిరగరికనెఱపుజక్కర। విరిఁబోఁడిబొజుంగప్రాఁతవెల్లువలగొంగా॥

అని ప్రయోగింపఁబడియున్నదిగాన నీపదమునుగుఱించి గ్రంథకర్తగారియభిప్రాయమును సటకుఁ గుతూహలపడుచున్నారము.

మఱియుఁ బంచమాశ్వాసమున 308వ పద్యము.

క॥ ఎందాఁకఁ బొద్దుజాబిలు। లెందాఁకిఁకఁ బ్రీతమినకు లెందాఁకఁ జగం।
బెందాఁకఁ జుక్కలుండునొ। యందాఁకీకబ్బ మెందు నలరుఁ గాతఁ॥

అనియున్నది. దాఁకశబ్దము దనుక యొక్క రూపాంతరముగదా. ఇది ద్రుత ప్రకృతికము లేకకళా. పైపద్యమున రెంటం బ్రయోగములగపడుచున్నవి. అందాఁకీకబ్బము" అనునపుడు కళగాను దక్కినస్థలముల ద్రుతప్రకృతికములుగాఁ బ్రయోగించుటకుఁగల కారణమును వినఁగోరుచున్నారము. ఈగ్రంథమున 1189 పద్యములున్నవి. గ్రంథము వెల యంచకూలితోఁ జేరి రు 1—2—0 లు భాషాభిమానులందఱుఁ దప్పక తెప్పించుకొని చదివి గ్రంథకర్తను గౌరవింతురని కోరుచున్నారము.

---:o:---

ప్రభావతి.

కడప 1897సం॥ సెం నెల 24 తేది.

సత్యవిజయము:—ఇయ్యది అయ్యనకోట పార్థసారథి శ్రేష్ఠియను కులాల కులాలంకారునిచే శుద్ధాంధ్రమున నిర్వచనముగ రచియింపంబడినది- ఇక్కవి నెల్లూరుశంకరకవికృతహరిశ్చంద్రోపాఖ్యానమును మేలుబంతిగఁగొని నిజచమత్కృతిం జేర్చి యిద్దానినైదాశ్వాసములుగ రచియించినాఁడు- శ్రీమద్రామాయణమునాంధ్రమున రచియించిన మొల్ల అను నిక్కులపుగరితకు యిప్పటివఱకుఁగలిగియున్న నద్వితీయత్వమునకు నిక్కవివరుండు హానిదెచ్చె- ఆయమకవిత్వమున ఛందోవ్యాకరణశాస్త్రవిరుద్ధ ప్రయోగములు పలుచోట్లఁ జూపట్టుటంబట్టి యక్కొంత వాపికొననాయమయె యీయనగాఁ బుట్టిరవింశజుఁడగుట నీహరిశ్చంద్రుచరిత్రంబున లక్షణముగాను- సరసముగాను రచియించెనా జూపట్టెడు- ఈకవివ్యవహారదశలోఁదనకుఁగల ఆంగ్లేయభైషజ్య కర్మసంబంధములగు తొందరలెన్నియున్నను నీకృతిం వ్రాయుటకవకాశముగలిగించుకొనుట మిగులశ్లాఘ్యమైయున్నది-ఈయనకుఁగలయాంధ్రభాషాపాండిత్యమసదృశము- కవితానైపుణ్యమును అర్థసౌలభ్యమును పాకసౌష్ఠవమును సెన్నఁదగియున్నవి- శ్రీకుమారాభ్యుదయకృతికర్తయు వీరును శ్రీవైష్ణవమతానుసారులయియున్నను నామతమునందు వారికున్న పక్షపాతము వీరికిలేనట్లు వారిగ్రంథములో రతిశివసంవాదమున్న, దీనిలో హరిశ్చంద్రుఁడు విశ్వేశ్వరు నిదర్శించుపట్టును జూచినవారికి విస్పష్టమగు- మఱియులోకోక్తులను నా

నముగ నిమిడించుకొను నేర్పు వీరియందు లెస్సగా గనుపడుచున్నది- దీని చతుర్థా శ్వాసములోని శుద్ధనిరోష్ఠ్యసీసము- కందగర్భితమణిగణనికరము వీనిం జూడ వీరికి చిత్రబంధకవితానైపుణియును గలిగినట్లు తెలియుచున్నది- అప్పకవిమతము ననుసరించి యితని గ్రంథమును నిరసించువారికి గాకపోయినను నిష్పక్షపాతబుద్ధిం జూచువారికి మాత్ర మీప్రబంధ మధునాతన గ్రంథములలో వన్నె మీఱుచున్నట్లు గన్పట్టక పోదు

:o:

ఆంధ్రప్రకాశిక.

చెన్నపురి.—1897 సం॥ ఏప్రేలు 14వ తేది

దీనిని రచియించినకవి అయ్యనకోట పార్థసారథిశెట్టి. యీతండు కులాలకుండు. ఇప్పుడు పెనుగొండలో హూణవైద్యమును చేయుచుండువాఁడు- యిదివఱకెందఱో కవులు పూర్వికులు నాధునికులుం గూడ నీసర్వోత్కృష్టంబగు సత్యహరిశ్చంద్రుని కథను పురాణమువలెను ప్రబంధశైలిని నాటకముగను రచియించియున్నారు. అంకుశంకరకవి విరచితంబగు హరిశ్చంద్రోపాఖ్యానము మొదటిది- దీనియందలి శైలి పురాణ శైలిగా నుండును. ఈసత్యవిజయము నందలి శైలి యున్ననో ప్రబంధ పక్కిం బొసఁగియున్నది- ఇందలి కథాభాగము "ఆబాలగోపాలముగ" మనకుఁ దెలిసినదియయినను దీనికీకవి తేటయగు నచ్చతెలుగున నవకవితాచాతురీధురీణతవలన హృదయరంజకముగ రచియించి యుండుటం బట్టి ఈగ్రంథ మెంతయుఁ జదువఁ దగియున్నది. ఇతనికవిత్వము సులలితము- అచ్చతెలుఁగుగ నుండవలయుననియు నిర్వచనముగా నుండవలయుననియుఁ గట్టుబాట్లేర్పఱచుకొనినను గ్రంథము యొక్క నడక బహుశ్లాఘ్యతరముగా నున్నది- కొందఱు పురాతనకవులవలెగాక యీనాయకుని కవి పురాద్యష్టాదశవర్ణనలయందు నమితముగఁ దేలిపోవకను హొచితంబులగు శబ్దార్థాదియలంకారంబులఁ గొన్నిటిని మాత్రమే మితముగఁ బ్రయోగించి నూతనములగు నపూర్వ నాదులఁ గల్పించియెంతయు రమణీయముగఁ జేసియున్నాఁడు- మొట్టమొదటిదియగు నింద్రప్రభారంగమును వసిష్ఠవిశ్వామిత్రులకోపాటోపంబులను జక్కఁగ వ్రాసియున్నాఁడు- ఇక్కథాభాగమునకు కందుకూరి వీరేశలింగము పంతులుగారిచే వ్రాయఁబడిన హరిశ్చంద్రనాటకము నందలి మొదటియంకమునం బోలి

ఁయున్నది- వేఁటవర్ణన పెద్దనగారి వర్ణనవలెనున్నది- రెండవయాశ్వాసము అలంకారభూయిష్ఠమయి రసికజనమనోభిరామంబుగనున్నది- అయిన నీగ్రంథమునందెల్లయుత్తమోత్తమంబగు భాగము నాలుగైదవ యాశ్వాసంబులేయని నొక్కి వక్కాణింపఁదగియున్నవి- ఇందు శోకరసంబు అమితంబు- బీభత్సభయానకరసంబులు చెలువొందియుండుటం బట్టియు లోకోక్తులనేకములు సమయోచితంబుగఁ బ్రయోగింపఁబడుటబట్టియు చంద్రమతిహరిశ్చంద్రులయొక్క దుఃఖము కఠినచిత్తుల మనసులంగూడఁగరఁగించునంతటి స్వాభావికముగనున్నది. కాలకౌశికుని కఠినస్వభావము మిగుల సహజముగనుండునటుల కవి బాగుగవ్రాసియున్నాఁడు- ఈకవియొక్క కవితామాధుర్యప్రాశస్త్యంబులఁ బ్రకటింపనీయొక్క గ్రంథమే చాలును. చదువఁజదువనితనివాక్కు నిరర్గళమై క్లిష్టరహితమై సొంపుగనియున్నది, ఇతండీయచ్చతెలుఁగునందు యమకములను వృత్తములను దండకమును సహజముగనుండునటుల కవనము చేసినదీతియెంతయుఁ బొగడఁదగియున్నది- అంత్యప్రాసములును ముక్తపదగ్రస్థములును గాక శ్లేషాద్యర్థాలంకారములచే నీకవితయను బాలికారత్నమునలంకరించియున్నాఁడు- ఈయనకవిత్వమునందెల్లెడలను రమణీయంబులగు పద్యంబులనేకంబులచ్చటచ్చటఁ గానవచ్చెడి.

——:0:——

శశిలేఖ.

చెన్నపురి. 1897సం॥ మే నెల 4వ తేది.

సత్యవిజయము అను నామాంతరము గలశుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానమును కులాలకులుండును, ఆంగ్లేయభైషజ్యకర్మ చాతురీ ధురీణుండును ప్రస్తుతము అనంతపురమండలములోని పెనుగొండపురనివాసియునగు మ॥రా॥శ్రీ అయ్యనకోట పార్థసారథిశెట్టిగారిచే వ్రాయంబడి మాకార్యస్థానమున కనుపంబడినది- హరిశ్చంద్రకథ మనదేశములో నెల్లవారికిం దెలిసినదైనందున దీనిగురించి వ్రాయవలసిన యవసరమంతగాలేదు- పాకమునరసముగానున్నది- సెట్టిగారికౌశలమును జూపుకొన్నిపద్యములనిటముద్రించితిమి.

* *

గీ॥ పాలబుగ్గలు చేరెల్లకాలుగనులు। మొలకనూఁకటులపరంజితళుకుటాడలు।
సిగ్గెలుంగనిపిఱుఁదులుఁ జిన్నినగవు। లలరనడచెడుఁబడితప్పటడుగులిడుచు॥

గీ॥ అలవసిష్ఠునిపద్దేటంగలిపిపేరు। వడసెదనటంచుందలంచిన, "వస్ష్ఠియాన।
మొదలుచెఱచె" నన్నట్లునామొదటిపలుకు।ప్రతినకేచేటునేండుపాల్పడంగనయ్యె॥

క॥ మగవారికం టెమగువలు। తెగువకై వెనవాఱురెట్లుదేరుదురనిచె।
ప్పంగంబెద్దలకడవింటిని। దగనీయెడనద్దినేండుతాఁరాఁక్రాణించెకే॥

సెట్టిగారు ఆస్పిటల్‌అస్సిస్టెంటుపనులంజూచుచు, ఆంధ్రభాషమీందయిం తయభిమానముంగలిగి గ్రంథరచనకువ్యవధికలిగించికొనిన దెంతయుశ్లాఘనీయము. గొప్పయుద్యోగములందుండువారికినీభాషయందిట్టి యభిమానముండినచో నిదివ న్నెకెక్కనుటకు సందేహములేదు.

————:o:————

ఆంధ్రభాషయందుశబ్దసామగ్రియత్యల్పమగుట- గ్రంథములరచించుటమిగు లకష్టముగనుండును; అయినను నీగ్రంథము బహుశ్లాఘాపాత్రముగ నిర్వహింపఁ బడియున్నది.

2. శైలి:—ప్రశస్తములు- కవిసమయసిద్ధములు- మృదుమధురములు-సం దర్భోచితభావరసోత్పాదకములు- విస్పష్టార్థసూచకములు- నగు, శబ్దములు, స మాసములు, వాక్యములుంగలిగి హృద్యములగు పద్యములచే నిర్దుష్టభాషాభూయి ష్ఠంబును, కదళీపాకవిపాకమహితంబును, శయ్యార్థచిత్ర- శబ్దచిత్ర, స్వభావోక్త్యా దికావ్యాభిరామంబును నై మిగులసొంపుసంపాదించుచున్నయది. ఈయంశములకన్ని టికి నీగ్రంథమునుండి యనేకోదాహరణములం జూపవచ్చును- గ్రంథముపుశ్రద్ధ తోంజదువనవకాశములేనివారలు,సులభముగంజూడనవకాశముగలుగునట్లు- కొ న్నిటినిమాత్రమిటంజూపుచున్నాను- పరిశీలింపుఁడు.

విషయము.	ఆశ్వాసము		పద్యసంఖ్య.
1. శైలి:—	1	...	54- 55- 149-160- 169-170.
	2	...	14-26-74-101-103-105-110-130-131-148-165-177-183-186-193-198
	3	...	4- 18- 126- 160- 173- 193.

	4	... 4-5-14-19-69-76-83-103-104-149-193-208.
	5	... 29-32-33-36-37-45-57-76-114-145 243-253.
2. శయ్య.	1	... 119.
	2	101-103-106-125-129-130-131-172-177
3. శబ్దచిత్రము	1	... 129-170.
	2	... 29-54-55-101-103-149-165-239.
	3	... 158-188.
	4	... 19-76-257.
	5	... 86-94-106-153.
4. అర్థచిత్రము	1	... 1-50-51-61.
	5	... 113.
5 స్వభావోక్తి	2	... 17-130-163.
	4	... 115-169-180.
	5	... 18.

3 కవిత్వధారానిరర్గళప్రచారంబై విలసిల్లుచున్నయది- పద్యములు ప్రయత్నపూర్వకంబుగఁ గూర్చఁబడినవి గాఁ దోఁపవు- శబ్దములు- తాముగాఁ దమతమ నెలవుల నెలకొని, పద్యములుగా నేర్పడి, కవికిస్ఫురించినవో యను భ్రమ కలుగుచున్నది.

4. అల్లికబిగి యనన్యసామాన్యంబై విరాజిల్లుచున్నది- మొదటిమూఁడాశ్వాసములయందలి పద్యములు ప్రౌఢమృదుతరబంధములుగాను, తక్కిన రెండాశ్వాసములయందలి పద్యములు ప్రౌఢతర- మృదుబంధములుగాను దోఁచుచున్నవి.

5. గణవైరళ్యంబును- యతిప్రాససౌలభ్యంబును గ్రంథంబు నందంతట నేకరీతిగా నిండి, యత్యంతహృదయంగమములై యున్నవి.

6. శబ్దసామగ్రియన్ననో- యాంధ్రశబ్దగ్రామమో- [illegible]కీవాసగ్రామ మనిరూఢిగాఁ జెప్పవచ్చును.

7. ఇతరశుద్ధాంధ్రగ్రంథకర్తలవలెఁగాక, యీకవితనగ్రంథమునను నిరంకుశకవితాపాండిత్యసూచకములగు ననేకవృత్తములను రచించియున్నాఁడు యిదిమిగులశ్లాఘనీయము.

8. ఈగ్రంథమిదివఱకుఁగల శుద్ధాంధ్రగ్రంథములకెక్కువయని- కాని- తక్కువయనికాని వివరించుటకుందగిన తారతమ్యపరిజ్ఞానము నాకులేకున్నను, వానితోనిదిసర్వవిధములఁదులఁదూఁగఁజాలియున్నదని మాత్రము నేనునొక్కివక్కాణింపఁగలను.

9. ఈకవి- నణ- ప్రాసమైత్రినంగీకరించియున్నాఁడు (2 యాశ్వాసమున 209 పద్యము)- ఇదిప్రమాదవశమునఁగలిగియుండవచ్చును, మతాంతరమనిభావించినదోషముండదు,

10. కొన్నిపద్యములయందుఁ బాదాదిని అర్ధానుస్వారములును పఁబడియున్నవి. (1ఆశ్వాసము 121-125-138, 2ఆశ్వాసము 18-19) ఇవియచ్చుతప్పులుగానుండవచ్చును. కొందఱీది సరియనిభావించి యుండునట్లుందెలియ వచ్చుచున్నది. పూర్ణార్ధబిందువులు, అన్వర్థమగు-అనుస్వారనామముకలవి- వాఁడు-వీఁడుమొదలగుశబ్దములయందదియే యక్షరముననుసరించిపలుకఁబడునదియు సువ్యక్తముకాకున్నను, అతఁడు, ఇతఁడు- మొదలగువానియందిదిపూర్ణబిందువై, తకారముననుసరించియుచ్చరింపఁబడి, యాతకారమునుగురువర్ణముగాఁజేయుచున్నది. ఇందువలననీయనుస్వారములు వెనుకటియక్షరములననుసరించి యేయుండునని చెప్పనగు- ఈకారణముచేనట్టియర్ధానుస్వారములు పాదాంతములయందు నిలువఁదగియుండునుగాని పాదాదియందునిలువవు.

రొద్దము॥ హనుమంతరావు,

ప్లీడరు, పెనుగొండ.

———:O:———

సీ॥ జల్లిపదంబిడకల్లుపథంబునఁదెల్లమిఁజనునచ్చఁదెలుఁగులందుఁ। దొలికవివర్ణనల్దాలఁగకవానికిన్వన్నెవెట్టునవీనవర్ణనలను। బాకశయ్యారసభావముల్దఱుఁగని శబ్దచిత్రార్థపాష్కల్యములను। దోషంబులేశముద్దారయనివ్యాకృతినలయలంకృతిలక్షణానుకృతుల..। కృతులకేకాకకృతులిటుకృతములగునె। యగునుగద పార్థసారథియగుటఁదనకు। సత్యపూర్వవిజయపరిష్కర్తయగుచు। మఱిసదార్జనకీర్తిచేమలయానగుట॥

పంచాంగం. దేవరాజపెరుమాళ్,

తెలుఁగు పండితుఁడు,

S. P. G. College Vepery, Madras.

శ్రీలక్ష్మీనృసింహాయనమః.

క॥ అయ్యనకోటాన్వయభవుఁ। డయ్యనవద్యగుణమణిగణాప్తిన్ సిరిగ।
న్నయ్యనగుపార్థసారథి। యయ్యనడపెసత్యవిజయమచ్చతెనుఁగునన్॥

క॥ సత్యహరిశ్చంద్రకథన్। సత్యాధిపసత్యధీశసత్యపులకృపన్।
సత్యవిజయమనుపేరన్। సత్యాచ్ఛాంధ్రోక్తిఁబార్థసారథిసెప్పెన్॥

క॥ ధరశుద్ధాంధ్రగ్రంథము। లరుదగుటంజేసికవులకక్కుబ్బమ్ముల్।
విరచించుశక్తిలక్ష్మీ। నరసింహుఁడొసంగుగాతనవసత్కరుణన్॥

గంజాముమండలము
పర్లాకిమిడి.

ఇట్లు.
మచ్చ- వేంకటకవి.

19—4—1897. శ్రీశుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశచరిత్రాద్యనేక గ్రంథకర్త.

—:o:—

సీ॥ ముచ్చటగానున్నదచ్చతెనుంగిది, కతయన్నఁబుణ్యంపుఁగలిమికాదె। పదము
లన్నొరసాస్పదములు, భావంబు భావరంజనమయివఱలుచుండు। శబ్దాద్య
లంకారసారస్యమునమించు నర్థగౌరవతచేనధికతఁగను। పద్యపద్యమునం
దుఁబరఁగులోకోక్తులు వృత్త్యనుప్రాసంబువిస్తరిల్లు॥

గీ॥ నౌరకవిపార్థసారథిభూరికీర్తిఁ। గంటివిదినీపురాకృతకర్మఫలము।
మించెనీకృతితెనుఁగునమిన్నయనఁగ। హెచ్చుపల్కనదిమొగమిచ్చకమగు॥

క॥ ధాత్రినినీదగుసత్కృతి। చిత్రచమత్కృతులవెలసిచెల్వొందుక్రియన్।
మిత్రమ, నీదగుకీర్తియుఁ। బత్రిరఘునికృపనుబ్రబలిప్రస్తుతికెక్కున్॥

బళ్ళారి,

కోలాచలం శ్రీనివాసరావు,
2వ గ్రేడు ప్లీడరు.

—:o:—

సుధీరత్నమా॥

భవత్ప్రేషితంబగుసత్యవిజయంబను నామాంతరంబుచేఁ గ్రాలెడుశుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానంబను కావ్యరత్నంబునేనంది సంతసించితి. అదిమృదుమధురపదసందర్భములుగలిగి చక్కనిస్వభావోక్త్యౌచిత్యాలంకారములచేతను, మహాకావ్యోచితవర్ణనలచేతను శ్లాఘ్యతరమగు కవిత్వశైలిచేతను జెన్నొందితెలగనార్య కూచిమంచితిమ్మకవి వగులకవిత్వమునసుకరింపుచున్నయది. ఇట్టిశు

ద్ధాంధ్రగ్రంథములఁ గళాశాలాధిపతులు ప్రథమశాస్త్రపరీక్షకుం బఠనీయములుగ నేర్పఱచుటొప్పగునని నాయభిప్రాయము.

బళ్ళారి.

ఇట్లు తమ నెచ్చెలి,
శ్యామజి. ఆనందరావు.

———:o:———

సన్మార్గబోధిని.

Bellary, 28th August 1897.

REVIEW.

ఓం.

ఈ యిహలోకమునందు మానవుల కనుభవింపదగిన యానందములలో కావ్యామృతరస పానానందము ముఖ్యమని యార్యులు చెప్పియున్నారు. అటులుండ, ఈ సత్యవిజయంబను గ్రంథపఠనముచేత యట్టిఆనందమును పొందుదుమోయను సందియంబువలదు. ఏలయనదీనినిరచించిన మ-రా-శ్రీ, (I. Parthasarathy Chetty) అ. పార్థసారథిశెట్టి అనువారు, సర్వజనానందకముగా జేసినవారేగాని తనపాండిత్యమును లోకమునకు వెల్లడిజేయపూనుకొన్నవారు కారు. ఈ భావము ఈ కృతినిపఠించిన తెలియఁదగును. ఇందుకు నిదర్శన మీగ్రంథమును పామరజనులకుఁదెలియునటుల వ్రాసియుండడమే. ఈగ్రంథమునందలి పదలాలిత్యము, పాకసైలక్షణ్యము, శబ్దసౌష్ఠవంబు తత్తద్ఘట్టోచితాన్యాదృశానవద్యానేక పదాద్యభినివేశ చాతుర్య సాహిత్యము, తత్తద్వర్ణన సందర్భ సముచిత సాభిప్రాయ పద్యములును గొనియాడదగియున్నవి. ఇందుకునిదర్శనములైన నీక్రింద కొన్నిపద్యములు వ్రాయబూనెదము.

సీ॥ కడిమిరావులుదండ నడరనుంటిమి కానఁగడిమిరావులుదండ నడరఁగలిగె।
నెత్తమ్ములఁదలిర్ప నేర్చియుంటిమికాన నెత్తమ్ములఁదలిర్ప నేర్పుగ[illegible]। వే
గులుగనుసన్న వెలయునుంటిమికాన వేఁగులుగనుసన్న వెలయఁగలిగె।
లేఁకలుదరిఁగ్రాలి పీఁకనుంటిమి కానలేకలుదరిఁగ్రాలవీకగలిగెఁ।
[illegible]పైదర్పమస్సోకికంబుపవనిఁ। దొలఁగివచ్చియు నయ్యదిగలిగె మగుడ।
నను[illegible]పుంజలుకుల ననుఁగుఁజెలియ। నడజడిదొలంగ నడజడినుడిపి
మజేయు॥

సీ॥ కీరములార నీటిజక్కవలార మీరైనఁజూపరే నాముద్దుపాపనిందు। దరులార
చెంచుచౌదరులార మీరైననరయరే ననుగన్నయనుఁగునిందు। మయులారరే
యిద్రిమ్మరులార మీరయినఁగానరే నామేలికందునిందు। గిరులార మెకవుసం
గడులార మీరయినఁగంటిరే నాకూర్మికొమ్మనిందు॥ కొమ్మలార నిరాహారికొ
మ్మలార। మావులార నెఱాగాడ్పుమావులార। దారులార జగాజడదారులార।
ఏడనున్నాఁడో యెఱిఁగింపరేకొమారు॥

సీ॥ చిగురాకుతలిమంబుఁ జిన్నబుచ్చెడు నీదునునుగేలు గవకె యిప్పినపుగంట్లు।
నెత్తమ్మితూండ్లమన్నింపనిసదుకై దండలకాయిట్టిదడపుగట్లు। పూదుమారంబిం
తపాలయనోర్వనిసీదు నంజలకాయిట్టియరిదిత్రొక్కు। అలరింతమోవఁబేరల
యు సీజిగిమేనికాయిట్టి కడిఁదివగ్గంపుటురులు॥ అనయమునవళ్ళనైనిండ్లనం
తిపురిని। గలిమిమెలఁగెడు నీకెయీవెలుచపాటు। కటకటాయల్ల తొలిజన్మ
గట్టువ్రాఁత। దరమెతప్పింపఁ బుడమినెవ్వరికి నేని॥

చ॥ అనియనిఁదీయువాని ననునారయరేయని వేఁడువానిఁజి। వ్వనుబుఃబునంటు
వానిఁగయివాలిడకే మఱువానిఁబ్రోవఁగాఁ। జనుపడునేను సేఁడరయంబైద
దలి, నందున- నాలి, నేతెఱం। గునఁగొలనాక యిక్కడిఁదికొంతమునకా దెగ
టార్తునకక్కటా॥

ఉ॥ ఏటికివేల్పుజేనికడకేగితి, నేగితిఁబో, యతండునం। దేటికినిక్కువంబుపలుకై
త్తెనొ, యెత్తెనుబో, వసిష్ఠుఁడం। దేటికి వీనినెక్కువగనెంచెనొ, యెంచెనుబో,
యెఱుంగకే। నేటికినామికకా బ్రతిననెన్నితిఁ గల్గరివీనిఁజేయఁగకా॥

తాత్కాలికపు స్థితినిఁబట్టిచూచిన భూమండలమంతయు రాజభాష యైన హూణభాషాచ్ఛాదనమై యున్నదనుట తెల్లంబైనవిషయము. హిందువులు మన స్వదేశభాషలయిన ఆంధ్రద్రవిడము మొదలయిన భాషాపఠనములను మూలకుఁద్రోచి, విశేషముగా తనుయొక్కయు, తమసంతానములయొక్కయు కుశలత్వమునకు హూణభాషాభివృద్ధియందే తనమాతనువిడిచిపెట్టి లంజ తల్లినిగౌరవించురీతి, ఉపయోగపరచుచున్నారు. ఇటువంటికాలములో ఈ సత్యవిజయంబను గ్రంథంబుబయలుపడినది ఆశ్చర్యమయినఅంశమై కొనియాడదగియున్నది. పూర్వపుకవీశ్వరులచేత రచియింపబడిన అన్ని కావ్యములలో శుద్ధాంధ్రమైన రచియింపబడినవాటిసంఖ్య మిక్కిలికొంచము వాటిలో నిర్వచనరూపముగా నుండునవి లేనేలేవనితోచుచున్నది. ఇప్పుడుండు శుద్ధాంధ్రకావ్యములన్నియు

ఆధునిక కవులచేతరచింపఁబడినవి. అటుండ ఈ గ్రంథముశుద్ధాంధ్రనిర్వచన రూపమైవ్రాసియుండుటనుఁబట్టి ఈ గ్రంథకర్త వాణీకటాక్షమును బొందినవారై నెగడువారుగానున్నారు ఈరివంటివారు యికకొందరు శ్రమపడి మనస్వదేశభాషలనభివృద్ధిచేయుదురని నమ్మియున్నాము. పాపీచిరాయుః, సుకృతీ గతాయుః అనుటకువిరోధముగా, విశ్వాత్మకుడయిన యాపరమాత్మ, ఈసత్యవిజయపుగ్రంథకర్తలయిన మ-రా-శ్రీ. పార్థసారథిశెట్టిగారికి ఆరోగ్యములనిచ్చి యిటువంటిగ్రంథములనింకయునేకము వ్రాసి లోకమునకుపకారమొనర్చి, యెల్లర స్వదేశాభిలాషితులుగఁజేయుటకు ప్రోద్బలపరచవలెనని ఆ పరమాత్మనుగూర్చి వందనములొనర్చుచున్నాము.

C. R. N,
Bellary.

:o:

— * శ్రీమతే రామానుజాయ నమః * —

ఉత్పలమాలిక

శ్రేష్ఠకవిత్వనవ్యమణిసింధువతంసము పార్థసారథి।
శ్రేష్ఠికృతంబుఁదత్కృతివివరేణ్యసమర్పితకావ్యసన్మణి।
ప్రేష్ఠముఁగేవలాంధ్రమునరీణవచోవిభవాతిరేకబృం।
దిష్ఠమునందినందితమతిన్ సరవిన్ బఠియించినాఁడనే।
నిష్ఠనుదత్ప్రబంధమకనిష్ఠమనస్కృతినాదిమండిభ్రా।
జిష్ఠము సాధువృత్తతతిచే స్తవనీయగుణక్రియాళిభూ।
యిష్ఠము చిత్రచిత్రతరనైకవిధావృతసద్రసాళిబం।
హిష్ఠము సౌమనస్యజనతేడితభాస్వదలంక్రియాళిబృం।
దిష్ఠము చూడఁజూడఁగమ్రదిష్ఠమనోహరవాక్యపుంజసా।
దిష్ఠము బంధరీతులఁబ్రథిష్ఠము గర్భకవిత్వనైపుణీ।
స్ఫేష్ఠము దోషరాశికెదవిష్ఠము చిత్రకవిత్వచాతురీ।
స్థేష్ఠము శ్రీవిలక్షణసుశిక్షితశిష్టప్రయోగయోగవ।
క్షిష్ఠము ధీభ్రశిష్టహితరీతినిలక్షణలక్ష్యకోటనా।
ల్పిష్ఠము పాతకాళికద్రపిష్ఠమటంచుఁదలంచువాఁడఁదక్షే।
పిష్ఠప్రథావిధానవయవిష్ఠగతిన్ సుధురీణమార్యనే।
దిష్ఠచరిష్ణువాటనుబత్రిష్ఠఁగనన్ ధరనందియుంబె, క్షో।

విష్ఠగుణాంకులై తమప్రతిష్ఠకుఁ గాఁ బరకావ్యదూషణల్ ।
నిష్ఠురవృత్తిఁ జేయు నవినీతులు లేని విశిష్టశిష్ఠనల్ ।
గోష్ఠుల వాసి వన్నెఁగని తోరము గాఁ గధరిత్రిపై నిద్రా!
ఘృష్ఠశుభంబుఁ గూర్చుఁ గవికిన్ గృతిభర్తకృపావశంబునన్ ॥

కం॥ విశ్వామిత్రుఁడు దక్కఁగ
విశ్వంబున నెవఁడు సత్యవిజయము రోయున్ ।
విశ్వామిత్రుఁడు దక్కఁగ ।
విశ్వంబున నెవఁడు సత్యవిజయము రోయన్ ॥

ఉ॥ తిమ్మనయాంధ్రసత్కృతులఁ దీరిచి తీరిచి నేర్చినట్టి పా। కమ్మున పార్థసారథి జగన్ను
తరీతినిదొట్టతొల్తనే। స్వమ్ముగఁ జేసికొంగలిగెఁ జంద్రమతీశుకథన్ వెనుంగుప।
ద్యమ్ములవ్రాసి, సత్యవిజయమ్మన శౌరికృపావశంబునన్ ॥

ఇట్లు
సుకవిజనవిధేయుఁడు,
వావిలికొలను సుబ్బరావు.

వైజయంతి. *Septr, & October. 1897.*

కృతివిమర్శనము — సత్యవిజయము.

మ-రా-రా-శ్రీ, అయ్యనకోట పార్థసారథిశ్రేష్ఠిగారిచే రచితమైన సత్యవిజయం బను శుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానముఁ దత్కృతికర్తగారివలనం గృతజ్ఞతాపురస్సరంబుగఁ గైకొంటిమి. శుద్ధాంధ్రనిర్వచననియమ వాగురాబంధనంబులకు లోఁబడియునిక్కవి నిజానుపమరచనాపాటవంబు తేఁటపడ నీకృతిమణి నాంధ్రజనులకొసంగి కృతార్థులగుటకు సంతసించితిమి ఇక్కావ్యంబునందలి శైలియెంతయు హృద్యంబై వఱలుచున్నది.

వర్తమానకవితిలకస్తుతిపద్యంబిందుం బొడగాంచుచున్నది.

తే॥ ఇప్పటికయీనరులమఱిమెప్పఁగన్న, కందుకూరివీరేశలి[illegible]మునకెరఁగి
పార్వతీశ్వరశాస్త్రికిబత్తి నలిపి, మదిని వేంకటరత్నశర్మను దలంతు. పు. 3 ప. 14

అసమానశేముషీవిభవులగు నిక్కవిత్రితయంబును వినుతించు నిప్పద్యంబే కృతికర్తగారియార్జవంబును, గుణాగుణవివేక పరిజ్ఞానవిచక్షణత్వంబుఁ జూపుచున్నది.

తనయోషిద్రత్నంబు నొక్కకటికిపాఱునికివిక్రయించియుఁ దాన్నొక్కచండాలునికి సేవకుండయి శ్మశానవాటి నెలకొని నీచవృత్తిఁ జరించుచుండియుఁ దన్నతంబు రసనాగ్రంబునఁ బొరయింపనిచ్చగొనక యార్తరక్షకుండగు దేవదేవుండె దిక్కగుంగాత్మని కాలంబుఁ బోఁదట్టు నచ్చండాంశుకులమండనుబిట్టుడికింపఁ దలపోసి యాగాధిపట్టి కట్టిఁడియయి యామహీధవునకుఁ బుత్రవియోగజనిత చింతానలంబును గూర్చియుఁ దనివోందక యాచంద్రమతీసాధ్వికొక్క యపవాదంబు గల్పించి యతనిచేఁ దత్సతీశిరంబుఁ దెగవేయనుంకింపు డాముకుందుం డెడందఁగరుణించి యింకనొప్పరికించుట తగదని కడలివెడలి కడువడిం జంద్రమతీ రక్షణార్థంబా శ్మశానవాటికకు నేగుదెంచువైఖరి యీక్రింది పద్దెంబుల వర్ణితంబులయ్యె.

మ॥ సిరికిన్ జెప్పఁడు, చిందమున్ గనఁడు, వాసిన్ జుట్టు వాలుంగొనం
దరయం డొద్దబలంగమున్, గరుడి డాయన్ జీరఁ డొక్కింతయేఁ,
గురులన్ దీర్చుకొనండు, సాల్వాడలఁగిల్కొల్పండు, కేల్సాఁచుకొం
చరితెన్ జంద్రమతిం ద్రిశంకుచోఁడనొయ్యన్ బ్రోవవిచ్చేయుచో.

పు. 199ప 214

ఉ॥ వెన్నునివెంట, లచ్చిసిరివెంటవటారుబలంగమాపయిన్
బ్రన్నఁబక్కిఱేఁడు, నటవానిపయిన్ సుడివాలునాబడిన్
గ్రన్నఁజిందమున్ మొదలుగాఁగలయత్తెలిదీవిపాశెమే
పన్నిననివ్వొటన్ వెడలివచ్చెనువచ్చినఁజూచిగుంపులై. ప. 215

క్రీడార్థంబు కాసారంబుఁ జొచ్చిన కరణీనాథుండు నక్రదంష్ట్రావిటంకంబుల కుఁజిక్కి విడిపించుకొననేరక ప్రపన్నభావంబు దేఁటపడ నామొసలితోడి పోరు మాని యుచ్చలితశుండాదండుండయి మునిమండలాఖండలాదులకును రక్షకంబులును, నతజనార్తిలతాలవిత్రంబులునగు వైకుంఠవాసుపదకంజంబులం భక్తిపురస్సరంబు[illegible]ప్రోయతెఱి నాచతుర్భుజుండు కరుణించి కరివరదుండయి కాసారతీరంబున నావిర్భవించు ఘట్టంబున నాపోతనామాత్యుఁడు భాగవతపురాణంబున రచించిన పద్యంబు లిచ్చటజ్ఞప్తికివచ్చుచున్నవి.

ఇట్టి నూతనగ్రంథములఁ బరీక్షలకుఁ బఠనీయంబులుగఁ జేసి తత్కవివ రేణ్యులనింకయుం గావ్యంబులను రచింపఁ బ్రోత్సాహపఱుప మనసర్వకలాశాలాధిపతులు దొరకొందురని కోరెదము.

ఇక్కవివర్యులశైలీ రామణీయకంబుఁ దెలుప నొక కొన్నిపద్యంబుల నిందుదహరించెదము.

సీ॥ గానబుమిఱఁగనల్లికొనియున్నపవ్వంపుటీరంబుపడకటిల్లైరహింప
లతిక్రిందఁ బ్రాఁకుమల్లెలపూలజాంపంబు తలిమంపుఁబానుపై చెలువుగొలుపఁ
బొన్నగున్నలఁదివెప్రోవు పెనంగినడంబుపూవిల్తుకయ్యంబుఁదెలుప
నాగఁగొమ్మలనుఁగ్రమ్మచిగురుక్రొమ్మొగ్గలువాడము నైపులకల పొలుపుజూపఁ
దలిరుఁదిండలనులిగిల్కపలుకుగాఁగఁ, జెలఁగుననతేనెసోనమై చెమటగాఁగ
నాలయుపయ్యెరవెడలునిట్టూర్పుగాఁగఁ, గలసిరయా,మనివలంతిఁగానచెలియు.

పు. 22

చ॥ తఱియనునేఁతగాఁడుదొలిదానొడఁబడ్డవితంబుచోఁపవి
న్నెఱవకువెన్నెలన్ జిలుఁగుఁదెల్లనిరెంటమునేసివెండిపూల్
కొఱలఁగనంతటన్ బయఁటకొంగునమేల్జరిఁదమ్మినల్లనా
వఱలెనుచుక్కలన్ నెలయువాసిగనాకసమందునత్తఱిన్. పు. 29 ప. 164

P. S. CHARLU.

:o:

No. 4, MALLIKESWARAN COVIL STREET, MADRAS,
29th September 1897.

DEAR SIR,

I have not had time to read your "Satyavijayam." On receipt of your reminder, I have read portions of it in order to form opinion. I am extremely happy to say with confidence that your work is sweet and readable, possesses much poetical merit, exhibits good taste and highly repays perusal. It is a happy exception to the general run of insipid literature now issuing from the press. The restriction of "Suddhandra" a very unhappy one in the case of other writers generally, one which is held up as an excuse for all short comings, is in your case under perfect and admirable control. In short, I seldom liked contemporary literature, but I like your work very much.

Yours very truly,
(Signed.) V. VENKATARAYA SASTRY,
Senior Sanskrit Pandit, Christian College,
Madras.

Printed at the Rama Vilasa Press :— BELLARY.

OPINIONS OF THE PRESS

AND

PUNDITS.

శ్రీ సత్యవిజయకృతివిమర్శనము.

సత్యసాధని.

Madras, 30 November 1897.

గ్రంథవిమర్శనము.

సత్యవిజయము. అనునామాంతరముగల శుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానము:— ఇయ్యది ప్రస్తుతము (అనంతపుర) కుండలీపుర మండలములోని (పెనుగొండ) బృహచ్ఛిలమునందాంగిలేయ భాషాశాస్త్రమునం దాధునికమన్త్రిలచే నెన్నికఁగని తద్వృత్తి నవలంబించియుండు కులాలకులావతంసమగు మ-రా-రా-శ్రీ, అయ్యనకోటయను గృహనామముగల పార్థసారథి శ్రేష్ఠిగారిచే మాకు పనుపందిలకించి మంచికైతయని యెన్నితిమిగాన మాయభిమతంబు నొకెంత యుటను ప్రకటించెదము. మున్ను కబ్బంపుముల్లెయనందగు మొల్లయు, తిగకంటి హాసకీడగు తిక్కన్నగారికి లేఖకులుమెచ్చునట్టి లేఖరియునగు గురునాథుండనుపై కవివంశజులగుటంజేసి యిక్కవికృతియొనర్చుట నవీనంబుగాదు. అయినను నీకబ్బంబబ్బురంబై వెలయుచున్నది. అచ్చతెలుంగున శబ్దజాలంబుమిక్కుటంబుగలేనికతన యనేకులు శుద్ధాంధ్రగ్రంథంబులు రచింపనని నాపుకొనిరి. ఇతండికాలంబున శుద్ధాంధ్రగ్రంథంబులన్వరచించిన వారికన్న వన్నెకెక్కునట్లు రచియించినది యత్యంతశ్లాఘనీయము. మఱియు రాచకార్యంబులందు కాలంబెల్లఁ గడవవలసిన నీతండెంతటి యోపికతోదనకుఁ దీనికన్నైనకొంచెపుసేపును

ఊరకపోనీయక సత్కార్యంబునందే వినియోగపఱచిన వీరి సాహసంబునందఱు నచ్చెరువొందునట్లు చేయుచున్నదిగాన నిక్కవి నెంతయుఁ గొనియాడందగియుం డుటంబట్టి దీనినింతటితో విరమించి కవిత్వవిషయముంగూర్చి మా యభిమతంబు నొకింత ముచ్చటించెదము.

ఇందలి పద్యంబుల యల్లిక ధారాళంబుగను శబ్దవైచిత్రి ప్రకరణానుసరణ బద్ధంబుగను, రసంబు సమయానుసారంబుగను, పాకంబు పరిపక్వాంశుమత్ఫలా పాకంబుగను, సందర్భోచిత పదయుక్తంబుగను, అలంకారసంయుతంబుగను, కావ్యజనానుమోదంబుగను, సమ్మిళితంబై చదువఁజదువనింపు పుట్టించుచున్నది.

ఈకవి పాండిత్యాతిశయంబు నీదిగువనుదహరించిన సత్యవిజయంబునందలి యొక్కపద్యంబువలన దేటపడఁగలదు.

క॥ విన్నకల్పంబునమ దఱివెజ్జమందు।
సూఁదినూఱంగఁ జెదరిన పాదరసపు;
గుళికలనఁజుక్కలమరెను గూర్చికలువ।
నిడిన వెన్నయన న్నెలపొడపు దోఁచె॥

ఇట్టినిర్దుష్ట ప్రబంధంబును మనవిద్యాశాఖవారు బి-ఏ-పరీక్షకుఁ బఠనీయ గ్రంథముగా నుంతురని నమ్మెదము. మఱియు నిక్కవిమతంబును నీపద్యంబు వలనఁగనుడు —

సీ॥ తేటమాటలతోడ నీటుగాఁదనకృతుల్వ్రాసి వేయమదినెంచి తెలుఁగు నేర్చె।
రాజులసభలలో రాజిల్లగా నెదభావించి యాంగ్లేయభాష నేర్చె।
రోగసంకటములభోగభాగ్యులఁ జేయఁదలపోసి వైద్యంబు నెలమి నేర్చె।
సత్యవాక్ప్రౌఢిమ చాటింపఁగా నిదె సత్యవిజయకృతి సల్ప నేర్చెఁ॥
గొమరుమీఱఁగ నయ్యనకోటపార్థు।
సారథిశ్రేష్ఠి, శ్రేష్ఠుఁ బౌరవరజనులు।
చేతులారంగ నెత్తంగఁ జేసినార।
శ్రీనివంతానసత్కవిప్రేమనిటుల॥

———:O:———

46	16	వతి	వలఁతి
48	17	తపసి	తబిసి
49	15	కూరుమిటఁ	కూర్కుమిటఁ
56	8	నలవడ	నెలకొన
	23	నింతిఁగొమరునితోఁ	నింతిగొమరులతోఁ
57	7	నట్టువుల	నట్టువల
	18	ప్రోకఁ	పోఁక
58	6	జమిల	జమలి
59	14	నింపునీ	నింపుటీ
60	15	విటతం	విటతటం
61	3	వాల్చాపుటూపులు	వాల్చాపుఁదూపులు
	21	చక్కదనము	చక్కఁదనము
65	5	వ్రచ్చెనద	వ్రచ్చెదన
67	2	ఁజేసే	ఁజేసె
74	1	బడంతియుక్ తబుసు	బడంతియుక్ దబుసు
82	18	వాసిక్	నానల్
88	23	గాళా	గాళి
114	10	వెలివాఁడ	వెలివాడ
	17	టిముత్తి	టముత్తి
115	15,16	కన్దరట	కన్దంట
	22	పసింతోలుక్	పసితోలుక్
118	4	నుంగురాకాసి	పు! గుస్నేటిరాకాసి
120	17	ముంజదారిఁటెనిం	ముంజదారిఁటేనిం
122	16	దెవుల	దెవులు
123	22,23	మఱియట్టి కన్నకొమాళ్ళు నూఱ్వరకంటె	కొలముఁబ్రోచెదు వేయికొండు కులకంటెను
128	23	పాలిస్నెంపు	పాలిపుస్నెంపు
130	8	నన్నయా	నన్నసా
133	19	బడఁజిల్లి	బడఁజల్లి
134	20	వోఁచి	దోఁచి
136	13	ముస్పెట్టి	ముస్పెట్ట
141	7	జయ్యక్	చాయక్
	12	యేర్చి	యేర్చు
147	10	బావనిత	శాఁపనత
	15	పొరట	పురఁటు

152	15	దనట్టు	దనపట్టు
	23	వెండిమియేటన్	వెండియేమిటన్
156	17	వైష్టవ	వైష్ణవ
	23	చతుథాన్	చతుర్థా
160	14	నయన్నయించు	నయ్యనన్నయించు
162	10	వాఁడపుడు	వాఁడపుడు
164	6	బొగలు	బొగులు
165	17	క్రి	క్రిం
171	6	బొగలు	బొగులు
	13	కంద	కందు
173	10	కందన్	కందున్
174	4	కందను	కందును
177	15	హరిశంద్రుని	హరిశ్చంద్రుని
181	11	బుడతకు	బుడుతకు
183	2	నరతి	నరితి
184	5	తిరుమా	తిరమా
	7	కలయుం	కలయం
	14	కొడకవై	కొడుకవై
	25	ప్రొద్ధుబడి	ప్రొద్దుబడి

శ్రీరస్తు.

సత్యవిజయము.

శుద్ధాంధ్రనిర్వచనకావ్యము.

ప్రథమాశ్వాసము.

చ॥ సిరియునునీలయున్ బుడమిసిబ్బితిచెల్వయుఁగొల్వమింటిత్రో।
వసులుపరాకుఁదెల్పఁదొలిపల్కులకున్నెలవైతిరంబునై।
పరఁగెడివాఁడువీఁడెయనివాకొనవేల్పులుపాలవెల్లిపైఁ।
బెరిమఁబరుండిముజ్జగముఁబెంచెడిమాపెరుమాళ్ళనెంచెదన్॥ 1

చ॥ కలిగినవాఁడవా, యురవుగల్గిచెలంగితె, తొల్లినీకొలం।
బిలువడియేదియో, తెలియకించుకయున్ ననుఁగన్నసంద్రుఁడి।
మ్ములననునీకొసంగితనమ్రోలనెడంబొకకొంతనీయఁబే।
ర్వేలసితివంచుఁదామగనివేడ్కకునాడెడులచ్చినెంచెదన్॥ 2

చ॥ కొలిపెడివింత! నెన్నుదుటఁగుత్తుకనగ్గివిసంబుఁగాంతువి।
బ్బలుసెగకెట్టులోర్చితనివల్కెడుగుబ్బలికూఁతుఁగాంచిచ।
ల్వలరొుడయండటుండవినువాఁకనుబల్వలిగట్టుపట్టిన।
కలిమినివేంద్రమానెయని|కాలెదునెకటికంటిమ్రొక్కెదన్॥3

కం॥ అలనాఁడుసవతిమెయిఁగల। కలువలువాడునని తేజుఁగలిగింపర
హిన్। నెలఁదాల్చితీవయనిది। ల్వలదారిన్ గేరుగట్టుపట్టిన్ గొలు
తున్॥ 4

కం॥ తెలిదమ్మిదిమ్మెగద్దియఁ। గొలువైమువ్వేల్పువేల్పుగుబ్బలిదాల్పున్
నలుమొగములఁదొలిపలుకుల। కలిమిన్ దగఁబొగడుజన్నిగట్టున్
దలఁతున్॥ 5

ఉ॥ కూరిమిపట్టి! నీవెలఁదికోటకికంబిఁకఁజాలు, మాటలన్।
జీరిబిటారిపాటెనసిచేపడుఁబల్గురినోళ్ళనంచులో।
వేరమునల్వకున్ దెలుపువెన్నునియన్నవఁగాంచిచాలునీ।
తీరననాతరంబెయనిదెప్పెడివిద్దెలచాననెన్నెదన్॥ 6

చ॥ తరలకతల్లిమాటవినితజ్జవదాఁటితినంచుఁదండ్రియి।
ర్వ్వరకునుసూడుఁబూన్పనరువున్ గనియామెపటాణిసింగమై।
పరఁగఁగగొరుమోమిడెనుబావురెనాకనిమిత్తిగొంగకున్।
గరముఁదలంకిమ్రొక్కువెనకయ్యఁదలంచెదనిచ్చనిచ్చలున్॥ 7

సీ॥ ఎవ్వాఁడుచిన్నప్పుడెలమిఁబండనియెన్నినింగిమానికము వేమ్రింగ
ఁజూచె। ఎవ్వాఁడుతొవలరాయిడికానిచూలికిఁబడయనిబలునండ
నడరఁగూర్చె। ఎవ్వాఁడుమున్నీటినెటికాల్వగదాఁటి కడిమిసోఁ
కులఁబ్రోలుఁగాల్చివచ్చె। ఎవ్వాఁడుతనకూర్మియేలికతమ్మునిమనుప
వేమందులమలనుదెచ్చె। బలిమిఁబదిపదులంచులబాకునెవఁడు।
డీకొనియడంచిసోఁకులపోకఁగొట్టె। నట్టిజగజెట్టికరువలిపట్టినా
కుఁ। దోడునీడైసుకంబిచ్చుఁదోరముగను॥ 8

క॥ మినుకులఁదెలుపుచుముగితికి। మనుకువనెటిదారిఁజూపిమతకపుఁ
దొగలన్। దునుముచువెన్నుఁడెవేల్పొ। ననియెడురామానుజార్యు
న[illegible]॥

క॥ నిద్దంపు టెలుకఁగనుప। న్నిద్ధఱనాళ్వార్లఁగొలిచి నెగడెడియల
మా। యద్దంకి తాతయార్యులఁ। దద్దయుఁ జెన్నారు బత్తిఁ దవిలి త
లంతున్॥ 10

ఉ॥ కోరికలూడ్చిలోపగఱఁగూల్చి గొనంబులఁదోర్చి నిచ్చలే।
పారవెలుంగు పేరెలుకహోళ్ళిమదిన్ నెఱిఁజేర్చి తానయై।
పేరిమిమీఱితన్దలఁచి పేర్కొనువారికిఁ గోర్కెలీయనే।
ల్లారఁ జెలంగునాతబిసియుక్కరిఁగొల్చెదపిన్నిసాహెబున్॥ 11

ఆ॥ కొలువుమీఁదఁదొల్లిగోదావరికడనే। లూరనుండ వేడ్కలూరనా
కుఁ। గయితలక్కనంబుఁగఱపినయలనంది। రాజువీరరాజురహిఁ
దలంతు॥ 12

క॥ మున్నుదెనుంగుఁగయియాసరి। మిన్నలనన్నయనెఱన్న మేటిల్లినతి।
క్కన్ననుసోమనఁదెలగన। నన్నువమొల్లమ్మఁదిమ్మయన్మదిఁదలఁ
తున్॥ 13

తే॥ ఇప్పటికయియాసరులమఱి మెప్పుఁగన్న। కందుకూరివీరేశలింగము
నకెరఁగి। పార్వతీశ్వరశాస్త్రికిబత్తిసలిపి। మదిని వేంకటరత్నశ
ర్మను దలంతు॥ 14

క॥ చేరి పెనుగొండబడియయ। వారైనాకయితదిద్దివఱలించినయా।
నారణవరమిలుపేరిటి। కూరత్తాళ్వార్లమదినిఁగోరితలంతున్॥ 15

క॥ తెనుఁగుమఱి వేల్పుబాసయుఁ। బెనఁగొనఁగబ్బంబుఁ జెప్పఁ జేర్గా
నుటగునా?। తెనుఁగున్ గయితగ,। నచ్చపుఁదెనుఁగునఁగూర్చినను
గాకతీయనినుడులన్॥ 16

చ॥ ఇడివఱకెందఱో కయితలేర్పడఁబూనిత్రిశంకుపట్టయి।
ప్పిదముగుసుద్దిఁబల్కగల వేలుపుబాస పెనంగఁదెల్గునన్।

సుమరుగఁ జెప్పి రేనిపుడు కూర్చెద నచ్చ తెనుంగులోనని।
బ్బదిగలయావజీరుకతఁబన్నిన నెన్నినఁబున్నె మేకదా॥ 17

తే॥ గీ॥ కబ్బ మొనరింపు నేర్పు నాకడను లేమి। తెలిసి తెలిసియు దొర
కొంటిదీని నేను। దొర హరిశ్చంద్రు నిజము నిబ్బరముఁ గూర్చి। త
వులువ దియబ్బురంబుబ్బి తార్పఁదార్ప॥ 18

తే॥ ఇటుల వేల్పులకందఱకెఱిఁగియుత। జాణలకు మ్రొక్కిలిడి హరి
శ్చంద్రు కతను। "సత్యవిజయంబు" పేరిట సరవిఁ జెప్పఁ। దొలు
తనెఱిఁగింతు నిందు నా కొలము తెఱఁగు॥ 19

సీ॥ ఏవేల్పు వేల్పు మున్నీ జగంబులకెల్ల యండమై మఱఁగతంబై చెలం
గు। ఏవేల్పు వేల్పు రూపెన్నిక చెయ్యూలఁదవిలియుఁదవుల కతగుల
మొందు। ఏవేల్పు వేల్పు పేరావలిఁదొలఁగింపఁడుబుమైఁబెక్కు వే
సంబులందు। ఏవేల్పు వేల్పు పెల్లేపారి పాల మేఁతరుల నేతరులఁ
ద్రుంచియెలమినించు। నట్టి వెన్నునియందంపుటజ్జదోయిఁ। బుట్టి
నువాఁక చెలియతోఁబుట్టులగుచు। వఱలునాలవవారి లోఁ వన్నె
వాసిఁ। గలిగి యొప్పారు కమ్మరకొలమునందు॥ 20

సీ॥ ఎవ్వాఁడు తనతండ్రి మవ్వంపుబత్తి చేమిను వెల్లిదాల్పు మెప్పునను
గలిగె। ఎవ్వాఁడు బతమంది యొపుడు జక్కులఱేని చెలికాని ప్రోజె
లసలిపి నెగడె। ఎవ్వాఁడు తనబత్తి నెఱుఁగ జంగము మాడ్కి వచ్చి
నముక్కంటి నిచ్చఁదనిపె। ఎవ్వాఁడు వంగడం బెసఁగఁ గ్రొన్నెల
దారి చను వంది తన చాన సంతుఁబడసె। ఎవ్వఁడు జగంబులందు మిన్నె
టిదాల్పు। పాత్తములలోన నెక్కుడు బత్తుఁడగుచుఁ బేరుఁబెంపు
మగిడ్డిఁ బెచ్చుగాంచె। నట్టి గుండయ్య వంగసమందుఁ బొదలి॥ 21

క॥ లలి "వట్టివెళ్ళ" యిలువడి। బలుకొనఁదొలిఁగొన్నె పాటివారన

మాపె। ద్దలు వెలయఁగఁ గొన్నితరం। బులు సననటఁ గొండఱందుఁ
బొదలినబలిమిన్॥ 22

చ॥ అలవుననంపవిద్దె మెఱయన్ గడు నేరిచి యొందుఁ బేరు వెం।
పులును గరంబు మేటిలిన ప్రోలగు నయ్యనకోటఁ జొచ్చియు।
మ్ములయలవవ్విలాతిదొరమ్రోలను జూపిననాఁటఁ గొలెపే।
రలవడ నింటిపేరు బిరుదందిరి ‘‘యయ్యనకోట’’ వారనన్॥ 23

తే॥ ఆయయనకోటకొలమున నలరఁ బాల। కడలిఁ బుట్టిన రేవల్లు కరణిఁ
బైఁడి। వలువదాలుపు కూరిమి వలనఁ బొడమి। తనరె దిరుమలసె
ట్టియాతనికినంత॥ 24

తే॥ పుట్టె పెంపొందె నరసింహసెట్టియతఁడు। కూర్మిమంగమఁ బెండ్లియై
కొలము నెగడఁ। జేయు చెన్నయ్య మఱి నరసింహుఁ గాంచి। యం
తజకిన్నిగాఁగ మంగమ్మ చనిన॥ 25

సీ॥ చెలఁగి యానరసింహసెట్టి యచ్చమనంతఁ జేకొని తిరుమలసెట్టిమ
ఱియు। వేంకటసెట్టిని వెనుక వీరాసామిసెట్టినిఁ గాంచ నాదిట్టలం
దుఁ। దొలుతటివాఁడయి యలరిన తిరుమలసెట్టి లక్ష్మమ్మను జెట్టబట్టి।
పెరుమాళ్ళసెట్టి నప్పిదప రామస్వామిసెట్టిఁ బదంపడిఁ జెలువుమె
ఱయ॥ పార్థసారథిసెట్టి నాఁబరఁగు నన్నుఁ। బడయఁగా నేను మును
జెన్నపట్టణమునఁ। బుట్టియును వెన్క నెల్లూరబుద్ధి తెలిసి। తెనుఁ
గుఁ జదివి యింగ్లీషునఁ దేఱికొంత॥ 26

తే॥ పిదప దొరతనపువారి వెజ్జుబడినిఁ। జదివి యట వెజ్జనైకొల్వుకుది
రితడవుఁ। దెనుఁగు వడనాట నెల్లను దిరిగి యిపుడు। కృష్ణరాయలపె
నుగొండ నెసఁగువాఁడ॥ 27

సీ॥ ఏవేల్పు తుద మొదలెట్టి విన్నాణులకైన నిట్టట్టన నలవి కాదు। ఏమే

టిబొజ్జలోనిజ్జగంబులుపుట్టిపోనరిమాయును నీటిబుగ్గలట్లు। పదం
టఁగూర్చిలోనిచ్చలూఁడిచి మేయిదాల్పరుల్ తబుసుమైఁదగుదుస్థా
రిమ। పవిట్టతఱేఁబేర నెడమునఁదలఁపునఁ గొనమునఁజిక్కకకొఱ
లుసతము॥ ఎజ్జగాప్రోడగిఱికొనియిజ్జగంబు। తానెన్నై వెండియొ
ల్లచెద్దుంబులకును। సాకిరిగమీఱిమాఱుపు లేకయెపుడు। వెలయు
నోయట్టినిజమైన వేలుపునకు॥ 28

క॥ తలఁపులానిపసిఁడికడుపున్। వలఁతిన్ బుట్టించి తొంటిపలుకుల నె
ల్లన్। దెలియంగఁగ ఱపిజగములఁ। గలిగింపఁగ నాననిడినకఱి వే
ల్పునకున్॥ 29

క॥ తుంటవిలుతుఁగాంచినజగ। జంటకు నొంటమినిఁబగ ఱఁజమపలకోరి।
మంటన్ గెంటినదంటకుఁ। బంటజగావలఁతిపాలి పంటకు దొరకున్॥ 30

క॥ చెట్టలఁదబుసులకున్ వెతఁ। బెట్టిన రాకాసిమట్టు వెట్టిన గారా। జె
ట్టికి గాధియనుంగున్। బట్టికిమదివచ్చు రాచబలు బొట్టియకున్॥ 31

క॥ గుజ్జై వేడబమునమూ। డజ్జలయెడమడిగిబలినినడఁగించిపోరిన్। ము
జ్జగముఁ గొన్న వేలుపు। టొజ్జకుఁ గొలతెవులుఁదొలఁచునురు వెజ్జు
నకున్॥ 32

క॥ బలువిలువపొన్పుగఱువకుఁ। భలు వేసములందిబలిమిఁబలువలనని
లో। నలిపినవలంతివలఁతికిఁ। దొలిచదువులగనికిఁగొలలఁదోతె
డుధణికిన్॥ 33

తే॥ అప్పనంబుగనా నేర్చునట్టుకరము। నెందు జగముల వెలయఁగా నే
నొనర్పఁగడఁగునీసత్యవిజయమన్గబ్బమునకు। నేరుపడినట్టికత తె
ఱంగెట్లులనిన॥ 34

క॥ వలనుడిగి నెత్తమున డా। యలకోడి సిరుల్ దొలంగి యాలరియైతి।
మ్ములతోడ నడవికంగద। ఁదొలఁకుచు విచ్చేసి గొంతి తొలిచూలియు
టన్॥ 35

సీ॥ కమ్మతెమ్మెరల వెన్కకు ముందటికి నూఁగు వలఁతి మ్రాఁకుల బారులల
లుగాఁగ। నచ్చటచ్చటఁ గొమ్మలందు విచ్చిన పూలగుమురులు నురు
గుముత్తములు గాఁగ। నెడనెడఁ గుప్పలై పడిన పుప్పొడి చెంత నెసఁ
గెడి యిసుక తిన్నియలు గాఁగ। క్రొవ్విరి తేనియల్ గ్రోలి మ్రోసెడు
తేంట్లసందడి తరఁగల సద్దు గాఁగ॥ కరముఁ జెలువారు తబిసి రాక
న్నెపిందు। నిగ్గు పగడంపుఁదీఁగెల జగ్గు గాఁగ। దనరి మున్నీటి సొబ
గొప్పు ద్వైతవనముఁ। జొచ్చి జముపట్టి యటఁ దటిఁబుచ్చుచుండ॥ 36

సీ॥ వెలిబూది తిగ రేకలఁది నెన్నుదుట నుడంబు మై మెయి బసుమంబు
మెత్తి। నిడుద కెంజడగుంపు నడినెత్తిఁ గీలించి। పులికళాసము వల్వ
మొలన మర్చి। జగజంపుఁ బటికంపు సరముఁ గేల్గవ నంది యొదనిండ
రుదురాకపదుగుఁ దాల్చి। తెలిరంగు లీను జందియముల సవరించి చే
త మోమగయూఁతలాతమూని। మినుకుకొనలందు నేర్పడు మేటి
వేల్పు। సతముఁ దలఁచుచు రెండవజగము విందు। చందమున నిండు
తేజునజ మునికొమరుఁ। గదియఁ జను దెంచెఁ దబిసి మృకండుపట్టి। 37

క॥ చను దెంచిన జడదారిం। గనుఁగొని తమ్ములునుఁ దానుఁ గడువడి నెదు
రం। జని సాగిలి పడి పూజెలఁ దనుపుచుఁ దోడ్కొనుచుఁ దెచ్చి తనరి
నబత్తిన్॥ 38

ఆ॥ దబ్బతలిమ మొండుఁ దడయక తెప్పించి। యందుఁ దబిసి నునిచి యం
డ నిలిచి। సేమమడిగి కొంత సేపటికటఁ గొంతి। తొలికొమారుఁ డి
టులఁ బలికె నొదిఁగి॥ 39

క॥ మత్తిలిపైఁజొత్తెంచిన। మిత్తిన్డాకాలమొత్తిమినుసిగదొరఁబెం
పెత్తునఁబోలినవాఁడవు।ముత్తాతవునీవుతబిసిముత్తంబునకున్॥40

గీ॥ ఇటులమీరుచూడనెందఱురాజులు। గడచిచనిరొమఱిజగంబుతె
న్ని। మార్లువెల్లిఁగ్రుంకిమడఁగెనొమీరింపఁ గననిపుడమికతలుగ
లవెతబిసి॥ 41

క॥ ఒడయలలోమునుబుడమియు। విడిముడిరాఁజువయుసిరులవిడియు
డుములఁజే। డ్పడిమగుడదొరతనంబున్। గడిమిన్గనివెలయు
వాఁడుగలఁడెజగాన్॥ 42

క॥ అనియడుగుపాండుకొమరుని। గనుఁగొనజడదారిమిన్నగనికర
మెడఁదన్। గనియిటులనుడువఁదొడఁగెన్। దనివిహరిశ్చంద్రుసు
ద్దిఁదఱుఁగనివేడ్కన్॥ 43

క॥ పుడమికిఁబాపటబొట్టై। యొడపకముగిలినిడుప్రోళ్ళనేడిఁటఁదొ
డై। కడలివెలందికిసీడనఁ। బడుసరయువుదరినయోధ్యపరఁగుఁజగా
న్॥ 44

క॥ అగడితఁగనిసంద్రంబని। దిగిగ్రుంకునొయనుచుఁదమ్మితెగచెలికిని
జం। బొగినెఱఁగింపఁగఁజనెనన। ఁదగుమైనవ్వీటికోటఁదాఁకుం
జదలున్॥ 45

తే॥ కోటప్రకారలరతనాలగుమినగద్దుఁ। గలమొనశ్ఛైరలంచుమెకరం
గఁదొలఁచఁగ్రిందఁజూఁచినఁజిల్వవెలందులంది। తాల్తురినేఁటికినిద
మతలలవాని॥ 46

చ॥ అలరనగడ్డనీటఁదమిహత్తికొలంబుమునుంగఁజూఁచిపె।
న్నలలనిగట్టుసూడలిగిమార్కొనరాన్పటగొరులంతనీ।

ర్పులుచగఁబేల్చితొండములఁబై కెగఁజిమ్మిననీటిబొట్లుము।
ఉల్కలబలెనాలవేల్పుదొరకున్ మెఱుఁజిల్లులుమీఱెఁగన్నులై 47

చ॥ పొడవయికుందనంపుఁబనిఁబొల్పగు మేడలుమిన్నుముట్టఁబో।
నెడమిఁక లేదటంచు నెలయీఁగుచుసోరణగండ్లదూరియే।
గెడుతజీవంటయిండ్లఁబొగఁగీడ్పడికందెనుగాదటన్నఁబా।
ల్కడలియనుంగుఁబట్టి కెటుకల్గెనునల్పదఁజూడుసుట్టుగన్॥ 48

కం॥ కొలలువిడివడఁబుచ్చిన। నేలపత్రాలకయ పోవనేర్చినవాఁజీ
బోలుపఁగవచ్చునించుక। వాలాయంబచటి వారువంబులకువ
డిన్॥ 49

సీ॥ మినుకులమునికినాఁదనరుకల్వలదాయ పగలుసేసెడివాని తగవ
దెంత। చదువులకుదురునాఁజనునల్వతలగొట్ల మారియూతని తె
ల్విసారదెంత। విద్దెలమేటినా వెలయు వేలుపుటొజ్జ మోటొక
ప్పుడువానిమాటదెంత। సుడులనేర్పరిదిల్వయొడయండు రెండు
నాల్కలుగలాఁడతనినికఁబదెంత॥ యనుచుఁబల్కుచు రవ్వోటి
నలరునేల। వేలుపులునిండు తేజునఁగ్రాలిమొదలి। పలుకుగసువం
పుజాణలై తెలివికలిమి। నజ్జలినికఁబొంపుఁబ్రోడలై వాసికెక్కి॥ 50

సీ॥ పుడమిదాల్పులుగానిపుడమిదాల్పులుగారు వేలుపుదొరకళ్కిఁ నే
లఁగూల। నెఱసరిగమిగానినెఱసరిగమిగాదు గొబ్బలదాఁగుచు
నార్చిగొడఁగుచుండ। వాఁగుమిన్నలుగాని వాఁగుమిన్నలుగారు
వడినెత్తములజాటికడలిఁగలయ। బలిమిరాసుమిగానిబలిమిరాసు
మిగాదు పసుకులగుట్టలఁబడిచెలంగ॥ ఁగడిమివిలువిద్దెచేవయుఁ
గలిగిమొలమి। మరములనుమించిపగతుఱఁదొడరిమూఁగి। పించ
మడఁచెడువారలవ్వీటనుండు। రాయసముమీఱిమెలఁగెడురాచ
వారు॥ 51

తే॥ కొలిచితొలిబిచ్చపుకవెల్పుఁగొంతసొమ్ము। నడిగితానొకర్రా
ర్రంపుటాడయెఁడమ్మె। ననుచు గొరాజునలఁతిగనాడునచటి।
కోమటులుకల్ల గొలుచులఁగొలుచుంద్రు॥ 52

గీ॥ పక్రనెఱరొతునదుగులబత్తిఁగలిగి। నెగడినాఁగేటిదారిబత్తగవె
ఱింగి। పాడిపంటలజెలఁగిమైవడిమెలంగి। వఱలుదురుకాఁపులట
మిన్నవాఁకకరణి॥ 53

సీ॥ కొమ్మలోపూవిల్తునమ్ములోచెలువంపుగుమ్మలోయపరంజిబొమ్మలో
కొ్ర। ఇంతులోచెలువపూబంతులోనాడెంపు దొంతులోవేల్పు
పడంతులోకొ్ర। కన్నెలోవలరాచతిన్నెలోక్రొమ్మించు వన్నె
లోనెత్తావిగిన్నెలోకొ్ర। ప్రోడలోవలపించువాడలోవెలలేని
మాడలోపసిఁడిక్రొన్నీడలోకొ్ర॥ వెలఁదులోలేకతమినింపుకొ
లఁకులోకొ్ర। పొలఁతులోలేకమిసిమించువలఁతులోకొ్ర। య
నఁజెలంగుదురవ్వీడనలరుఁబోండ్లు॥ 54

సీ॥ తనరూపసంబనునంచకునుమ్మజ్జగంబెంచ రహిఁబెంచనొకపంజరం
బుగాఁగ। తనలావుమగఁటిమితగరురొతునకెల్లకానిరారాపించు
కానగాఁగ। తనరూపిముక్కిటకినివిన్నపఱతపైఁగొట్టిన యలని
టిబొట్టుగాఁగ। తనపల్కపల్కపైడలికినిబుచియెల్ల తగనిల్వని
కర్రంపుజగముగాఁగ॥ పాడినేమంబులకునాటపట్టుగాఁగ। వెలసి
వెన్నునివలకన్నకొలముకడలి। నిండుజాబిల్లిమైతుదకొండదనుక।
ఁగాలునేలహరిశ్చంద్రుఁడేలెఁగడిమి॥ 55

సీ॥ క్రొన్నెలనెమ్మోమువెన్నెలనగవులు తెఱగంటిబువ్వపాతెఱలచ
ఫులు।పావరాజడయుఁగప్రంబుబల్కలతీరుక్రొమ్మూలరొలుపల్లు
దురుసొరు। తెలిదమ్మికన్గవవలమురిపుత్తుక వేలుపుప్రమాందివకేలు

దోయి। వెలిగొండసిబ్బెంపువలిగబ్బిగుబ్బలు చదలేటితరఁగలచా
లుతరులు॥ సింగపుంగౌను తెలిగౌరు చేయితొడలు। చుక్కలబెడం
గుగోళ్ళు పెంపెక్కుతేని। యసమువిరిబోణి మెఱసిరాయంచన
డల। మొనసి చెరలాడుచున్నది ముజ్జగాన॥ 56

తే॥ ముజ్జగంబులెఱుంగఁగ నిజ్జగాన। దొల్లి నేలినమగమూఁడు బల్లిదం
పు। దొరలలోన నితం డెన్నఁదొంటివాఁడు। బలిమిగలవాఁడు ని
క్కపుంబ్రతినవాఁడు॥ 57

క॥ అద్దొరముద్దియ క్రొత్తడి। పెద్దలమిన్నయయి కలిమివిరిబోణిజగా।
యుద్దియయి చంద్రమతియన। దద్దయుఁ జెలువారు మగనిఁ దవిలిన
బత్తిన్॥ 58

క॥ అయ్యిరువురకుం గలుములు। తొయ్యలికిన్ బక్కిరౌతుదొరకున్నన
విల్। జియ్యలలిఁ బొడమినట్టుల। నొయ్యన లోహితుఁడు గలిగె నొ
ఱపరియగుచున్॥ 59

కం॥ తొలిదెసవజీరుకొల్వున। గలవేలుపుటొజ్జఁ బోలి క్రాలఁగ నా
క। ల్వాలసూడుకొలముదొరకడ। నలరారున్ సత్యకీర్తియటఁ బ్రె
గ్గడయై॥ 60

సీ॥ పసనఁదనం బెన్నఁబడఁతుల పాలిండ్ల వెలయ వేఱిమి పొలయాలుక
లంపు। లేమిడిమిసిమించు లేమలకౌనుల గాటంపుఁ బెనఁకువకూట
ములను। కలఁత యెక్కుడు లోఁతు కొలఁకుల మడుఁగుల నెత్తమ్ములా
గిఁ గొండ ముత్తములను। విన్నఁదనంబని వెనుదీయుపగఱయందొట
మి వాఁకల నొలయునీళ్ళఁ॥ గాని యొండెడ నించుకేఁ గలుగనిక్క క
డిమి నెఱపాడి కలిమినిఁ బుడమి నేలెఁ। దడవు వినుమ్మా నికింబునంగ
డపురాచ। చందురుండు హరిశ్చంద్రుఁ డందముగను॥ 61

ఉ॥ ఒక్కెడఁ బచ్చఱాల్పసిమి పైపున్న పైపు రంగుతుజుంగలింపనొం।
డొక్కెడఁ గప్పుఱాల్మిసిమి యొప్పిద మొప్పఁగ నిగ్గు నుప్ప వే।
ఱొక్కెడ మాలఱాల జిగి యొద్దిక నెండలు నిండఁ జేయని।
ట్లొక్కట మిన్నమిన్నలకు నుర్విగఁ గ్రాలెడు నట్టికొల్వునన్॥ 62

సీ॥ ఒకచాయ విన్నాణు లౌరిమఁ బ్రాఁబలుకులఁ దేట తెల్లమిగాఁగఁ
దెలియఁ బలుక। నొకయోరగు వేదాల్పు నెక వేల్పు మొదలుగాఁ
గల దెసయేలికల్ బలిసి కొలువ। నొక పజ్జఘుల్లనియుదిరి గజ్జెలు మ్రో
యఁ దవిలి యచ్చరలు నట్టువలు సలుప। నొక చెంతఁ గుసుమగోని యొ
లసి క్రికరులు గెల్పు గద్దెల నెలుఁ గెత్తి కరముఁ జాటఁ॥ బుడుకు మ్రాన్న
న నెత్తావు లాలయఁ గన్న। తెమ్మెరలు వీవఁ దలఁపు రాయెమ్మె గద్దె
ఁ గేలు గెండమ్మిమూలఱావాలు మెఱయ। వేలుపుల ఱేఁడు వెలసెఁ
జేరోలగమున॥ 63

గీ॥ అట్టికొల్వునఁ దనరి తానచట మూఁగి। యున్నతబుసులఁ గని యిట్లు వి
న్నవించె। ముజ్జగంబు లెఱింగిన యొజ్జలీరు। గాన మీకెందుఁ దెలి
యనికతలు గలవె॥ 64

చ॥ కడచినవారిలోనిపుడు గన్గొనవారలలోన లేకమున్।
బొడమెడువారిలోఁ బలికి బొంకని యేలికముజ్జగాన నే।
యొడ్డన గలఁడొండె వినఁ నింపగు పలుకులనాన తిండు నా।
వుడు నటవారలట్టియుబ్రోడ యొవండని యెంచి తోఁచమిన్॥ 65

గీ॥ వినివిననితీరు వారుఁ బైఁ గనెడివారు। మగుడ నానతిండను వారుమ
ఱుఁగువారుఁ। బెద్దలెఱిఁగింతురను వారుఁ బెడమొగంబు। గలుగు
వారైరి కొండఱా కొలువులోన॥ 66

గీ॥ కొండ ఱెఱిఁగియు నేలొకో యుందలూర। కుండుటది గాదు వేల్పు

రాయొడయఁడిప్పు। డాడినదివేఱటంచెంచియవలియివలి। హా
రిగుసగుసనడుగువారైరిమఱియు॥ 67

గీ॥ తెలుపనేరకచ్యవనుండు దెసలుగాంచె। నింగిఁగనెనత్రిజమదగ్నినీ
ళ్ళునమలె। వామదేవుండునేలపైవ్రాయుచుండె। లేవఁదలపో
యఁగఁడఁగెగౌండిన్యుఁడెడఁద॥ 68

సీ॥ అప్పుడు లేనవ్వుననిదిండిజడదారి పలుకుఁడంచుఁబులస్త్యుఁబలుక
రించె। నతఁడుముందరనున్నహరితుఁగనుంగొనెనతఁడగస్త్యుఁడు
గలండనుచునుడివె।నతఁడుజైమినివంకనారసికనుగీఁటెనతఁడుభ
రద్వాజునడుగుఁడనియె। నతఁడుమున్నరిగికశ్యపుఁజేరి మెయిగోఁ
కెనతఁడుకణ్వుఁడుదెల్పుననుచుఁజూపె॥ నిటులజడదారులెల్లరీ
వీవటంచు। నొండొరులుదారుగన్గొనుచుండనపుడు। గొలువుదీరిన
తెఱఁగంటివలఁతిఁగాంచి। పలికెనిట్లువసిష్ఠుండుకలతెఱంగు॥ 69

క॥ వినుమోవేల్పువజీరా। వినుకెంపుకొలంబుకడలివెన్నెలఱేఁడై।
తనరారుహరిశ్చంద్రుం। డనుదిట్టయయోధ్యకొడయఁడగుచుఁజగా
న౯॥ 70

గీ॥ ఆతఁడీరేడుజగములనాడిబొంక। నట్టిమన్నీఁడువెండియుఁగట్టిదిట్ట।
డెసలనిండినయసముచేనెసఁగువాఁడు। నెఱిగొనంబులప్రోకక్రొ
న్నెనరువాఁక॥ 71

గీ॥ అనినగాధిపట్టిగినిసిపేరుఱుమున। కట్టైసింగమార్చినట్టుచమరు।
బిట్టువడఁకఁదబిసిదిట్టవసిష్ఠుని। ఁగాంచిపలికెనిటులఁగఱపునుడు
ల॥ 72

క॥ ఏలాయీతెఱఁగుననీ। వేలుపుదొరకొల్వునందు వినదబ్బఱల౯।
బాలసుఁడవగుచుఁబలెకెద। ఫాలముగదదొరలునిజములాడుదుమెర
నుటల౯॥ 73

క॥ తినిమ త్తిలియనయముజ। వ్వనులన్ దమిఁదగిలివలపువలలకులో
నై। మనుదొరలకునిజమెకఱడ। పనిమాలివసిష్ఠయిటులఁబలెకెఱ
దవేలా॥ 74

క॥ కనియున్ గానకవినియున్। వినకయ పెఱవారికెగ్గువెసఁజేసిపొ
రన్। గనినేలమనిఱసతమని। పొనరారెడుపుడమిదాలుపులుని
జమరులే॥ 75

గీ॥ రాచవారేడనిజమేడత్రాఁచులకును। మేలుగానముండునేనీవుమి
కుఱటముగ। ఁదెలిసినట్టులవేల్పురాదిట్టమోల। ఁజిగురునకుఁజే
వయిశుమాడిఱఁజెప్పెదింత॥ 76

గీ॥ పొలువతనమాఁగివినుతల్లిపుట్టినిల్లు। మేనమామకుఁదెలియదా మే
టిరాచ। వాఁడనైదొరతనముదివట్టిదనుచు। ఁదోలఁచిపొఱుఁడయి
ననాకుఁదెలియకున్నె॥ 77

క॥ అనవుఁడువసిష్ఠుఁడంతట। ఁగనుఁగొనియోగాధిపట్టికర్జంబునకే।
కఱనిమాటలాడఁగడఁగితి। గొనకొనునీసాజమైనగొనముదియొక
దా॥ 78

క॥ తెలిసిననదిగావనియుట। ఁబలువురుమెచ్చంగఁదెలియఁబలుకఁగ
వలెఁగా।కలుకన్ దోలఁకన్ గలఁకన్।బలుకన్ దగవగునెతబిసిబా
గరివంపున్॥ 79

కం॥ పెఱిగితివితబునుకలిమిన్। వఱలితివలనలువసవతువాఁడవటం
చున్। మెఱసితివినెఱుకనకటా। తొఱఁగఁగలేవైతికొనకుదొసఁ
గగుకినుకన్॥ 80

గీ॥ అనుచు-గాధిమాలీయజ్జడదారివ। సిష్ఠుఁగాంచికనులుజేవురింప।
ఁబలికెనిట్టులనోరిపా[illegible]యెఱంగిన। వానిఁబోలిమిగులవదరెదిచ
టం॥ 81

క॥ "ఎఱుఁగంగ "వట్టుగొడ్డున । కఱపులు మెండ" నఁగఁదబుసులందొ
ఱునిచోటన్ । గొఱలఁదెగవ్రానియుత్తఱి । మొఱకుఁదనంబునను బ
ల్కె మొనసితి వేలా॥ 82

క॥ నెలజోడు కొలఁపుటొడయల । కిలునొజ్జవు గాన వారికిచ్చకములనీ ।
కొలువుననుడివెదు బట్టున్ । బలెఁబొగడుచు నే నెఱుంగు వారలు
గారే॥ 83

క॥ కలఁడే నిజమరియనిలో । దలఁచుచు నెఱతబుసులుండఁదఱుసలివ
గుచున్ । "బిలువని పేరంటము" నాఁ । బలుకఁగనీ కేలతగవు బాసి
వసిష్ఠా॥ 84

క॥ నిన్నెవ్వరైన మిన్నక । నెన్నియుటన్ దెలియఁబలుకరేయనిమిగు
లన్ । మన్నించినారె వేల్పు । మన్నియకడఁదగు నెయిట్టిమాట
లువలుకన్॥ 85

గీ॥ సరెయొకప్పుడు తబిసిరా సకియకోడ । కానికింపగుఁ గానిమ్ముప్రా
నినీవు । వలికిన తెఱఁగు వెండియుఁ గొలువునందు । దక్కఁగలవా
రికద్దియుతంబుగాదు॥ 86

క॥ అనవుఁడు వసిష్ఠుఁడంతటఁ । గనలుచు నలగాధిపట్టిఁ గనుఁగొని యోరీ ।
వినరాని రజ్జులీయెడఁ । గొనకొని పల్కెదవదేల కొంచెతనానన్॥ 87

గీ॥ గిబ్బఱం కెకుఁదలఁకు నేబొబ్బమెకము । వినుము నీయార్పులకు నేను
వెఱచువాఁడ । గాను మిన్నక చెనఁటి వైకయ్యమునకు । గాలు
ద్రవ్వెద వేటికి గాధిపట్టి॥ 88

ఉ॥ ఎక్కుడు కినుకఁ బూని వెరవించుకఁ గానక పోసరంబునన్ ।
నిక్కుచు నార్వ్యజంకుమనె నేను దలంపఁగ జాతిబ్రాహ్మకా ।
చక్కలిగింతలీ తబిసిచందురులీయెడ నేవగింపనీ ।

విక్కరణిన్బిసాళితనమేర్పడఁబ్రేలెదవేలకాఱులన్॥ 89

చ॥ గరుడునికిండెపిచ్చుకలుగానవుగాకలహెచ్చుతక్కువల్।
చోరవతనానసిగ్గువిడిపోటికవీడ్వడఁబల్కటాక్కటే।
యరయనెఱుంగుదీవువినుమాతెలియంగఁద్రిశంకుపట్టితో।
సరియొకఱేఁడువచ్చునెనిజంబునఁబాడినిముజ్జగంబులన్॥ 90

సీ॥ ఆహరిశ్చంద్రు నీవిట్టులలఁతిఁజేసి। పలికినంతనెనీకేమివచ్చెహె
చ్చు। వెండితగ్గనెయాతనిదండియసము। కొనకునినునీవెఱింగిం
చికొంటివిపుడు॥ 91

క॥ కలనైనబొంకిమెఱుఁగని। వలఁతిహరిశ్చంద్రుదూఱఁబాడియెనీ
కున్। దలఁచితివొవానిఁబుడిమిన్। గలయొడయలనొకనిఁగాఁగ
గాధేయయనన్॥ 92

చ॥ ఒఱటుతనంబునన్మిగులనుక్కివమూనిపరాకుసేసిప।
ల్లఱపులువల్కినంతనెతలంగుదురేయిటనెవ్వరైనన।
న్నెఱుఁగవెయోవసిష్ఠచదలేటిమగండునువెన్నుఁడున్గడున్।
వెఱతురుగాదెనాతబుసుపెద్దఱికంబునకంచుఁబల్కుడున్॥ 93

సీ॥ నగవులాటలుమీఱితగవులాటలకెక్కి రనవీరుపోరికిమొనసిరిపు
డు। చనుటమేలనిదండఁదనరారువిన్నాణి కెసగంగఁగనుగిఁజెఱు
సియొకండు। తడయరాదిందనిజడదారియొక్కండు జింకతోలు
విదిర్చి చంకఁబెట్టె। మనకేలయిందుండననిలేయనొకకేల నూ
నెనూఁతగలాతమొక్కఁతబిసి॥ వచ్చెదరేమిరటంచటఁబజ్జవారిఁ।
జీరికకపాలనిడెనిరాబారియొకఁడు। పొదఁడుపోదఁడింకఁజూచి
వచ్చెదమటంచుఁ। గొందఱాగినిల్చిరటమోనపుంమునీంద్రుఁ॥ 94

సీ॥ అనుహరిశ్చంద్రుండెయానౌనునిజమరి కొఱలడింకెవ్వఁడంచుఁగొం
దఱంత। కనుఁడువసిష్ఠుండుగలసుద్దిఁదెలిపినఁగూడెవేరమటం

చుఁగొండఱుందు। ఎప్పుడుముకున్నఁగినన్ యీగాధిపట్టికిఁ జెం
దఁడోరుపటంచుఁగొందఱందు। తెఱఁగంటిదొరమాట తెఱఁగెద్దివి
రాడుకొను బెద్దవినుఁడంచుఁగొందఱందు॥ లేరె? తగవ్వానియిట
వీరిపోరుదీర్చి। సందియముమాన్ప వారంచుఁగొందఱందు। ఁజదు
రుగూడినవిన్నాణిచదురలిటుల। నొండొరులతోడననుకొనుచుం
డిరపుడు॥ 95

గీ॥ వెండిగాధికొమారుండుగండుమిగిలి। తీండ్రమాకినన్ చూడున్లు
వేంద్రమెనయఁ। బండ్లుపటపటఁగొఱికియేర్పడఁగాంచి। కరు
సులడరవసిష్ఠుతోఁదరకటించి॥ 96

సీ॥ పుడమినంతయుఁదనతోడమీఁదదాల్చిన జడదారి మేటికశ్యపుఁడ
టుండ। కడలినంతయునొకన్ పుడిసిటఁగైకొన్న పరఁటిపుట్టువుని
రాబారియుండ। అలగట్టుదాయ మేన్గలుగు లేర్పడఁదిట్టి దట్టించిన
ట్టిగౌతముఁడటుండ। బటువుఁగ్రైదువజోమఁబాటింపకఱకాలబిట్టు
దన్నిన మేటిభృగువటుండ॥ నుద్దపిడి వేల్పు పెద్దపెన్నుద్దియనఁగఁ।
దద్దయునుమీఱి నేనుండఁదకిన్ నట్టి। దండిజడదారులుండనీదుండ
గంపు। టుబుసుపోకలునీ కేటికో వసిష్ఠ॥ 97

క॥ ఈమాయందఱకంటెన్। గామిడివాయేలమించిగఱునంబలెనొ।
గాములుదలఁపకపలికితి। వామేటికినింతనీకు నారవసిష్ఠా॥ 98

క॥ నెలదారియానమెయిదా। ల్పులఁజిల్వలఁదొంటి వేలుపుల వేల్పుల
లో। ఁగలుగఁడునిజమరియొకఁడు। గలయఁగవెదకిననుముజ్జగం
బులననుడున్॥ 99

మ॥ పెఱవారిన్ గడులొచ్చుగాఁగనుటలేవింమీఱితందానీబల్।
గఱువంగాఁదగవింకవాకొనుటలేకర్జంబుదానంగొలల్।

పెలుగుల నేనికఁ జెప్ప నేటికిఁ జటుల జెంపాఱు విన్నాణులం।
దలమ్ముం దేమన హెచ్చుతక్కువలఁ జందంబుల్ మదిం గానరే॥ 100

కం॥ పలుపుగ కూడిన పట్టున। గలిగిన నొక సందియంబు కన్గొని తన
కుల్। దెలిసియుఁ బలుకమి దోసము। గలుగు నటంచెలుఁగఁ బల్కెఁ
గన్గొని నిజముల్॥ 101

కం॥ ఏటికి నీ యెడఁ దగవుల్। బాటింపక జగడమునకు వచ్చెదు వినుము।
మ్మాటికి లహరిశ్చంద్రుఁడు। పోటరి నిజమరియు మాటయును జ్జగమం
దుల్॥ 102

కం॥ తలఁపునఁ బలుకున జేతను। గలనైన ల్మాఱు చిరమైనఁ గడకెట్టిదె
సల్। దెలియఁగఁ బొంకియెఱుంగని। వలఁతి హరిశ్చంద్రుఁ డొకఁ
డవనిలు జగానల్॥ 103

క॥ పెఱచే డెతల్లినికల్మె। నెఱనెచ్చెలి యోర్పు కల్మి నెనరదె తోడ
ఫుల్। నెఱితగ వెనడకగాఁగల। యొఱపరియతఁ డెంతకేని మాను
నెబొంకుల్॥ 104

సీ॥ అలప్రొద్దుపడమటిమలచక్కిఁ బొడమినఁ బొన్నెలదాలుపుబ్రుంగు
వడిన। దలఁగి గాములు మింటఁ దమపోకమానినఁ గరువలినెచ్చెలి
కాఁకవిడిన। బ్రాఁతమిన్నుల జేజేవ్రాఁతదప్పినముజ్జగంబులుదల
క్రిందుగాఁగఁబడిన। వేలుపుదొరచేతివేఁడివాలఱిగినఁ దొనికిప్రా
ణములింకినను మఱియు॥ బుట్టరానట్టిగోరపుంజెట్టలన్ని। పుట్టి
నను హరిశ్చంద్రుఁడు బొంకఁడనినఁ। గినిసి కనుఁగవ మిడుఁగుఱుల్
గెలగాథి। పట్టియిమ్మాడ్కిఁ బలికెఁ గొల్వుకెట్టతలఁక॥ 105

ఉ॥ ఒట్టు సుమ్మీ వసిష్ఠ తుదకోటరి వాడు త్రిశంకు పట్టిదాఁ।
గట్టిగఁ బట్టినట్టి నుడి కారముడింపఁగ డింది చెట్టలల్।

బెట్టిదిటంబు పట్టుడిపి బెట్టిడలం బెనుఱట్టు దొట్టఁగా।
బిట్టలయించి కట్టలుక పెట్టునఁ గల్లరి యీపె చేసెదన్॥ 106

చ॥ తలఁపు సెలంగ నేనిఁ జనితద్దయు వానికిదే నిముస్నముల్।
దెలపితిరంబు సైరణయుఁ దిట్టతనంబెనయంగఁ జెప్పియే।
వలనున నైన బొంకకని వైపొగి నేరిపి వేఁడుకొమ్మునీ।
యలవును వానిపె న్నెలవు నాపయి నేఁగను గొంచు నావుడున్ 107

క॥ వింమనుడిఁ తాను బట్టిన। కుం దేటికి మూఁడె కాళ్ళు” గూడెననంగా।
బొందెఱుఁగ వొరులపిన వే। మందును నెఱజాణనంచు ననుకొం
మవెదన్॥ 108

క॥ తగవునకు టెంకిపుడుపం। దెసువకు నెఱపాది నిజము తెఱకువకిమ్మై।
దేనెలుసోనలైకురియఁదేఁకువఁగన్గొనికోరెలూరఁగా।
నానుదమంచుఁబాసియరఁటాకులదొన్నెలఁబన్నికేల్గవన్।
బూనికరంబునమ్మదురువున్ దని వారఁగఁగ్రోలుపూనికన్॥ 140

సీ॥ సిరిప్రోడకిదియింతచేకూఱమిన్ దానుదొట్టియుఁబలుమాఱుపుట్టి
గిట్టె। మూకరంటికివియింతచిక్కమిఁదానిండు మగతేనంబందక
యగడుపడియె। నలువకునిదియింతగలుగమిఁదానెప్పుడొడిఁగితొ

ల్లుముకఁ డైపదిరివదిరె। దొఁగతేనికిదియింతదొరకమిఁదానెప్పు
డగిలిమై తెగులునఁదగిలినొగిలె॥ మఱియుననవింటితుంటరిమంట
నఱుట। లడలితొలిచిల్వపుట్టుగ్రుడ్డుగుటలిట్టి। కడిఁదివిరి తేనెయబ్బ
మికతనఁగాదె। యనుచు నెక్కుడుసంబరంబుననుబొదలి॥ 141

క॥ మననోఁచునోముకలిమిన్। గనఁగలిగితిమిందునిట్టికడునబ్బురమా।
ననసీరు చవులుదవులన్। దనివిన్ ద్రావెదమటంచుఁ దలిరుంబోఁ
డుల్॥ 142

క॥ దొప్పలఁదొలకాడఁగన। పుప్పొంపున్ మంపు నీరుఁబూరించిచ
వుల్। చొప్పడరఁ గ్రోలిమత్తున। ముప్పిరిగొనికొంతవడికిమూరిన
తెలివిన్॥ 143

సీ॥ చిలుకలా కావుక్రొంబలుకుల నెఱివిసంబొలికెడు మరుహుమా
మొలకలివ్వి। తేఁటులా కావునోనాటఁజక్కెర విల్తుపాటఁజాటె
డునాటబోటులివ్వి। ఇగురులా కావుబల్ పొగరులావ్రానినచిగురు
డాల్దారమంచుడగరలివ్వి। చెఱకులా కావుమైనఱకులాడెడిపూ
వుఁగఱకువాల్మన్నియమొఱకలివ్వి। యనుచులాహిరివిటతంబాడు
కొనుచు। బచ్చఱెక్కలపులుఁగులఁబాఱఁజేసి। తుమ్మెదలరోసితలి
రులఁదునియఁగోసి।కనులమ్రాఁకులఁగడద్రోసికదలిమఱియు॥144

చ॥ వలినెలఱాలఁ గ్రాలిచెలువంబగుతావులఁ బ్రాలుమాలిచెం।
గొలనులనీరుఁ గ్రోలిమొలగోవెలమ్రాఁకలఁదోలిబాళినై।
నలరులవ్రాలితెమ్మెరలపోవళికెంతయుఁ దూలిపల్కుక్రొం।
జిలుకలకోలిసోలిమరుచిల్కలమ్రోలివిరాళిఁ దేలుచున్॥ 145

క॥ జడదారిగాథికొమరుఁడు। నుడివినతొలియానవాలునూ లాక
సునెడమా। పడఁతులుడగ్గఱిబెడఁగున్। దొడవుల్గా సేసికల్కి
దొట్టినజిగితోన్॥ 146

సీ॥ నెఱిఁ బ్రేలు పెంజడల్ పిఱుఁదఁగల వెన్నాడ నెఱులంటఁ గ్రొవ్విరుల్ నె
త్తమ్మాడ। కొలుకులను ఁగాటుకలరేకలడరంగ బెళుకువాల్చూపు
తూపులు సెలంగ। నాఁకి కమ్మలు చెక్కుటద్దముల దలిర్ప నొసలము
గురులు గ్రొమ్మించి మిగూర్ప। వలుదగుబ్బలు కంచెల లఁబిక్కటిలఁజే
యఁదోరంపు సరులు చన్దోయి రాయఁ। గ్రంమ మొలనూలు గంటలు
సందడింప। డంబు మైనందియలు మొరపంబుఁ బెంప। మేనముత్తి
గరతనముల్ జానునింప। మంపాలయనేగు దెంచియన్మదటదో
యి॥ 147

సీ॥ చిలుకహుమాజోడుఁజెనకు ఛైల్వముచానిఁదలిరు జవ్వనము చేనల
రువాని। నలరుటామని గోమునదలింపఁగలవాని జగమెల్లవలపిం
పఁజాలువాని। తొగవిందునిండు సోయగముమీఱినవాని దొలుకా
డుచెలువంబు కలిమివాని। రారాజుకొమరు మైరాణమించినవాని
నెనలేని తెజుచేనెనయువానిఁ। దళుకునిద్దంపుఁ జెక్కులగులుకువా
ని। మొలకలెత్తెడుచిఱునవ్వులొలుకువాని। జానుమీఱినజిగిహరి
శ్చంద్రుతేని। గాంచియచ్చెలులబ్రమ్ముగదుర నెదుర॥ 148

ఉ॥ తమ్ములఁదెన్నునుఁగనువితమ్ముమొగమ్ముఁగరమ్ముఁబెన్నెఱుల్।
తుమ్మెదదిమ్ముపైగమిచిదొమ్మికిరమ్మనునెమ్మెలొమ్ముచిం।
దమ్ములవమ్మెనిర్చిమెడవమ్మునఁబొమ్మనుగొనుజిమ్ముసిం।
గమ్ములనమ్మచెల్లమొడికమ్ములయిమ్ముగువీఁడుకొమ్మరో॥ 149

క॥ చక్కెరలూరుఁగ వాతెఱ। చెక్కిళ్ళద్దంపురవలు చెక్కినయిక్కల్।
చక్కదనంబునవీఁడా। చక్కెరవిలుతేని నెక్కసక్కెంబాడుఁ॥ 150

క॥ అనిమదివారిరుపురునా। మిను కెంపుకొలంబురాచమేటిహరిశ్చం।
ద్రుని చెల్వుఁదలఁచితమకం। బుననువ్విళ్ళూరఁజేర్చఁ బోయికడం
కఁ॥ 151

క॥ జేజేరామన్నిఁడా। జేజేజగదిలఱ తేజిజిగిగలువజగా। బాజున్జె
నకుమునీఁడా। జేజేదిట్టంపుఁబెట్టుజేజేగట్టా॥ 152

క॥ నిగిడారునసముపేరిమి। తిగజగములనిండమించితివినినునీవిన్। ద
గవునఁదెసువన్బోలిన। తగవరిలేఁడెందురాచదావరిపుడమిన్ 153

క॥ మంటిమి గాణలమైమును। వింటిమినీకతల పెంపువిరివిగరాము।
కఱంటికోరెఱలపంటవు। కంటిమినిను నేఁడుకనులకఱ వఱన
నుచున్॥ 154

సీ॥ గుబ్బకాయలుగబ్బిగుబ్బలపైరాయఁబసిఁడి వీణియలనుబాదుకొ
ల్పి। గవిసెనలెడలించికరివెలుండఁగఁగాంచినిలిపిబైసణలఁదంతు
లనుగ్రుచ్చి। సుడిగోళ్ళఁదొలుతొత్తసుతిగొల్పియాలతి సరిగమప
దనిససారములెలయ। నెలుఁగెత్తినెమ్మిక్రొంబలుకుపెంపునతాయి
యలవడఁదీఁగెలనలవరించి। మ్రోళ్ళునలెత్తనీరుమొయిళ్ళహత్త
నాగులెడబాఱనంచలునకిఱతాఱ। సోలిమెగములుపరఁగఁజత్రా
లుగరఁగ। ఈఁడుమదిఁజొకఱఁజేడెలుపాడుటయును॥ 155

గీ॥ మాయురేయంచుఈఁడుబల్మాఱువారి। పాటలకుమెచ్చిమంతిరిఁ
బజ్జఁగాంచి। తనివిదీరఁగమేల్పసదనములిచ్చి। పనుపుమనుట
యుఁబ్రెగ్గడవల్లెయనుచు॥ 156

క॥ బెడఁగున్నగలనువిలువన్। బొడవగుచీరలనుజింకపొకిఱలిఁబును
ఁగున్। దడయకొసంగిననొల్లక। యొడయనిదెసఁగనుచువార
లొత్తిలుచూడిఱన్॥ 157

మ॥ ఇవిమాకేటికిరాచవేలుపుదొరా యీకాయుతీంద్రపువే।
సవియొండన్బడిబిట్టుఁదూలితిమియజ్జల్ వోకెఱనెమ్మోములున్।
సొవదప్పెన్గడుదప్పెఁజెందితిమిమాకొప్పింతపాటేఁచిమ।
క్షపవదీఱంగనొసంగివెల్లగొడుకున్గూర్తిన్మముఱ్బ్రోవుమీ 158

గీ॥ ఎల్లిదకఱఁగ వేఱొకఱటూల్లనయ్యె। కనికరమ్మునమన్నించి క్రచ్చ
ఁదీర్చి। పనుపుమింకొండొసంగినవలదుదప్పి। నీరుచేఁగాకయా
ఱునేనేతివలన॥ 159

చ॥ అనవిని తేఁడువలుఱఁజెలులారయెఱుంగమినిప్పుడీరుకో।
రినదొసగంగఁగూడనిదిరిత్తతలంపులవేలనేలనా।
లననొనరించురాచనెఱలావరికయ్యదియుండుటొప్పఁగా।
వునఁదగవెంచియొండవడఁబుచ్చుమఱొకఱటివేఁడుఁడిచ్చెదన్॥ 160

గీ॥ అనుడువెలఁదులుమది నెంచియబ్బగాని। వీనికెమ్మొవిచకెఱరపా
నకంబుఁ। గ్రోలవెరవిదిగదయంచుఁగొనలుసాఁగు। సంతసపుఁజే
ష్టినాహరిశ్చంద్రుఁగాంచి॥ 161

ఉ॥ చిచ్చెగఁజల్లునెండవడసేదలనెవ్వహినేనిఁదేఱఁగా।
వచ్చునొకింత తేఁడనునుఁబచ్చపులుంగువటారివాఁడిపూ।
గచ్చులుగ్రుచ్చిమైనొరసిగాడఁగఁజొచ్చెనుమోవిపానకం।
బిచ్చియలంతదీఱమము నేలుమునావుడుఁగినుకఱ పెంపునన్॥ 162

చ॥ అగునెవెలంచులారమిమునర్తిలిఁజేరువఁదియఁడాయఁగా।
వగలుబయల్పడన్గునిసిపైసికలేర్పడమత్తుఁగొన్నమై।
పొగరుననిట్లుప్రల్లదపుఁబోకలువోవుటలింకనిండ్లకున్।
మగుడుఁడటంచుఁబేరలుకమన్నియవెండియువారికిట్లనున్॥ 163

గీ॥ ఆటపాటలబయకాఱులనుచుఁదొలుతఁ। దలఁచితినయారెయిప్పు
డాతలఁపుడిందెఁ। జూడమీయందునాసోదిజాడదోఁచు। వెడలు
డిఁకమిమ్మునన్నించివిడుతునిపుడు॥ 164

చ॥ నావుడునవ్వెలందులటనవ్వులువెన్నెలలఱఁగావినె।
మ్మోవులుసొంపుఁగులుకఱజిగిమోములుముద్దులుచిలుక్కఁమేనుగ్రొం।

దావుల మేలు దోలఁ గనుదమ్ములు జంకెనలొలఁ జిలఁగా।
దావరి రౌతు చేఁ దళుకు డాగొఁను ముల్కులనంగ బెళుఁకుచున్॥ 165

సీ॥ చెవుల సొమ్ములఁ గొంత సవరించు నెపమునఁ గ్రేఁగంటి చూడ్కులఁ గీలుకొల్పి। యలరుల ముడువ వేనలి నొత్తుపోలిక మడిసందుల బెడంగు లడరఁ జూపి। సుమటఁ గస్తురి దిద్దు పదటునఁ బరువంపు వలుద చన్నవ పెంపు వెలికి నెఱపి। పొడము లేఁ జెమటార్చు వడువునను నుబ్బైఁట విసరి కొంచొడలి క్రొమ్మిసిమి దెలిపి॥ నెఱతనము జగ్గుతనమును నీటు శీవి। సిస్తుఁ జెలువంబు నొసపరిచిన్నె సొబగు। హావు సునాశెంబు హొయలు నొయ్యారమరువు। దోఁప నమ్మాలకన్నెలా దొరను డాసి 166

చ॥ చిలుకపతాణి జోమగుటి జిక్కఁగఁ గ్రొవ్విరివాఁడికోలలన్।
జలమున గాడ నేయ వెతసైపమిఁ బూఁబొదరిండ్ల నీడఁగా।
గిలిఁదమి నిచ్చ ప్రోతువని కేరుచు నీమటుఁ గొందనకఁటా।
తలపవొ కింత మాసిలు గెదన్ మము నివ్వగముంపఁ బాడియే॥ 167

క॥ అనదలము కరము వెడవిల్తునిదళములఁ జిక్కి నొవ్వఁ దొడరెడు క్రొంబూ। మొనఁదల మెమనఁగ దొరపే। రొఁకను దళపున్ గూర్మిఁ బ్రోవఁ గూడదె మమ్మున్॥ 168

గీ॥ కనలువలవంత డాయరాఁ గనులఁ జూడ। వింత యెల్లిద మైతిమే మేము నీకు। వలచితము దామె వచ్చిన వాలుఁగంట్ల। పాటి యిట్టిది గదయంచుఁ బలికి మఱియు॥ 169

క॥ గులుకులు మవ్వపు నగవున్। మొలకలు మఱి నొండొకళ్ళ మురిపెపుఁ బలుకుల్। దొలుకాడఁ గలికి డంటలు। దలఁకక యవ్వలను మిగిలి తఱుసలులఁ గుచున్॥ 170

క॥ చనువందినవహిం జెలులా। మనసరిమనసరియటంచుమన్నియ
ణాయన్। గనరాయంతరువనిలోఁ। గనరాఁచక యేఁడు వారిఁ
గనుఁగొనిపలికెన్॥ 171

క॥ మాలగొనంబులవిడువక। హాలెముఁ బ్రేలెద రెయదుసుఁడరుగని
యెడమీ। నాలికలన్ జీలికలన్। వాలికచురిఁజేసిమిమ్ము వ్రచ్చెనద
నుచున్॥ 172

ఉ॥ మంతిరిఁగాంచిపల్కె వెలిమాదిగలై చనునీపడంతులా।
వంతయునళ్కు లేకగదియన్ వెర వేఁకిపిసాళ్ళిఱాఁగలై।
క్రంతలకెక్కి పొమ్మనిన గ్రమ్మఱ కెంతయుమట్టుమీఱిరీ।
జంతలవేఁదొలంచుమనఁ జయ్యన బ్రెగ్గడడాసివారలన్॥ 173

క॥ కనుమినుదెలియకగడుసుం। దనమునదొరఁదఱియమీకుఁదగవాప
దఁడం। చనికినుకెక్కుడుదార్పఁగఁ। దనచేచబుకుననువారిద
ట్టిననాలోన్॥ 174

క॥ కనుఁగొనియకక్కటికముమది। దనరఁగనెలజోడుకొలపుదణితన
హేజీ। బునుసత్యకీర్తిఁగారా। దనిమఱలిచిచబుకువట్టియాఁచు
చుమఱియున్॥ 175

క॥ తగవాయివ్వగనలుకన్। దగిలినమదిఁజెలులునొవ్వ దట్టింపఁగనో।
ప్రెగడమఱితెగువపగటున్। బగతురపైఁజూపుటొప్పుబల్లిదుల
కెటన్॥ 176

క॥ కఱచితివిపాడివెరవుల। మఱచితివావానినేఁడుమార్తురటంచున్।
జఱచితివాతెఱవలఁమదఁ। బఱచితివరువున్ గలంచి పడఁతుల
నకటా॥ 177

సీ॥ ఈముద్దుగుమ్మయందే పాపికన్నెల్కుటు మన్నించ్ప్రసింగాణిబా
తె। ఈగోలమున్నలక్కేగంటఁజూడుఁడు లు గొనదాయువగతుర
ములుపుగమిరెు। ఈతీవెబోండులమొదనికుఁ బాలింప్లుచారరా
నినూపులయిరవ్వమలతె। ఈక్రాలుగంప్లసయ్యెడ లక్ష్మిమాగ్గుర
డంబుఁజూపట్టుసి డెంబుసుమినె॥ ఈమిటానులవలఫుల నెలయు
మెడలు। దాయతేలొత్తుగెల్పు విందము లెనఁగ వ। జేలమగుదలు
మటిగ్రచ్చు వేఁడువారు। పిరినడఁచఁగఁడగడస ప్రెగడనుడిపి॥ 178

క॥ అమ్మాతెతలనపల్చుచు। బొమ్మనుటయునంత తేనిపొంతకుఁగడువై।
కొమ్మనసుజఁద్రవమతియు। బ్రహ్మనుదిక్ దొలఁక డాసివలి కెనులుకు
చుక॥ 179

ఉ॥ ఎక్కడి వేఁబజింకకోదమెక్కడయీ వెడమాలవాలుగం।
బెక్కడచూడఁజూడనుది కెక్కడునక్కజమయ్యె వెండియా।
చక్కఁదనంబుమాతెతలచందమె కాదిదిగాధిపట్టినే।
ర్పక్కటయొజ్జలన్ననుడినాడిఁదొలంగితిమబ్బెబన్నముల్॥ 180

గీ॥ తప్పివచ్చితిమిటకింకఁదరలుటొప్పు। ననుచుఁజెలిచంద్రమతిసె
స్పనాలకించి। మంచిదని ప్రోలికంతటమారలనున్న। తేనిఁగనుఁగొ
నియమ్మాలచానలవుడు॥ 181

గీ॥ పాడినీమదిఁగఁరగింవియాడికోర్కె। లందనేతేరమమ్మునిట్లుడలఁజే
సి। కొట్టివంచుటతగునెయీగోడునిన్ను। ఁగట్టికుడుపకపోమపోక
టికయనుచు॥ 182

ఉ॥ పైటలుజాఱజెక్కిళులపైఁజిఱుచెమ్మటలూరవాతెఱల్।
బీటలువాఱఁగస్నవలవెల్లువనీళులుగాఱఁగ్రొంజడల్।
పాటనెదకిఁ జీరమురిపంబులఁడంకువఁదాఱనూగుపుల్।
మాటికిఁగ్రమ్మదేరవిరిమాలియలాత్తిలఁజేరవచ్చెలుల్॥ 183

గీ॥ మఱలి గోడున నేడ్చుచుఁ దటిసి గాధి। పట్టి కౌఁగి మ్రొక్కిన యా నిరా
ధారి నీమ। వసువునను బోలి మునికట యుపచారములంద। ఁజేసె మము
తేఁడు నెన రేది గాసి వఱచి॥ 184

క॥ అనుమజుఁడు దారిసింగము। గనలుచు మిమ్మెట్లు చేసెఁగా కట్టిడియై।
కనుఁగొనుఁడు వాని యొండిలు। లనియచ్చాల మొడలు దాల్చె నాయ
నుకరణిన్॥ 185

సీ॥ తన వేంద్రపుం దేజుఁ గనుపింప మినుడిగ్గియో తెంచు పగలింటి జో
తియనఁగ। జగమెల్ల తెగ ముంపఁ దగు వెల్లితఱిఁ గిన్క సంబరంబునఁ
బంబు జముఁడనంగ। దిగవల్లియలఁ గాల్పఁ దెగి వ్రానివగటునైవె
లువడు సెగకంటి వేల్పనంగ। కడలి నుండఁగ నోడి వెడలి మేదాలి వి
చెలరేఁగు వార్వంపుఁ జిచ్చనంగ॥ గాధి కొమరుండు గెరలి కన్గవలఁ
గెంపు। గమురజడ లెల్లఁ జీరాడఁ బెదవులదర। బొమలు ముడివడ నె
మ్మెనఁ బొడమఁ జెమట। లొడుగఱచుచు రానప్పుడడలి తేఁడు॥ 186

క॥ తన చెలియుఁ దానుబత్తిన్। మునుజని చాఁగిల్లి మ్రొక్కి మునుకొను కన
లె। కొకనరు సియాదొరబోమడికి। ముసుదన్నిన లేచి కేలు మో
డ్చుచు తేఁడున్॥ 187

గీ॥ అయ్యమా బోఁటులోనరించు నవియు నెల్ల। తప్పు లెకరంబు సైరిం
పఁదగును గూర్మిఁ। దండ్రి యెడఁ జేయు బిడ్డ లేదారిఁ దొట్టి। పోవఁగ
లవారు దేవరా ప్రోచుటొప్పు॥ 188

క॥ కకన పుఁగడిఁదిమాగరా। లైకిన బోమడిక ముసోఁకి చెంపమ్ములఁ
బో। ద్రొక్కఁగఁ ... హజ్జలు। నొక్కఁగనవియ కటయొంత నొచ్చె
నోయనుడున్॥ 189

శా॥ కట్టల్కన్ ఈ ముని పంక్తి దిటరుసిసింగంబంతనోరిన్పదిన్।
వట్టున్ ... కరంబున్నైపొగునన్ ... దికన్నానకి।

పట్టుంజొచ్చిమెగంబులన్నిటినిజావంబుచ్చిపోకంతటన్।
బెట్టుంగోరిననాకొమారితలఁగూపెట్టంగఁగొట్టించితే॥ 190

క॥ అడుగొకటెకాదునొచ్చెడి। నొడలెల్లన్ రాచవెడఁగయొప్పింపని
నీ। యొడుపరితనమునకెంతయుఁ। గడునుడికెడునెడఁదనిన్నుఁగ
న్గొననాకున్॥ 191

క॥ తలఁపులువిసమున్ జిలుకున్।బలుకులుదీపాలుకుడుకుపాటిల్లెడు
నీ।ములుచదనంబిటఁదెలిపితి।కలఁడేనినుఁబోలు ఠవరకాఁడిఁకఁబు
డమిన్॥ 192

చ॥ కడిఁదిమెకంబులుండుబలుకానలులేవెమునీంద్రు వేఁటకున్।
దొడిబడిపోరెయెప్పుడిగితోరపుమోనమెసొమ్మునిమ్ముగాఁ।
దడవుగడించిమించుజడదారులమేల్త్రబుసుంగలంపని।
వ్వడువునఁజొచ్చిరేతబిసిపట్లనకిట్లుమెకాలవ్రచ్చిరే॥ 193

క॥ గోలలఁగనిమాఱన్నీ। కేలాగుననాలుకాడెనెలనాగలకు। య్యా
లింపకకటచబుకులఁదూలింపఁగజేతులెట్లుతోడయ్యోనాకో॥ 194

క॥ విడిముడియొడయలుముడుతురు। కుడుతుగుకట్టుమరుకడిమిఁగ్రొ
వ్విఁనబగఅన్। బొడుతురుగాకీవడువున। నడవులజడదారులడల
నడరుమరెకటా॥ 195

చ॥ ఇదియదనంచునీమొనలుహెచ్చికుఅంగటఁబూలచెట్లువో।
విదిలిఁచియొండకడ్డముగవిప్పుగుజోగులయూకుటికరలన్।
బొదలఁగలంచియండఁజిఋబోదలఁబోలిమెలంగుజింకలన్।
ధుదిపిరిఈఁడఈఁడెటులొకొల్చెడువారునునల్లకారొకో॥ 196

శా॥ ఏమీరొచయ్యలంతినన్నసితొనీయిల్లొచ్చిపేరామితల్.
వేమాఋందినిచందురుండవుభళీవిన్నోల్చురాఈఁడవం।

చామెకఱంగడువాయిదోయిడినినిన్నగ్గించి మేలొందిమై।
యామున్వీడనియావసిష్ఠునిగనీయాలంబు నేఁగాంచెదన్॥ 197

ఉ॥ మెట్టనొకింతక్రొంబసిఁడిమిట్టదిటంబటెత్రిమ్మంగు హైసరే।
కట్టలుకన్గనుంగొనజగంబులుబిట్టునడంగు వేలుపున్।
దిట్టలుఁదిట్టలైతబిసితిట్టులఁబ్రుంగుచు మేమొయంచుఁగూ।
పెట్టుమరోరినాబలిమి పెంపు నెఱుంగవెకట్టిక్రొవ్వునన్॥ 198

క॥ వెంటంబొంటినసరెకద। కంటసమునసంటదచ్చికంటిన్బలువే।
గంటిన్ముకఱంటిన్వడిఁ। గెంటుముఁగడుఁదమ్మికంటిగెగలివడం
కన్॥ 199

చ॥ అనమదినొచ్చియాతబిసియాఁకరమేకరణిందొలంగఁగా।
ననువనిలోఁదలంచుదొరనారసిమంతిరివఱ్ఱెనాకతం।
బునఁగదయింతలౌటననబోణులుడాయఁదొలంచుమన్ననే।
ఁజెనకితినేలవారిమదిచేడ్పడుగాఁదటిదప్పివచ్చినన్॥ 200

క॥ అనినెగులఁబొగబుప్పెగ్గడ। మనికితముమ్మాన్చితబిసిమదిచల్లన
పై। గనలుకొనియాడసైఁచఁడె। "మనివికిమచ్చరమె" యంచుమ
న్నెయుఁజెలియున్॥ 201

క॥ అయ్యామీరియ్యనువున। నెయ్యమువాటింపకలుకనింపునఁగనమే।
మెయ్యొడకుఁజనఁగనేర్తుము। చయ్యనమముఁబ్రోచు టొప్పుజడ
దారిదొరా॥ 202

క॥ వెసఁబూరిపోఁచఁద్రుంపఁగఁ। గసటెడలినకటకువాలుగావలెసా
మా। నిసియులఁతులమయ్యామీ। కసినిలుతుమె వేల్పుఁదిగయుగలఁ
గియటుండన్॥ 203

గీ॥ ఎట్టిపగదారినైనఁదన్నేమనుచుఁ। బ్రాపుఁగాంచిననోమెడుపా
డిఁగన్న। తబుసువిన్నాణులీరలుతనకలులము। మఱుఁగుఁజేరిన
వారమునుపుఁడయ్య॥ 204

చ॥ అనిజడదారికాళ్ళఁబడియాఁదటనిబ్బరికంబుపెంపునన్।
మనుపరెయెప్పుడున్గలవుమాయెడఁదప్పులుదాఁపుప్రాపుగా।
ఁగనుఁగొనిమిమ్మునమ్మితిమికాడననెయ్యెడఁబోదుమింకనో।
జనమునఈఁడుగొట్టమొగసాలకుమ్రొక్కినవంతదీఱునే॥ 205

క॥ అనితడవులేవకుండినఁ।గనుఁగొనిజడదారితాల్మిగనికరములుఱోఁ।
బెనఁగొనతఁడెనిన్లేవఁగఁ। బనిచిమెయిన్నిమిరికలఁకఁబాపుచుమ
ఱియున్॥ 206

క॥ యొడయనియడకువవిప్పున। కెడఁదన్గడుమెచ్చిమెప్పునెఱిఁగిం
పకకి। న్వడికనినీవానరించిన। కొఁడిమెలనిఁకనిందొముందొకు
డిచెడవీవే॥ 207

గీ॥ జోతలిడనెత్తుచేతులఁజూచిచూచి। కోయఁజేయాడదదిగాకకూ
డదలుక।తడవుచూకెడ్డఁగనికరంబడరనిన్నుఁ। గాచితిమునీఁడయొ
కమాటగలదుతెలుప॥ 208

క॥ ఈనాకూఁతులఁబూవున్। బోణులమరువాలుడాలుఁబోకార్చుజ
గా। జాణలఁబాయపుఁబలుకుం। గాణలఁజేపట్టికావఁగాఁగను
నుడున్॥ 209

క॥ అకటాటతగవగుకర్జము। గకుటనఁబనివినియొనర్పఁగాఁదగుఁగా
కి। వేకటసపుఁజేఁతనూఁకొని।యొకటరణిన్జేయఁటొప్పునీరుసి
యానన్ 210

క॥ అనుచు పంపోసియాంగాములరసియేల। యున్నదున్నట్టు మోమో
టనోసరిల్లి। పలుకఁడగునంచు నానిరాకారిఁగాంచి। యీసడించి
ననుదిని జేఁడిటులఁబలికె॥ 211

గీ॥ పాలవంటకొలంబును నేలఁగలిపి। పాటిపెంపదితోడిఁబడనేటఁ
బుచ్చి। యంటఁగారానియిమ్మాలయున్నదోయి। గైకొనుటయె
ట్లుతగవగు నాకునను డు॥ 212

క॥ కనలినఁబాలుఁగ్రోలరు। చనువునపిసనైనఁబజలుచపిగొందురటం।
చనువుగనెఱింగియుంచుక। కనరెడలినయంబుఁ దెల్పఁగానిట్లని
యెఁ॥ 213

క॥ కనుఁగొనుము జేఁడతగవిం। మనఁదలఁగదుకళ్లిఁగనెమత్రోయ
కనాపం।పునపీరిఁబెండిలిఁగై। కొనుమాసందియముమానుకొను
మావినుమా॥ 214

క॥ చెడఁగలవువారు పెక్కురు। పుడమిఁగలరెందుఁగానిపొందలఁగ
మేలు। న్నడివెడువారరుదేయెడఁ। గడువడినిచ్చెలులవలచికనుఁ
గొనుమనసముఁ॥ 215

క॥ పలుమాఱుఁదగవుతగవని। పలికెదుదొరతనమె। బిస్తపాల్పఱచుఁ
దుదఁ। దెలియవిదిమొదలనినునే। కొలలందకయుండఁబ్రోచి
కూర్చెదనెమ్మిఁ॥ 216

చ॥ తలఁపవుతొల్లినీయనుఁగుఁదండ్రిఁద్రిశంకునిబొందితోడమి।
న్నలవునకన్పియుంటనటునిన్నునునాపలుకాలకించిరా।
పిలుకహనుమావటారిననచిలుకలనందగుసీమిట్టారులఁ।
పలచినవేల్పుగాకలిమిపట్టుననిల్పెదజేఁడనావుడుఁ॥ 217

గీ॥ ఔరవెడ్డరిమైజడదారికాని। కఱచులాడెడుముందేమిగాఁగఁగఁల

దో। కన్నకల నేఁడు చూడఁదా రాఱణమవుట। కదనువడె నైనఁగా
నున్నదగునటంచు॥ 218

గీ॥ తబిసియిన్మాలచేడెలఁదమినిఁదవిలి। పాడివిడికొంచు వేల్పురాపదవి
నేని। నొల్లవలసినరాకత్మినెల్లయిదిగో। విడుతునెప్పుడుఁదగవు
నేవిడువననుడు॥ 219

ఉ॥ తప్పకుమింకఁబలుక నెలదాలుపు నానవజీరమాఁడెమున్।
విప్పగనేలఁగాముదియ వేడుకసేసెడిగానరాచపెం।
పప్పనసేసిపంచుపజలందఱిలుంగఁగనానవాలుగా।
నిప్పుడునీసికాబటువునీయెడవేగులకిచ్చినావుడున్॥ 220

క॥ భళినాకెంతటిపున్నెమొ। వెలయఁగజగములను వెల్లివిరిసినతబ
పున్। గలిమినినలువకునెనర్మై। యెలసెడిమీబోఁటివారికిడుటిప్ప
గిదిన్॥ 221

గీ॥ ఐననాయుల్లమరయఁగానంటిరిట్లు। తడవురాయటికంబుననడరి
విసిగి। వాయమిదియంచుఁదబుసుమైవలిమలల। దొరతనముఁజే
యనీయకొంమరెతలంప॥ 222

క॥ అనవుడు మోమునఁజిలునగ। వెనయఁగనాగాధిపట్టియేవహారి
శ్చం।ద్రుమనిఁగనుఁగొనినీయేతరి। తనమెంతయుఁ గానుపించెఁదద్ద
యునాకున్॥ 223

గీ॥ ఇపుడయిచ్చెదననివలియింతలోన। జాలనాడఁగఁజనునెముజ్జగ
ములంమ।నాడితప్పనివాఁడవీవనుచువింటి।ఁదెలిసెఁగదనేఁడురా
చయీవుల తెలంగు॥ 224

గీ॥ వింమనకుఁబిల్చికూర్చుండఁబెట్టిపిదపఁ। బిడచపిడచకువలయునా
కుడుపటంచు।నడిగియిడలేనివెడఁగుకైవడినిఁబిసిని। తనమొదవనె
న్నివగలాడెపురములుచ॥ 225

ఉ॥ ఈయనటంచొ లేక పలుకీయెడఁ దప్పితినంచొ రెంట నే।
దోయొకమాట నోటఁ దెలఁగొప్పఁగఁ జెప్పినఁబో నెదీనికిన్।
మాయురె యిన్ని నేర్పులును మార్పులు నేటికటన్నమున్నె యీ।
నాయిత మొందియున్న దొరకారయఁగాఁదన చానయిట్లనెన్॥ 226

చ॥ తలఁగక యిప్పుడిత్తబిసి తామదిఁగోరినమాడిక్రి వేడ్కమై।
వలమురి దారికప్పనము వాటిలమున్నె యికంబు నీపిఁగా।
నలవడ నిమ్మిటన్ నలువయంతటివాఁడిటు చేయఁజాఁచిరా।
కలిమికి వాససేయ నిడఁగల్గుట యెంతటిపున్నెమెన్నఁగన్॥ 227

క॥ సిరులిటఁ దిరమా యొడలిది। తరతరములు నిల్చునే పదంపడిఁ దము
త్తా। మరసి యొనర్చిన యీవియ। తిరమగు బలిశిబుల విరివి తేగము
వినవే॥ 228

చ॥ ఇదివఱకెందఱీపుడమి నేలిరొ వారెవరైన వెంటఁబ।
న్నిదమున కేని ముంటి మొన నిల్పఁగఁ జాలినయంత నేల నేన్।
మదఁగొని పోయిరే యసము దొట్టఁగ నూనినవారి పాడియే।
కదసతమై జగంబున న్రాగాలెడు నాఁదనలోన హేఁడటన్॥ 229

గీ॥ ఏమి నాకత్తియ హాహాయియ్యంతితగవు। నాదు తెగువకు నెంతయుఁ
బ్రోదిసేసె। నిట్టియిల్లాంద్రఁ జేపట్టినట్టివార। లెట్టిపున్నెంబు లేని
రాఁబట్టుటగుదె॥ 230

క॥ లలిఁదానొనర్చు సేఁతకు। నలరుచుఁబెఱతలఁపు మానియందలితగ
వున్। దిలకించి మెలఁగనేర్చిన। వెలఁదుకగదవాని పాలి వేలుపుపు
డమిన్॥ 231

క॥ అనియిట్లు పలుతెఱంగులఁ। దన చెలిఁజంద్రమతి మెచ్చితబిసిని నీవిన్
దనుపనట్టుబసిఁడిబిందెలఁ। దొనకఁగఁ దేఁబంచి శిష్యుమ నెదారి
వెసన్॥ 232

ఉ॥ తానుఁబడంతియుందబుసుదావరిగాధికొమారుపజ్జలన్।
బూనికనీటిచేఁగడిగిపొంగెడుబత్తిఁదమంతనెత్తిపై।
నానెఱినీరుఁజల్లుకొనియబ్బెఁగదాపొలివోనిబాగముం।
చూనినవేడ్కలచ్చిదొరకొప్పనమంచునొసంగిరేల్పడిన్॥ 233

గీ॥ అపుడుకురిసిరితెఱఁగంటులలరుసోన। లచ్చరలునట్టువలుసల్పిరా
కసంపు। సీమఁబలుకులవెలఁదివసిష్ఠుపట్టు। గెలుచుననిపల్కె జగ
ములుదెలివినెసఁగె॥ 234

శా॥ ఆపైగాధికొమారుఁడేలుబడిఁజెల్వారంగఁదాఁగైకొనన్।
రేపేతెంచెదనంచుదీవెనలవారిన్దన్పిపుత్తెంచన।
త్రోఁపున్వెల్వడిపెద్దడల్మొనలుఁదోఁదోఁగొల్చివెన్నంటఁజేఁ।
డేపారన్గొడుకున్బడంతియునురానేగెన్వెసన్బ్రోలికిన్ 235

క॥ అనిమారర్కుండేయుఁడుఁచ। కర్కనిమాటలవిన్నమానికపుమనుమని
కిన్। వినిదినవవ్యాలికతయున్। వినిపింపుమటంచుఁదన్నువేవేఁడు
టయున్॥ 236

శా॥ అందంపుందెలిరంగులీరవల్లిచే నామింకితోర్వేలుపుల్।
బ్రమ్మందంగొందలమొందిపిన్దైరవరుల్ రాణింపఁగాసంతసం।
బందంజేయఁగఁజాలిమజ్జగముఁజెన్నారన్నెఱాపాడిమే।
ల్జెందింపంగవలంతియాలమురింజేఁదాల్చుపెన్వేలుపా॥ 237

క॥ అలపిన్ననాఁడెసోఁకున్। నెలఁతుకఁబొరిగొన్నకవుడునెఱబ్రేమి
న్నా। ఎలపొన్నగున్నబ్రేతల। వలువలనిడికన్నడించివలచినయ
న్నా॥ 238

మత్తకోకిల॥ పాలసంద్రపునెప్పరీజిగిపైఁడిపుట్టపుఁజొప్పరీ। బ్రాలు
బాములతకర్కరీయనిగంటుఁజూపినయుకర్కరీ। యాలదూడలకా

పరిబడువైనగుబ్బలిమోపరి। యేలఁగాఁగలలావరి వడినేచుకో
రేఁలయీవరి॥ 239

గద్య॥ ఇదిశ్రీనీలకంఠేశ్వరాభిధపరమేశ్వరవర ప్రసాదసంభూత సకలకలాకుశలకులాలకులపారావారకళానిధిమండల మండనాయమానోర్వీమండలాఖండ సత్కీర్తివిభవమండిత గుండయశ్రేష్ఠినామార్యకులసంజాత శ్రీమద్వైష్ణవసిద్ధాంతోద్ధారకాద్దంకి తిరుమలతాతాచార్యవర్యశిష్యప్రశిష్యవట్టివేళ్ళగోత్రోద్భవ అయ్యనకోటతిరుమల శ్రేష్ఠితనూభవ ఆంగ్లేయభైషజ్యకర్మచాతురీధౌరేయసరస కవితానికాయవిద్వజ్జనవిధేయపార్థసారథి శ్రేష్ఠినామధేయప్రణీతంబైన శుద్ధాంధ్రనిర్వచనకావ్యంబును సత్యవిజయనామాంకితంబును నగుహరిశ్చంద్రోపాఖ్యానంబునందు ద్వితీయాశ్వాసము॥

శ్రీ

—*తృతీయాశ్వాసము*—

క॥ సిరులీనెడు క్రేఁగంటన। గరమరయుచు జన్నిగట్టుక కులకోరిన్।
బరిమార్చి సంతుఁగనను। స్థిరవేఁకటిఁగాచి గొంటిఁ దనిపినవే
ల్పా॥ 1

క॥ వినువాఁకయలలరవల్లికిఁ। బసువడు క్రొన్నెలుఁగు నుడులపన్నిక వె
లయన్। విని చెమ్మకండు నికోడుకి। య్యానువున నాగొంటి చూలికవ్వ
లికతయున్॥ 2

గీ॥ మఱు నాఁడు వడుగు గమితన। కుఱఁగటఁ దొలినుడులఁ జెప్పుకొను
చును రానె। త్రైలఁగున నేనిన్ దొరద। బ్బిఱఁ జేయఁగదఱె సెగాధి
పట్టియయోధ్యన్॥ 3

సీ॥ కలువసూడుగలంగఁ జిలువఱేఁడుదలంగఁ దాఁకుకోటలకగడ్తలను
నలరి। తావినింపున ప్రమాలు తీవిపెంపునఁ ద్రాలు నలరుఁదోఁటలకుఁ
జేటలకు మెచ్చి। బలిమిదాఁపురమైన కలిమికాఁపురమైన మొనల
కు వీటి విప్పనకుఁ బొగడి। మిన్ను ప్రోల్మ్రాగిఁ జేరు మాఱు న్నడాల్నగి
గేరు నలవరి నవరులకరిడిఁ జెంది। చట్టుబురుజుల పైనిదంచనలఁ
జూచి। సన్నమన్నెల దేరీజచాలుఁ గాంచి। వెడఁదసజ్జారములను
మందడులనరసి। దొరనుడాయంగఁ బెనుకలోవరులఁ గడచి॥ 4

సీ॥ సూడిదలను దెచ్చి చూడ ముందరఁ బెట్టి కైమోడ్పు చేనరి గాపులుం
డ్ర। కైకానుకలతోడ్డఁ గదిసి కొల్పున ఱేలు నడికట్టు ననొకంత యొడ

మెలంగ । చొచ్చికొల్చుదునీంద్రుఁజూపియాయావిలా తులమన్నె
లనుచుమంతురులువలుక । అదనానొకాదొకోయనుచుహజారంబు
నొద్దఁగొందఱువజీర్లొదిగియుండ । చమరుడెబ్బదిరెండుకర్జంపు
వారు । గొలువఁగట్టికలెచ్చరికలనుదెలుప । గాధికొమరునిరాకఁ
జక్కటిగవేచి । యొగిహరిశ్చంద్రుఁడోలగంబుండనంత॥ 5

క॥ జడదారివచ్చుటాలోఁ । బొడగనియడఁకువయుబత్తిపొనరఁగఁదా
ము । న్నడినేగిమ్రొక్కులిడివే । ల్పుడుగావించుటయుగాధిబొట్టి
యవేడ్కన్ ॥ 6

క॥ రా వేల్పవేల్పమేలగుఁ । గావుతఁగొదలేనియసముఁగల్మియుఁగలు
గున్ । గావుతఁగోరికలలరుం । గావుతనని గెల్పుగల్గుఁగావుతనీ
కున్ ॥ 7

మ॥ అనిదీవించివజీరనీపలుకు మెప్పామాడిక్కరాకల్మిగొ ।
బ్బునవాకీయొడనొప్పగించియిఁకనీప్రోల్వాసియుండెమనేన్ ।
మనఁగన్ నిల్వకపట్టినాలిఁగొనిపొమ్మాయన్న ఈఁడప్డుకొ ।
ల్వునగ్రాల్మన్నెలమంతులన్ గనిమదిన్ బొల్పొప్పఁదానిట్లనున్ ॥ 8

చ॥ వినుఁడువజీరులార నెఱపెద్దలార మునీంద్రులార వే ।
డ్కనుమును వేటకైయరుగఁగానట నేల్బడి నెల్లఁ దేగనై ।
మొనయఁగరంబుఁబలుక్కబడినిజ్జడదారికిదారవోసి యొ ।
ప్పనమొనరింతు నేఁడిదిగొపాడిఁగనుంగొనుఁడంచుఁదానటన్ ॥ 9

సీ॥ బండారమిదివచ్చుబడిలెక్కలివివాలు సాలులీయవికణజంబులి
వ్వి । ఇవ్విపాగాలివ్వియేనుంగులివితేరు లివిపల్లకీచాలులివ్వినగ
లు । మొన్నలివ్వి సెలలివ్విదొనలివ్విసతదీవి వజ్జీరులంపుపావడము
లివ్వి । వేల్పుటెంకులనేలవేల్పులకట్టుబళ్ళెటెఁగించు కడితంబులి

వ్వియనుచు। నన్నియునొప్పగించిముందరసిపీరు। వెరవరులు
దళవాయులుప్రెగడలంచు। నానిరాబారి మేటిరాతేని కెలుక। వ
జవియెల్లరఁగనుఁగొనిపలికెనిట్లు॥ 10

గీ॥ వీరిపనుపునబత్తిమైమీరలుంట। బుత్తిముత్తులరెంటికిఁబ్రోపుఁబ్రా
పు। వెరవరులుమీరలుంగనిసరవిగలదె। పోయివచ్చెదననవంతఁ
బొరలివారు॥ 11

గీ॥ క్రోలుబెబ్బులిబారికిఁగోదమలేళ్ళఁ। బంచువగమ్మునీనిరాబారిదొ
రను। నప్పగించెనెదొరకటాయనుఁగుఁదల్లి। యండబాసినపిల్లల
మగుదుమింక॥ 12

క॥ ఏలాయీజడదారికిఁ। బ్రోలేలెడుగొడవమున్న మొన్నటిదనుకీ
నేలందానేలఁడ్వెమది। మాలెనొతనకిప్పుడగులుమరులాకొముది
మిఁక॥ 13

గీ॥ కావివలువలాబూదిమొకకర-పాలా। జోగిపట్టిమొలాతంబొసా
బగుజడలా। పులికళాసంబొరుమరాకప్రోవొతబమొ। కాకతన
కేలరాచఱికంబుగొడవ॥ 14

చ॥ అనితమలోఁదలంచుకొనుచంగదనెలికఁగాంచియయ్యామా।
కనలెతబంబుగాగడనఁగాంచినయీరుసినోలగింపనె।
ట్లనువగునింతకింకఁదమయజ్జలప్రాపెడబాయుటెట్లుమా।
మ్మును వెను వెంటఁదోడుకొనిపొమ్మనతేఁడుగరంబునవ్వుచున్॥ 15

మ॥ తగవామీకిటువలకానేఁబుడుకుచందంబొప్పరాలచ్చిఁజా।
డఁగనొప్పించితినింకనాకిచటనుండన్రామిఁబోఁజెల్లుఁజ।
ల్లగమీరెప్పటియట్లమేల్బ్రదిమిగ్రాలన్నిల్వుఁడీజోగిమె।
ప్పుగమన్నించెడుబల్మికల్మితెవపెంపున్గల్గమీకెప్పుడున్॥ 16

గీ॥ అంతలోఱేఁడుప్రోల్బాయుననెడిసుద్ది। వాడవాడలవీడులనాడు
లందు। వాఁగుటయువించునందందువారుమూఁగి। కటకటంబడి
ఱేనిచక్కటిఁదలంచి॥ 17

చ॥ నడవడిగల్గువాఁడునుడినాణెముఁదప్పనివాఁడునాయమున్।
విడువనివాఁడుక్రొన్ననరువెల్లువయుల్లమువాఁడురూపునన్।
బెడఁగగువాఁడుఱేఁడహాహాబీదలపాలిటివాఁడునేఁడయో।
కడువడిఁగానకేగునఁటకన్గొనివచ్చెదమంచునాపజల్॥ 18

గీ॥ ఇసుకఁజల్లినరాలకయెందుఁగ్రిక్కి। ఱించుగుములైహరిశ్చంద్రు
గాంచమొనసి। మందిసందడిత్రోపుళ్ళముంచుమించి। కొందఱో
గిడాసిడెందంపుఁగొందలమున॥ 19

చ॥ అడుగులప్రాలిఱేఁడమమునక్కటికంబుననేఁటిదాఁకనే।
గొడవలుఁజెందనీకతమకూరిమిబిడ్డలచందమొప్పఁబ్రే।
ముడిఁగనిపెంచిప్రోచితిరిపోయెదరేమముడించినేఁడయో।
పడుకులఁదొట్టికానలకుబాపురెమాతెఱఁగేమనందగున్॥ 20

క॥ అనుడుహరిశ్చంద్రుఁడుతగు। ననువులనూరార్చివారిననిచినిరా
బా। రినిగదిసితనదుకొమతో। డనుకొమరునితోడప్రమొక్కిడన్గ
డుఁగనుకన్॥ 21

మ॥ భళిరామన్నెఱికంబునెల్లవిడికువ్యాడంబుమైనందుపా।
న్ములుగైసేఁతనెపంబునన్గొనివడిన్బోఁజూచితేయంచుఁజె।
ట్టలవానిన్గొనికట్టుఁబుట్టములతోడన్బంపఱేఁడేగుచో।
నెలవావచ్చెదనంచుమన్నెలకటన్జెప్పన్వెతన్వారలున్॥ 22

గీ॥ కడిఁదిరాప్రోవుఁగడవఁగానడచివాఁగు। దొనలఁబూనియొల్లెగు
దోయనినసవ్వి। కడిఁదిరాప్రోవుఁగడవఁగానడచివాఁగు। దొనలఁ
బూనిజెకదపాడితనకటంచు॥ 23

గీ॥ వెరవుపలుకులదొరవారివీడుకొంచుఁ। దలపొలంబంటిచనెడురా
వలఁతిఁగాంచి। పనుకుచునుగంటుఁబోఁగొట్టుకొనినవానిఁ। పగిదిఁ
గత్తఱమునగాధిపట్టియపుడు॥ 24

సీ॥ పులికళాసపువల్వ మొలనూడిడిగజాఱఁ జెమటనైనైబూదిచెమ్మ
గిల్ల। తఱులపైఁదెలిజన్నిదములుచిందులుద్రొక్కఁ జేయూసిలా
తాపుఁజివ్వచిక్కఁ। జంకిటఁగైపాలసారెకుట్టులూఁగ యోగ
వాగలనజ్జలొత్తిగిల్లఁ। గేలజారీనీఖ్యగ్రేఁటునఁదొనుకాడ వీడికెం
జెడలుజీరాడనేల। నోటఁబ్రామినుక్కతుదిమేటిమాటమఱచి। పరు
గిడుచునాహరిశ్చంద్రుఁడరుగుత్రోవ। కడ్డపడియోబిగాదినాకల్ల
నాఁడు। జన్మమునకిడ్డసొమ్మికచనఁగఁజనునె॥ 25

గీ॥ ఏనొకప్పుడుమఱచిననెఱుకపఱచి। సొత్తునీవలెఁగాకిట్టుచొరవచే
సి। యొరులముల్లెలముంచుటపరువెనీకు। నంచులోఁబొఱువానిద
య్యాదితలంప॥ 26

గీ॥ పాలకడలిఁజిచ్చువొడమినపగిదినీవు। దచ్చికడలనుగిరితిపెచ్చు
గాంచి। పొనరుతొవనూడుకొలమునఁబుట్టితిపుడు। పాడిఁగూల్ప
గఁగడునగుబాటువొడమ॥ 27

క॥ వినవాపొఱునిసొత్తుఁ। గొనఁజూచుటత్రాఁచుచెల్మిఁగోరుటెఱం
గౌ। ననఁగగిలుబాడనదిసం। పుననునునీకొలముమొదలుముట్టవి
సంబై॥ 28

చ॥ అనువుపలంతియేలుబడినంతయునిచ్చితినంతఁబోకకో।
రినమెయిసొమ్ములుఁదగవురెకొ్కనఁబెట్టితినింకమీఱెఱుం।
గనితెఱఁగొప్పనెయ్యొడమెఁగైకొనఁగల్గితినింతలోననైఁ।
దనరెడికట్టుఁబుట్టములుదక్కమఱేమియులేదునాకడన్॥ 29

మ॥ మును నేనింతకు నాఁడు జన్నమునకై పోలంగ నీకొన్న సొ।
మ్మునరన్ మీకిపుడిడ్డ రాపదవిలో నొప్పించితిన్ గాదె ప్రో।
దిని నన్నింకయు జన్నపున్నెలగ వేఁడెన్మన్న నెంచుండితే।
త్తునిరా బారివలంతి మమ్మునికఁ దోడ్తోఁ గూర్మి వీడ్కొల్పుఁడీ॥ 30

ఉ॥ నా పుడుఁగాలుఁ ద్రొక్కువడు నాగువు బాసున జోగిరేఁగియా।
రా వెనుదీయకీవు తొలి నచ్చిన సొమ్మెగవేయు పూనికఁగా।
దే వెరవెంచి నేఁడిడిన యేల్బడి నయ్యది సైతమిచ్చితం।
చావటిలంగ బేరజములాడఁ దొడంగితివంతకంతకున్॥ 31

ఉ॥ ఇంతను వేల్మికై పసిఁడి నీకొన లేదని యొక్కమాటయొ।
క్కింత బయల్పడన్ దెలుప నేగనె నాకిటవాదులాడఁగాఁ।
బంతమె యిప్పుడేని వెడపలుకులనోసరి పైకమిత్తునం।
చెంతయుఁదోల్తఁ బల్కనని యేర్పడఁ జెప్పుము పోదు నావుడున్ 32

చ॥ పలికిన పలుకుఁ దప్పమనె బ్రాఁతిగఁ గల్గిన పాడిచందమున్।
దెలిపితిఁగాక యింతటికిఁ దేఁకువ న్యాయమటంచు మీమదిన్।
దలఁపిడి నాఁటిరో నడుగఁ దప్పక ముప్పది నాళ్ళలోనని।
చ్చలముగఁ బ్రొద్దును న్నెలయు సాకిరులైకననప్పగించెదన్॥ 33

గీ॥ గడువు వాయక తలను దాకట్టుఁ బెట్టి। నైన సొమ్మిత్తునటులనీనైతి నే
ని। చేవలంతిగ నేను నా చెలియు మీకుఁ। దక్కితిమి విల్వఁగనుఁ డేల
పెక్కులనుడు॥ 34

మ॥ గడువీవాడిన యట్లయిచ్చితిని పైకంబందనీ వెంటనె।
క్కడనా కాఁదిరుగంగనింక వినుమా నైకోలు హిరాణింపనా।
నడుగండొక్కని వెంటఁ బుత్తునని క్రేవన్ గ్రాలు నక్షత్రకున్।
దుడుకున్ బల్కరిఁ బిల్చి ముందరవడి పద్దున్ దెల్పి తా వెండియున్॥35

క॥ ఎవఁడిఁకనొక నెలగలదోడ। యఁడుతప్పక పైకమిచ్చె నాసరెయా
పైఁ। దడవొనరించి నతననుడి। బడిఁదనుఁదనపడఁతిపిలి చిపడయు
ముపసిఁడిన్॥ 36

చ॥ అనిమఱియేకతంబె నయనావడుగున్ దరిజాయఁజీరిపి।
నినిగనుఁగొంటె నీవిపుడు నెయ్యమిసై వెను వెంటనంటిదం।
దనఁబచరించి తాఁబలుకుఁదప్ప తెలంగొనగూర్చిరమ్ముపో।
మ్మని సెలవిచ్చియవ్వడువు నామనె దారికిఁజూపి ప్రేముడిన్॥ 37

క॥ వీఁడెపుడుఁద్రోవనడచిన। వాఁడింతకుఁగాఁడు వెంటఁబని పెదనీ
వె। వ్వాఁడికినాఁకలిదప్పుల। పోఁడిమిగు రైజేఁగిమన చిపుచ్చెదో
పీనిన్॥ 38

క॥ అనిమఱియు నెంతొజాలిన్। గనిన తెలంగపుడుదోఁవఁగానటఁ జే
నిన్। గనుఁగొని యితమెచ్చేఁగించెడి। యనువున నెనరుట్టిపడఁగన
నెనీకరణిన్॥ 39

ఉ॥ ఈవిటువట్టివంతవడ నేలవటారముఁబాయ నేలయ।
వ్వవగఁదెచ్చి పెట్టికొన నేల వెలార్పఁగ నేలఁ బ్రోలయో।
వ్రావిలుకాని చేయుదిరిబొమ్మలఁగొమ్మలనాకొమారైలన్।
వావిరిఁద్రోయకీవు చెయివట్టిననీకిటఁగ ల్గినింప నే॥ 40

మ॥ సరెనీకిచ్చ యొకప్డు వారిపయిపాసిన్ లేనిచోఁబోని ప్రో।
ల్పిరులేలా తెగబెట్టెదింతటికిఁగాసిల్లంగనా కేలమా।
టరహిన్ మన్నెమునిత్తునంటినని తేటన్ జెప్పుమున్నట్లురా।
చరికంబందఁగనిప్పుడిత్తుననవోజన్ జేఁడుదానవ్వుచున్॥ 41

చ॥ దొరతనకూడినన్ బదవిద్రుమంగినఁగాననికానలంటెన్నన్।
వరఁకులుపైపయిన్ బెరవిఁవాలిననం జెలితోడువాసినన్।

బరువదిగూలినన్ గొమరుఁబట్టిఁదొలంగిననింతకీమొదల్।
దొరలఁగనున్న నాయసముదూలినదబ్బఱలాడ నెన్నఁడేన్॥ 42

క॥ నాపుడుగాధికొమారుం। డావిను కెంపున్ గొలంపుటరుసుదిటం
పున్। డావలముఁగూర్చియెంతేఁ। డావెఱఁగందుచును బ్రతినద
ప్పెడినొకో॥ 43

ఉ॥ బాపురెయంచుముక్కుపయిఁబాయక వ్రేలిడియూరమేనుచా।
దాపుగనెల్లరాదొరలఁదప్పక కాంచితిముజ్జగాననెం।
దీపదిలంపుఁబట్టుఁగలయేలికఁగన్గొననైనవీనిఁబె।
ట్లేఁపులబెట్టి కానినిజమేర్పడనారయరాదటంచుఁదాన్॥ 44

గీ॥ వెసహరిశ్చంద్రువీడ్కొల్పివీడుసొచ్చి। సరవినెఱపాడిదొరతనంబ
రయనచట వెరవరులనిల్పిప్రోలుఁదావెడలితనదు। పట్టునెకొల్ప
షేనివెంబడిమొఱంగి॥ 45

సీ॥ బిట్టుండగాయవేవెల్గుఁగట్టడజేసి వడగొట్టగాడ్పు దేవరనుబంపి।
యడవినేర్చఁగఁగిత్తియొడయనినెసవెట్టి రక్కసీంద్రునుగంటఁజి
క్కగదిమి।చొరరానిదట్టమావిరివికొనలఁదీర్చి గండుమెకాలందు
గ్రాలనెఱపి। తఱచునయ్యాయ్యెడఁజఱులుండ వెరవెంచిమినుము
ట్టఁగలగట్లనిసుమడించి॥ మడుగుదొరవులఁద్రాగనీర్పుడిసెఁడేని। లే
కయెండించియూఁకటిలివనలంగ। మెసవఁగాఁగాయపండులవిస
మొనర్చి। యొన్నిగలవొ వెతల్ త్రోవనన్నివన్ని॥ 46

గీ॥ పలిమైనిట్టుదెసలెనయించితబిసి। గఱువావెన్నాడుటయుజేఁడుద
అలనీని। దండిదిటమొందికార్పట్టుఁదజెయఁజొచ్చి। పిఱుఁదఁజ
న్నుచంద్రుముచివంతమఱపఁదలఁచి॥ 47

సీ॥ కడిమిరావులుదండనడరనుంటిమి కానఁగడిమిరావులుదండనడ రఁగలిగె। నెత్తమ్ములదలిర్ప నేర్పియుంటిమి కాన నెత్తమ్ములఁదలిర్ప నేర్పుగలిగె। వేసులుగనుసన్న వెలయనుంటిమి కాన, వేఁగులుగను సన్న వెలయఁగలిగె। లేఁకలుదరిఁగ్రాలఫీఁకనుంటిమి కాన లేకలుద రిఁగ్రాలవీకగలిగెఁ॥ గంటెపైదలిమున్నెఱికంబుపదవిఁ। దోలఁ గివచ్చియునయ్యదిగలిగెమగుడ। ననుచు నేరుపుఁబలుకులననుఁగు ఁజెలియ। నడజడిదోలంగనడజడినుడిపిమఱియు॥ 48

సీ॥ తోడఁగులూరఁదోలంగివెడలివచ్చియు నింమఁదోడుగులుముగుడఁ గన్పడఁగనయ్యె। నెక్కుడుమావుల నెడసిరాఁగన్నియు నెక్కుడు మావులియ్యెడనుదోఁచె। పడగదారులనాఁడువాసియేతెంచియుఁ బడగదారుల నేఁడుప్రబలుటయ్యె। చిఱుతఁగానక పెద్దతఱికొక్క రునిఁగంటిమిందెన్నిచిఱుతలోయెన్నయ్యె। రాఁగలుగు మేలుకీళ్ళ వ్విపోఁగడంక। నోహటించినఁబోవునేమో నెలంత। యనుచునద నునకగు నేర్పుటరువులెఱిఁగి। పలుకుచటఁద్రోవబడలికఁదోలఁచి ముందు॥ 49

క॥ వేఁగుచునడవిన్ వేసఁగిఁ। గ్రాఁగుచుబిట్టెండసెగలఁగార్పొదల దరిన్। లోఁగుచువీఁగుచునేగుచు। మ్రాఁగుచుసాగుచుఁగరంబు మ్రాలుచునెమటన్॥ 50

క॥ మ్రోఁగుచునారసెడివెదురుల। నాఁగుచునడజడినిఁగాల్వలగు మైచెమటన్। దోఁగుచుఁదొట్టినవెతలన్। దూఁగుచు వెనుజిక్కు ననుఁగుఁదోయ్యలిఁగనుచున్॥ 51

సీ॥ కొడుకునాచేఁదెమ్ముపడుకులీచేరమ్మునడుకాన బడలి శేనాతిమిన్న చఱియలియ్యెడఁగొండనెఱియలయ్యెడసందడఱియబిట్టలసితేత

లిరుఁబోణి। సలుగులియ్యవి జంకకలుగులయ్యె వికోంకకలుగుల
మొందితేయనుఁగుఁజెలియ। కలుగుచాలెంచుమనుబలుగుఱాలించు
ననలుగుడందితెత్రోవనడచిమగువ। యనుచుఁగ్రైదండనొసఁగుచు
నంతకంత। కువిదబాములఁగని సైఁపకుబికిపొంగి। పొరలిపలుమా
ఱువిడివెల్లి విరిసితెరలు। తెరలుగుచువచ్చు నగపునఁదెఱవఁ
గాంచి॥ 52

సీ॥ చలువరాఱా నేలఁజనఁదలంగెడినీకుగరువుగట్టుల మెట్టియరుగవల
సె। తలిరుఁబూసెజ్జమైగలఁగఁగూరుకు నీకు నెండఁబండల పైఁబ
రుండవలసె। చిలుకపలుకులకింతతలఁకియులెక్కడు నీకుఁబులుల
రొప్పులను బాటిలఁగవలసె। ననదీఁగెమైగంమననివీఁగిచను నీకుబ
లుకాఱుపొదలగా మెలఁగవలసె। యెండకన్నును వానకన్నెఱుఁగ
నట్టి। నీకునియ్యెర్చు నెరగలినిగుడుసెగల। వ్రంతలందఁగవలసెఁ
గావాలుఁగంటి। కటకటాయేమితొలిజన్నిగట్టువ్రాఁత॥ 53

సీ॥ ఊడుకాఱనట్టియీపడఁకులోయలునీకునలరుటోవరులయ్యెనానె
లంత। గాండ్రించుపులులుసింగంబులియ్యవి నీకువరవుడులయ్యెనే
వాలుఁగంటి। తినవిసంబైనయీగెనుసుదుంపలు నీకు నెఱియోగి
రంబయ్యెనే వెలంది। అడుగంటువాఁగులయడుసునీరిది నీకుఁబాన
కంబయ్యెనేపడఁతిమిన్న॥ కనలుకార్చిచ్చునసికప్పుకప్పుబూది। కల
పమయ్యెనె నీకుఁగ్రాల్గంటి నేఁడు। నిన్నుఁగన్గొనుకొలఁదికి నెగులఁ
బొగిలి। యొరియుచున్నది మదితగవెద్దియనుడు॥ 54

గీ॥ అన్నియెఱిఁగియుమీరిటులలయనేల। వసములే మేలుకీళ్ళవ్వివచ్చి
బోవు। కొన్నినాళ్ళెండు వెన్నెలకొన్నినాళ్ళు। చీఁకటిగదా సతం
బయి చెలఁగుటెద్ది॥ 55

గీ॥ కలిమికుబ్బక లేమికిఁ గలఁకపడక। యెలమిఁ బొంగక యిడుములఁ దలఁగ కెప్డు। డొక్కపోలికమైఁ దఱి నొనరఁబుచ్చు। తెఱుకగలవారి చందమ్మెయొసఁగుఁగాదె॥ 56

మ॥ కలనాఁ డెల్లరలర్చి దీమసమెదన్ గాన్పింపఁగా నేర్తురా।
వలసీద్రంబునఁ దాల్మినోడుదురు చేవన్ మీఱి విన్నాణులో।
యలఁతన్ బొందకొ లందికిన్ నిలుతురొ య్యన్ గాన వేల్పిట్లు చి।
క్కులఁ గారించెడు నొండుగా మమనయుక్తున్ డెక్కుడా నారయన్ 57

క॥ అనిపలు వితములనిత్తములఁ। దనబడలిక దోఁపనీని తగవున నవలా పెనిమిటి కెఱిఁగించుచు మును। జనిచని యోలాకు హెచ్చసరవిన్ గానన్॥ 58

సీ॥ ఎడనెడ నిలచి చొప్పడర సొత్తిన వాలుతుఱుము రెప్పలఁ దొట్టియఱుత వ్రాల। ముండ్లీఁగి పాదరింద్లమునుకొని యేగు చోఁ దొడగఱులను సేలలూడిసికొనఁగ। బిట్టెండ తాఁకు మైఁ బెటిలు మైదీవియఁ జినుపఫూసల మాడ్కిఁ జెమటలూడియ। తన పెన్మిటి యలంతఁ గనిసుందఁ గానొడుకన్నీటి సెలలు చన్నట్లుజాఱ॥ కాళ్ళు దడబడ నిట్టూర్పు గడలుకొనఁగ। మోము వసివాళ్ళు వాఱఁగ వెఱ్ఱివిభ్రమల। కొడుకు సందిటనిడుకొని నడవలేక। నడచి చను చంద్రమతిఁ గాంచి వడుగఁ డప్పుడు॥ 59

గీ॥ ఇదిగదా వీరి నలయింపనదనటంచు। విన్నఁదనమున లేని మైవెతఁగలంగి। సోలి మ్రాలుచు నందందఁ సూలిదీలి। దారి నడచుచుఁ గల్లప్లిత్రాసుఁదవిలి॥ 60

క॥ పడికొంత తటికిఁ దేటిన। వడువునఁ గాన్పించి రాచవలఁతి మొగంబున్। బొడగని తేఁడా యుసుఱులు। గడువడిఁ జనను న్న వేమిగా నున్నదొకో॥ 61

క॥ బిట్టలజడిఁదోరితినిఁక। గట్టిగమాటాడనోపఁగటకటనన్నీ। నట్టడివి
పాలుగన్నని। కట్టడిఁదొలిజన్నిగట్టుగావించెనొకో॥ 62

క॥ జడలికపెంపునముందొక। యడుగేనియునడవనోప నక్కటికము
నీ। కొడమనొకమ్రాఁకునీడకు। వడిఁజేరి విదూపఁబాపువైపిటఁ
గనుఁడీ॥ 63

గీ॥ అనుచుబూమియనీరెలుంగునమలింత। చంద్రమతికినిమతిహరిశ్చం
ద్రునకును। వగపురెట్టింపనిట్టూర్పునిగుడఁదనము। తల్లిదండ్రులపై
సారెతలఁపునిలిపి॥ 64

క॥ ఓయొజ్జగాధిసూలీ। మీయజ్జలఁగాంచుపదవిమేకొను నెయిఁకన్।
హోయనుఁగుఁదల్లినిన్నెడ। బాయంగానైతినడవిపాలైతెఁగదే॥ 65

క॥ అనిపలువగలబవంతం। బునఁదడుపున్ దారిదాటిమునుకుటతేఁ
డున్। గనితలఁకియకటకొడిమెలు। పనుపడనీపాలుకొలకుఁబా
లౌదునొకో॥ 66

సీ॥ ఉసులులూటాడంగమిసుమింతుఁడైయున్నవాఁడుత్రోవయలంత
వలనవడుగు। నోరాఱుకొనివచ్చెనీరేయెడనుగానదొరువులవాఁ
గులదొనలసెలల। ప్రొద్దునుగ్రుంకెడిఁబులులుగండు మెకాలువిడి
తమనెప్పులవెడలుటయ్యె। నడుకానయుందెందుఁగడిఁదిగుట్టలెకా
నికారుగూడెంబేనిగానరాదు॥ అక్కటాయానిరాబారియరయ
కురక। వెంటనీమొణకరినేలయంటగట్టె। నేమిమూడుటకున్నదో
యింకముందు। ననుచుప్రాన్పుడియుండఁబ్రోయాలుగాంచి॥ 67

మ॥ పనిగాదీవగమీరలుంటకనుఁడాపట్టందియొక్కింతప।
చ్చనిలేఁబచ్చికయునిక్కగాన్పడెడివెంచంబుఢునందొండున్గ।
కుక్కనమీరచ్చటికేగియందుఁబయికొంగున్ముంచిసీరింతతె।
చ్చినసిప్పావనిసేదదేర్పననువాఁజేడ్పాటగున్గానిచోన్॥ 68

గీ॥ కొడుకుఁగా చుటటుండనివ్వఁడుగుకుట్టుఁ। గాచు టెంతయు నెక్కు-
డు కానమనల। నరసివచ్చినకతమున నదియుఁగాక। పాలుఁడును
నెవ్వరిట లేని వాఁడుమఱియు॥ 69

చ॥ అనుడు వెలందియేనుమడుగారసినీరి దె తెత్తువీనినం।
దనుకనలంతఁ దేర్పఁదగుతన్నువితంబులఁదన్నుమంచుఁదాఁ।
జనుటయునింతియవ్వఁడుగుఁజక్కు నెలర్పుచు గాలిదోలఁగాఁ।
చనమువయింటవీచికనుఁదమ్ములఁగా ఱెడునీరుఁబాపుచుఞ్॥ 70

గీ॥ అన్నతలఁగకంచు నడుగులొత్తుచుదండ। నాఁకలికిఁగరంబునంగలా
ర్చి। పైఁటనిముకునసుఁగుఁబట్టినినోదార్చి। కొనుచునుండగాధి
కొమరుఁడపుడు॥ 71

మ॥ చలముఞ్ బైకొని పెచ్చు రేఁగిదొరకర్జంబొచ్చె మొుదింపలోఁ।
దలఁపుఞ్ బేరిమిసోఁకు జోదొకనిఁ జెంతఞ్ దోఁచరావించియో।
సొలదిండీకనుఁగొంటెనీరిపుడు తేఁబోనున్నయా తేనిఁజి।
క్కు-లఁగుందఞ్ బురికొల్పి వానిదిటముఞ్ గూల్పం దెఱంగెంచుమా ॥72

క॥ ఈమాపటిదనుకీమొడఁ। బ్రేముడిమాటలనొకవళ్లిబింకంబుననో। యే
మఱపి వానినవ్వల। నామత్తిఞ్ గంటెయది గొయ్దానిపయిఞ్॥73

మ॥ జగమేపారఁదలంకఁ జేయఁగలమైనత్తొందికారించు టే।
తగులంబొందినరక్కసుండొకఁడు వేతాళుండు నామీఱిబ।
ల్పొగరుఞ్ జేకొనియున్నవాఁడ చటికిఞ్ బోఁబంచినఞ్ తేనిలే।
మెగముఞ్ గ్రోల్పులిమ్రింగుచందమునఁదామ్రింగంగనుంకించెడుఞ్॥ 74

గీ॥ అప్పుడుగ దాహరిశ్చంద్రు నరిదియుఱిది। పట్టుదిట్టంబుఁగడు నెట్ట
పంటయగును। వెడలుమనవాఁడుజడదారివీడుకొంచుఁ। బంచబం
గాళ్లమై వేడబమునఁబొనరి॥ 75

మత్తకోకిల॥ బ్రాఁతిమైనను కావివల్వలఁ బన్ని కెంజడలాడఁగా। బూతి
పూఁతయు జింకతోలుక బొందళమ్ము నగ్రాలఁగా। నూఁతలాత
ముయోగవాగలు నొద్దబోకఱణ మొప్పఁగా। జేతమేల్ రుమరా
కలొప్పెడు చేరుఁద్రిప్పుచు నొకఱచోన్॥ 76

మ॥ పరపౌజింకకళాసమున్ బఱచియా పైనొలిఁగూర్చుండిక।
న్నరమోడ్చు న్నెటిమోనమున్ గొలిపిడాయన్ రాఁడెయేఁడంచుఁదా
సరవిన్ వార్చియటుండ నంతదొరవెంచంబుల్ సెలల్ సారువుల్।
దొరువుల్ గన్గొని నీరొకింతయుటనెందున్ లేమి ముందేగుచోన్॥ 77

మ॥ కనియయ్యుకిఱవునికుఱవంపురుసిగాఁగ్రాలన్ వెసన్ డాసిబ।
త్తినిగై మోడ్పులొనర్చి యోతబిసియెంతే నేఁడు వేంద్రంపుటెం।
డను గానన్ బడిబిట్టుఁదూలితిమి వెంటంబ్రేముడిన్ మమ్ముమీ।
నెనరుంజూడిఱఁగనుంగొనుండనవుడున్ నేర్పొప్ప నాసోఁకుడున్ 78

చ॥ ఒనరఁగజోగపున్నిదురనుండియుఁదానపుడష్టై తెల్వి మే।
లఱనువగఁగన్నువిచ్చి దొరఁగన్గొనిదీ వెనలిచ్చుపోలికన్।
గొణఁగుచు యేఁడనీదు తెఱఁగున్ మదిచూడఱనిగంటినెంతొ జా।
లిని నెనయించు నీకలిమిలేములనెంచఁగనంతకంతకున్॥ 79

క॥ ఈవు హరిశ్చంద్రుండను। రావలఁతివయోధ్యయేలు రాజవు మతి
యా। దావరిత్రిశంకుకొమరుఁడ। వీవొకనికఱంపుఁబ్రతినయే
పునఁగడఁకన్॥ 80

ఉ॥ ఈవిగఁబ్రోలు నేలుబడి నెల్లనొడంబడి గాధిపట్టికిన్।
బ్రోవుగనిచ్చి ముద్దనకుఁబోలఁగజన్నముపొంటె నీకొనం।
గావహినాడి నట్టినుడికట్టడి నప్పుపసిండి నప్పుడీ।
గాఢడి లేమిఁబై తరువు కానిని బంచిన నీవుఁ జానయున్॥ 81

ఉ॥ ఏసరకెందు నేరవడినిచ్చెదనంచుగడింపనోసరం।
గాసముకట్టిరాఁదరువుఁగాఁడిటమూపటిలంగవానికై।
వేసరినీరురోయనడవింబడివచ్చినవాఁడవంచురా।
కాసియెఱుంగఁబల్కిదొరగ్రచ్చఱనచ్చెరువందిపెచ్చుగన్॥ 82

శా॥ మీరున్ గాననిపోవడుల్ గలవె నెమ్మిన్ వేల్పుమ్యామునీ।
గోరంపున్ నడుకానమిమ్మునిటమాకున్ జూపె వేఁబ్రోవుఁడీ।
దారిన్ దూపి లెఁబాఱుఁడింతకొకచందంబైనదూఱానుమీ।
జారీనీరొకయింతయిండుదగబుచ్చన్ ద్రావఁగా నేగుదున్॥ 83

క॥ నీ రేయొడఁబొడగానమి। నీ రేయించుకకరంబునీ రేయు మెగాల్।
గారింపకుండనాదట। నీ రేనిటమమ్మునిల్వ నీ రేయనుడున్॥ 84

క॥ నిచ్చలునడవులఁబడియే। హెచ్చెంబులు లేనిమాకుఁబొందగు
నెసతం। బొచ్చెపుఁగ్రచ్చులనిచ్చల। నెచ్చినగేస్తులనుమిమ్మునీయెడఁ
జేర్పన్॥ 85

గీ॥ ఇంతనాఁడుతల్లి నేమిచూచితొకాని। పుట్టిబుద్ధియెఱిఁగిపొలఁతిజా
డఁ। గానఁగానఁగానఁగలదిచెప్పితిమికు। రాఁగఁ జెల్లదిందురా
వలంతి॥ 86

క॥ దారిన్ వడుగఁడుదప్పిన్। దొరుటలవినిజమెమూపఁదొలఁచఁగజా
రీ। నీరివిసాలు నెమఱియున్। వారువఁగావలయునిపుడువ్రాలె
డుఁబ్రొద్దున్॥ 87

మ॥ అకటా యొంజెలిదీఱనీకిపుడుసాయంబొందు నేఁ జేయలే।
మికినెంతేమదిఁబల్లటింతునయినన్ మేలొండెఱింగింతుద।
ప్పకయాప్రకటను జేనుపట్టుగడవన్ బ్రామత్త్రియొక్కొండుగం।
టికిగాన్పించెడినాకడన్ బడియవింటేయున్నదచ్చోటికిన్॥ 88

గీ॥ ప్రొద్దుమునుఁగకమును వేగఁబోయియాఁకొ। లంపువనునీరు ద్రావిక
లంపు వెడల। రేయినాశ్రమానికడనుండుఁడీయటంచు। మోసపుం
బాసవాఁదెల్పి మొఱఁగిచనియె॥ 89

క॥ పులుఁగులు నెలవుల జేరఁగఁ। జిలువలు గలుగులను దొలఁగి సెలయఁగ
సింగం। బులుఁబులులుఁ బడిఁదమతమ। కలఁకులు వెలు వెడలజగ
ముకన్నటవ్రాలెన్॥ 90

గీ॥ జగము విందయ్యె నొకవంగసంబు వాఁడు। నయ్యెఁ దాను హరిశ్చం
ద్రుఁ డడలుచుంటఁ। గనియు నోదార్ప కేప్రొద్దుగడచి చనియెఁ। గంటె
చుట్టలు దఱిదప్పఁ గంటగింత్రు॥ 91

గీ॥ అప్పుడప్పుడె కెంజాయ లడఁగ లేఁత। చీకువాఁగుప్పులంతంత చిలుక
రింపఁ। దొలుతఁ దాఁబడి వచ్చిన త్రోవ మరలి। కదలిచని హరిశ్చం
ద్రుఁడా కానన పుడు॥ 92

గీ॥ తెక్కవడి చూడఁ జుట్టంబు మొక్కవేల్పు। లేనియిక్కానదోరితి
నేనటంచుఁ। గుచ్చితములాడు మెణకరిగు స్తరించు। లేమఁగనియెం
మనీరింత లేమిఁ దెలిపి॥ 93

క॥ ముందొకపరువిటుపోఁబో। జెందొవకొలనొండు మఱ్ఱిచెట్టును గ
లదం। చిందనుకత బిసియొకరుఁడు। విందైయెఱిఁగించె నటకు వెడ
లుదమనుచున్॥ 94

సీ॥ మిట్టపల్లములు చూపట్టనీయక చిమ్మచీఁకటుల్ జగమెగ బ్రాఁకి క్రమ్మ।
చుక్కచాల్డాలింత మక్కఁ గ్రొక్కార్మొయిళ్ళు ప్పరం బెంతయుఁగ
ప్పుకొనఁగ। మిట్టాడు తెఱనోటి మెగపు రావసిద్ధిండ్ల బొబ్బరింతలు
బీత ప్రబ్బనుబ్బ। విచ్చలవిడి హెచ్చి వెడ్డు రేఁద్రిమ్మరి కొఱివితాల్పులె
యాప్పల ఱుముకొనఁగ। గుడ్లగూబలు గుండ్రలు గొలువఁదఱచు।

వఱడులందంబు బోఱియలన్నొఱలియఱవ। నపుడు బేడిదంబైనకాఱ
డవి యేఁడు। కన్నుగన్నును గానని కటికి యిరుల॥ 95

చ॥ వఱఁగని మూఁపుపైఁ జెఱుతవానిని సందిటఁ జక్కఁ జేర్చి లో। జడు
పుఁదొలంచి యుండఁ గొని చంద్రమతిన్ గయి దండఁ దార్చి చే। నడ
రుచ రాజి క్రొంబెడఁగులయ్యెడ దారి యొకింత సూపఁద। కిక్కిఱి జ
డదారి తొల్లి యొఱఁగించి నకందువ నందముం దరన్॥ 96

సీ॥ జుంజుఱులై దోఁచు జొంపంపుటూడలు విరియబోసిన తల వెండ్రు
కలన। రివట రెప్పలు నాకుల విగ్రిక్కిఱి యఁగ్రమ్ము కాఱు జీఁకట్లు మై
కఱియయనఁగ। గుబురు వెల్వడు మిఱుంగుఱుపులుంగులు కంటి
గుంటల విడుమిడుంగుఱులనంగ। తోఱటల విసమొల్కఁగొఱలుచి
ల్వల సెకల్ గ్రాఁచు నాల్కలు కొఱకచ్చులనఁగ। గూబలరొదాళ
ములు వెఱగొల్పులనఁగ। మింటికిని మంటికిని గెంటకంటి చూడ్కి।
కళుకుఁ బుట్టించు కొఱవిదయ్యంబు మాడ్కి। నడరు వేతాళు మఱ్ఱిఁ
దానరసి దఱిసి॥ 97

క॥ బలునీటిహత్తి గమిచి। ల్వల గుమి తా మేటితుటుము వలనగు తెఱఁగం।
టులపరి మొసళ్ళ కూటువ। గలడిగ్గియఁ గాంచి యేఁడు గట్టె మట
యటన్॥ 98

మ॥ దరిపై వారల డించి నూపదొలఁచన్ దానీటి నిన్ ద్రాపి యేఁ।
కరి తానున్ బడెఁ గ్రుంకి సందడుల నంగావించి నీరానిచె।
చ్ఛ్వైరనా మఱ్ఱియ క్రిందఁ జేర్పనవలా చేఁ బోఁపు పోనూడ్చి ఫూ।
రిరహీన్ మెత్తగఁ దార్చి యత్తడుపు దారిన్ జేర్పఁగా వ్రాఁడునున్॥ 99

క॥ నిమురసుగ మెఱుఁగ దనుటిపు। డదనయ్యోన్ దనకటంచు నారటపా

టున్। మదిఁగన్నపగిదిబూమెలు। చదువుచుఁగనుమోడ్చెఁదబిసి
చలమెనయింపన్॥ 100

గీ॥ ఆఁకటికిడస్సి వాపోవు ననుఁగుఁబట్టి। బుజ్జగించుచు నిద్దురవొమ్ముతం
డ్రి। వేఁగఁదినఁబండ్లనాపోవవేగనిత్తు। ననుచునటఁగూఱజోకొ
ట్టుచును వెలంది॥ 101

గీ॥ త్రోవయలఁతయుగొందయునొత్తుగువు వెనుప। వడుగునడుగులకడ
నేలఁబైఁటఁచెఱఁగుఁ। బఱచికను మోడ్చెఁదానాద మఱచికంటె।
కటికనేలయ దేడరాఁగరితమేడ॥ 102

మ॥ నననబోణిన్ జెలిముద్దియన్ గరితవిన్నాణెంపుసింగారిఁజ।
కఱనిక్రాల్గంటిఁగడానిబొమ్మనవలాకన్నాకుఁబ్రోయాలుజ।
వ్వనినిల్లాలిఁబడంతి ఈఁడఁపుడుక్రేవన్ గాంచియే నాఁడు నే।
వనటన్ గాననిదాని నేఁడిటుల నెవ్వంబుచ్చితే వేలుపా॥ 103

మ॥ అనివంతంగనియెట్టకేలకుఁజదిన్ హత్తించియాప్రకఱనెం।
మనుమిట్టాడు మెకాలహోవడులొగిన్ దోఁపింపకుండంగమే।
లఱనికైవాల్గొనిపూని హెచ్చరికమైఁగ్రాలంగనామట్టినుం।
డినవేతాళునిబంటొకండరిదిపాటిల్లన్ గనుంగొంచుఁదాన్।104

మ॥ తనచేదోడుగనెయ్యురంబిలిచియిద్దండన్ గనుంగొండుచి।
కఱనిమై కుఱననికుఱమానిసిని, మెకఱంబోనమైపీఁడుద।
కెఱనటంచ్చామునమట్టియూడల వెసన్ గిఁపెట్టుచున్ దూఁకిచ।
య్యనకొక్కైత్తునమ్రింగుపూన్కిఁబయిడాయన్ ఈఁడు దానంతలోన్
105

మ॥ అడిద్దంబున్ వడిఁద్రిప్పి వ్రేసి మెయిత్రయ్యన్ వానిఁబోకార్చి వెం।
బడినేతెంచినతఱసోఁకులనునొవ్వన్ జేయహారంతవా।

విడుచున్ జెచ్చెర బారిపీడి చనియో వేతాళ నేఁడింతనె।
వ్వాఁడో యొకఁడుండరు దెంచి మమ్మిటుల ద్రెవ్వన్ జేసెరా వేయనన్ 106

సీ॥ నెనడెల్లజుట్టివై వినపుట్టిపరిచేలు లటుతనొకెఱఁగొల్పగిఱికొ
నంగ। నిట్టఁదీఁటినమూసిపొట్ట ప్రేవుల తెట్టె జందెంబులై బొట్టఁ
గ్రంమకొనఁగ। కుడిచిగట్టని త్రేఁపఁ గ్రోలవెకఱసమైన కటికినె
త్రొడలిపైఁ గాల్వగట్టు। ఎఱచి నెమ్ములఁ బంటఁ గఱచఁ దీఁగెలుసాగు
నొచ్చిళ్ళ గాటి మైలొచ్చుఁ బఱప। మిన్నుమన్నునొఱయమం
పిల్లిపెఱిగి। నెఱసితుది రేయి మొయిలు నాఁగఁ జియఁదేరి। వేడిమం
టలు గ్రకఁ గ్రొవ్వాఁడికోర। లుదియఁదీడుచు వేతాళుఁ డెదుట
నిలిచె॥ 107

శా॥ ఏరా మానిసి యెట్టులీ యెడకు నీకే తేరఁ గాఁగలైనా।
పేరున్ జెప్పినమిత్తిమిత్తియుఁ బోరిన్ వెన్నుండునన్ బీతినా।
బారిన్ జిక్కక పాఱిపోదు రరయన్ వంటింటికుం దేటిచో।
ప్పారం దోఁచితివిందువిందు గొనమా కాబూతి వంచుండఁగన్।108

క॥ ఈరకఱసి యార్పులకిటఁ। గూరుకువిడి కొమయువడుగుఁ గొమరుఁ
డుబీతిన్। గూరు మరని పోఁకున్ దం। వ్వారన్ వడి నెట్టిముట్టనార్చు
చు వాఁడున్॥ 109

శా॥ కొండల్ వార్వలుకన్ గరంబుఁ బడుకుల్ గొంగొడువోవన్ వడిన్
మెండౌనలుఱనఁ బలఱరించి యుఱిదిన్ మేటిన్ని రా ఊనిపై।
బండల్ గుండ్లొఱగంగ న్నూకిపఱపన్ బాటింపక వ్వానిబల్।
కండెంపున్ గఖుబట్టఁ గేడెమున రాకన్నాకు సెండాడినన్॥ 110

మ॥ పోఁకాబిమ్మటఁ బ్రామిడిన్ బెఱిగి మైసోలంబునన్ హెచ్చి పె।
న్నాలికల్ చేకొని దాఁక గాఁ బెలుచ నామన్నీఁడు చేవాలునన్।

వీఁకన్ గానినడంచిరక్కసుని కేల్త్రీలంగబిట్టేయన।
తాఁకున్ దూఁకొనినొచ్చి చేదొఱఁగియున్ దయ్యంబు పెల్లుబ్బునన్॥ 111

మ॥ మలనొండున్ బెకలించి వ్రేయఁగమకింపన్ బోయియామాత్త్రికో।
ష్మలక్రీ నేలఁబరుండు వారిఁగని మైమై గాతి సేకూరెనాఁ।
కలిదీఱన్ వెసవీఁగి మెక్కిపిదపన్ గయ్యంబుఁ గావింతునం।
చలఁతిన్ జెట్టట డాయఁగా నెఱిఁగి తేడంతన్ జలంబూనుచున్॥ 112

శా॥ రారా మొక్కిడి కేగెదీవటులనోరా కాసినిన్నీ మెడన్।
దోరింతున్ వడినంచు మాత్తిఁ దోలఁగన్ దోడ్తోడ దౌదవ్వ గాఁ।
దోరంపున్ వడి నెట్టిపట్టియమునన్ భ్రమింపవాఁడంతమై।
బీరంబున్ జెడిప్రా లెఁగొండలచటన్ ప్రేఁకంబునన్ గ్రుంగఁగన్॥ 113

గీ॥ ఇటుల వేతాళుఁ బాలార్చి యేపుగన్న। యాహరిశ్చంద్రుఁ గూర్చియ
య్యారెదిటము। వాయఁడెందు ననని గాధిపట్టి యపుడు। పడమటి
వలంతి జడిగొట్టఁబంచుటయును॥ 114

క॥ మనతేఁడగు వేతాళున్। దనిమెనిఁకన్ వీఁడు మనల మాటార్చని
టన్। బొనరననిబూచులఘుకున। మినుప్రాఁకినవన మొయిళ్ళుమిం
టిన్ గప్పెన్॥ 115

గీ॥ మింటఁబఱచియుఁగడిమి వెన్నంటితమ్ముఁ। గడఁగిచక్కఁడునోయ
నియడలి కావు। కావుమని తేనివాచారగాములెల్ల। మొఱలిడెనో
యన్నవగనప్పుడుఱుములుఱిమె॥ 116

గీ॥ నేఁటిదనుకనుమనల మేల్నెఱపిమనిచి। నట్టి వేతాళుఁడోఱిగెగ్గ్రబా
పందనిరాక। నేరనుచు గాములెల్లకన్నీరువెట్టె। ననగఁ జొటచొట
రాలెనుజినుకులపుడు॥ 117

గీ॥ బ్రదిమిపైనింత యానసమీకొదవనిమ్ము। రాకచనుఁడు పిసాసులా
రాయటంచు। బీతుగొల్పఁడు పాసి జల్పించువాఁడి। వాలుమిఱుమి
ట్లు నామించు లోఁబఱఁగె॥ 118

సీ॥ చిమ్మచీకఁటిముమ్మరమ్మింత రెట్టింపఁ గ్రొమ్మొయిళ్ళు పుడుప్పరమ్ముఁ గ్ర
మ్మ। వేళ్ళతోఁ జెక్కిళ్ల వెల్లగిల్లఁగ రమ్ములుల్లఱుమ్మున గాడ్పు లొకటవీచఁ।
గడలపెన్నెంటఁ ద్రాగుడులవీనులుగడెల్ల వఱవఱంపిలు ద్రమోఁత
నుఱుములుఱుమ। నిట్టనిల్వునగల్లు నెఱసిబీఁటలువాఱి పొడవడం
గఁగదండఁబిడుగులుఱల॥ గడుసుఁబడటునఁ గడువడగండ్లురాలఁ।
దఱుచుమిఱుమిట్లు గొల్పు క్రొమ్మెఱుములడర। మొదటిమొలగోలు
జల్లింతముదిరి వాన। మించెఁగడవల నీర్గుఱ్ఱిస్సురించినటుల॥ 119

గీ॥ ఇటుల నెడ తెగకేఱులై యొందు నీరు। దొరలపాఱారు నజడిగొట్టఁ
దొప్పదోఁగి। తడిసి వలిగాలి గజగజ వడఁకు వడుగుఁ। బోదిగిటను జే
ర్చి రాఱేఁడు పొలఁతి గాంచి॥ 120

గీ॥ కట్టువలువదప్ప పట్టి మైగప్పఁగా। ఱెంటమింత లేదు కంటె చెలియ।
కలిమి కొలఁది లేమిగలుగునంచని పెద్ద। లాడుమాట దప్పు నాయొ
కింత॥ 121

క॥ అనికొమరునకుఁ జేర్చిన। తన చెలిఁ జంద్రమతిఁ దగవు దళుకొత్తు
వితం। బున నూరడించి నొగులున్। గన నీనిదిటంబు పెంపుఁ గనుఁగొ
నియుండన్॥ 122

గీ॥ అపుడు గాధికొమరుఁడా హరిశ్చంద్రుని। నిబ్బరంపుటెఱిది కబ్బు
రంబు। వడుచుఁదనము ప్రతినగడ తేరెడినొ లేదొ। కోయటంచు నె
డఁదనుజ్జగొనుచు॥ 123

చ॥ వరకులువంతలున్ వెతలువన్నెకొలందికినంతకంతకున్।
బరువడి హెచ్చి తాదిటవునన్ గడిదేరెడు గానియించుకేఁ।
వెరలఁడు విన్నవోఁడ కటదీకొని యేలవసిష్ఠుతోడ నాఁ।
డరయక వేఁదుఱై ప్రతినలాడితి వేలుపుఱేనికొల్వునన్॥ 124

గీ॥ కుడిచికూర్చుండ కేలేని గొడవ లేల। తెచ్చికొంటిని పెద్దలఁ దెగడి
కాని। కఱదలాడినదదియెట్లుగడచుపడుప। కనరువడనంచునను
వొకండరయుచుండె॥ 125

చ॥ కలువలువంతఁగూరెవలిగాడ్పులసోఁకులుమూరెఁజుట్టుఁబు।
ల్గులుచెలువారెఁగూడెములఁగోళ్ళయెలుంగులుమీఱెమెట్టద।
మ్ములవెతలాఱెరికఱగమిముర్వోడలంగఁగఁదాఱెఁదూర్పునన్।
డెలతెలవాఱెఁజీఁకటులుదీఱెజగంబుననంతకంతకున్॥ 126

సీ॥ దొరహరిశ్చంద్రునబ్బురముగానఁగవచ్చు తిగవేలుపులయిమ్ము తే
జనంగ। కనిచంద్రమతియీలువును మెచ్చిమలగొంగ చెలిపంపు
చెంద్రంపుఁజిప్పమనఁగ। తపసివసిష్ఠుపంతము గెల్చెనని వేల్పు గ
మిచాటనెత్తుజేగంటయనఁగ। గెలువనైతినటంచుఁదలఁచికౌశికుఁ
డల్గఁ గంటిజేవులుపేరుకరుడనంగ। నిరులతెవతుంటజకఱవయిం
టిపంట। తొంటినుడియంటచెందొవకంటిమంట। పంటపైరులదొ
రజంటమింటిగంట। వెంటఁగనుబట్టెఁదమ్మివాల్గంటిదంట॥ 127

గీ॥ మట్టినుండికదలిమిట్టులవట్టులఁ। గాళ్ళువీళ్ళునేళ్ళనూళ్ళనాళ్ళఁ। గ
నుచుఁజనుచువెతలఁగందుచుఁగుందుచు। దారిదారివారుదరులఁ
దరల॥ 128

క॥ ఎండగడుబలిసెనడుగులు। మండెన్ దొనలెండె నెండమావులునిం
డెన్। గొండలుదరికొనె మడువులు। వండువడ్డెన్ బ్రొద్దు నెత్తిపై
కెక్కె వెసన్॥ 129

క॥ అంతట గాధేయుఁడు దన। చెంతకు నింగలపు వేల్పుఁ జెచ్చెరఁ దబ
పున్। మంతనమున రాఁబనిచి మ। ఱుంతే నగ్గించి యతనికిట్లని పలి
కెన్॥ 130

ఉ॥ కొండలఁ బిండిపిండిగ రగులొత్తనఁ జేయఁగఁ జాలు దోటునై।
నిండుమగంటిమిన్ గడలి నింకెఱ నింక నొనర్పుదించువి।
ల్తుండగరంబు వాపనలతోలుక దాల్పరి కంటిమంటవై।
గండుడిగించి పేరొత్తనిన గద్దఱికాఁడవు నీవలంతివే॥ 131

గీ॥ కంటెయా కాఱుకొనను గదలిచనెడు। దొరహరిశ్చంద్రుఁ గార్గ్గ
దరికొనంగ। డాసిబింకంబుఁ బంకింపఁ జేసినాడు। ప్రతిననిలుపు
ము నావుడు వల్లెయనుచు॥ 132

కం॥ వడగాడ్పుఁ దోడునైకొని। విడివడి కాఱడవి నేర్పు వెరవదియొడఁ
దన్। గడలుకొనఁగప్పుత్రోవరి। వడినరిగెన్ గాడుగ్రల్లవడి కడు
రగిలెన్॥ 133

సీ॥ చిటచిటమిడుఁగుఱుల్ చెదరఁగా రాకులు రగులఁ బ్రాఁకులు మింబ
రంబుగొనఁగఁ। బటపట వెదురులొకటమండ జొంపముల్ బొగ
సినుగ్గైయ ట్లైపొడవడంగఁ। బెటపెటగట్లెల్ల పెట్లువాయఁగఁ గాటి
నరవలుఁబడఁకులు దరికొనంగఁ। బుటపుటఁ గార్చిచ్చు పొగలుమిన్ను
నుమిన్నుఁ గప్పుదట్టంపుఁ జీఁకట్లు గ్రమ్మ। మలయు నలుగుల మ్మెడిదముల్
మాఁడుపులుల। గోలరెంతలు మంటలఁ గాలికూలు। సింగముల బొ
బ్బరింతలెసంగిబిట్టు। గోరగింతగఁ దోఁచెనకొత్తనయపుడు॥ 134

సీ॥ గాధిపొట్టియ యానఁగని తేసిఁ దోలిచిల్వలోఁ గొనఁ జాఁచునాలు
కలనంగ। అలచంద్రమతి మోము నెలయంచుఁ బట్టరాఁ గ్రొఁజలెడి
తలగాముకోరలనఁగ। అదనంచు తేనిబిట్టలయింపవచ్చిన సనిగా

ముజేవుఱుజడలనంగ। వినిగాధికొమరుని వేఁడుకోల్పయ్యెర చెలి
తేనిపై నేయు సెలలనంగ।పర్చుచును దెక తెక సెక లెగయవచ్చు।చి
చ్చుమంటలఁగని తేఁడు పెచ్చునొగిలి। పొగులువడువుఁగొమారు
నిబొదిగియుసుర। నను వెలందుకఁబొడగాంచియనియెనిట్లు॥ 135

క॥ అలజడియలజడి దేరితి। మలరఁగ నెరగలినిఁ కెట్టులరగలిగొనకా।
వలికరుగనగునుమగువరో। తొలి వ్రాసిననలువ వ్రాఁతఁ మడువంద
ర మే॥ 136

శా॥ ఏనాఁడే దెస నెట్టిపాయమునము న్నేకర్జముఁ జేయునో।
యానాఁడా దెస నట్టిపాయమునఁబో కాకర్జపుఁ బంటఁదా।
మానం డెన్నఁడు వా లెముఁ గుడువ కే మైదాల్పు సే సేఁత గాఁ।
గానఁ రాఁగల మేలుకీళ్ళు సను నే క్రాల్గంటిపంకించినఁ॥ 137

గీ॥ పుట్టు తెల్లనుగిట్టుటపొంతుఁ గానఁ। జావు కావంతయునుజంకఁ జా
నతొల్లి। యాఁడినవితంబజడ దారియప్పుదీర్చి। నికర మెనయింప
నైతిదీనికిఁదలంతు॥ 138

మ॥ మఱి దివ్యఁ మునుమించు రాచపగఱఁ మార్గొంచు గెల్పొందిక్ర।
చ్చుఱ నేలఁ వడిఁబాడి నేలియొగి మైసాలించుటొండెఁ జగా।
నెఱి మైమూర్తురవాఁడికోలలబడిఁ నేటిల్లున వ్వ్రేల్పు ప్రోల్।
గుఱిఁ జేకోఁగనుటొండెఁగాకవితనాకుఁ మూఁడెఁ జావివహిఁ
139

గీ॥ అయిన నెప్పటి కేది రానగునొ యద్ది। రాక మానదు మదివనరంగ నే
ల। యప్పుదండఁగ గాధేయుఁడనుపమునలఁ। గూడి వచ్చినవడుఁగని
గూర్చివగతు॥ 140

గీ॥ కొమరుఁ బాయంపు వాఁడనినట్టుఁడనియు। నెట్టియిడుముల ఁగానని

పట్టియనియు। నెటులఁగాఁ జెదరోయనియెలుఁగఁబలికి। వెంటఁబు
త్రెంచెజడదారిపీనినాఁడు॥ 141

క॥ అని తాఁడుమదిఁగలంగుచు। మునికిఁగనిపీనిడెందమొరయఁగనిది
మే। యనువగునదనని వేడఁబ। మునఁదా వెతఁదోఁగుపగిదిమునుకు
చునెంతే॥ 142

కం॥ వడఁగడుబుడిబుడికన్నీ। రిడుచుహరిశ్చంద్రనన్ను నేర్చెడినీవ।
చ్చెడికార్చిచ్చిఁకనాప్రే।ముడితలిదండ్రులను బాయమూఁడెఁ నా
కుఁ॥ 143

సీ॥ తలిదండ్రులొజ్జలదరికన్నుచోనగ్గి నెరియుమనని వారలెఱుఁగరైరి।
తనసొమ్ముఁగొనఁబంచెఁడానువిశ్వామిత్రుఁ డడవిఁదోరుమనసియ
రయఁడయ్యె। ఎల్లినేఁటఁబసిండియిత్తువీవనివచ్చి తనిగానినాప్రా
టుదెలియనైతి। వితమాటవాసినఁ వెంటఁదెచ్చితికాని కెడయు
దీవనియీవునుడువనైతి।సరవినడవినీవుసచ్చుటగాకేను। నిన్నుఁద
వులఁజేసినేఁడునాకు। ప్రమందవలసెవినవెరాచపీనుగుతోడు। లే
క చావదనెడుజోకనుడువు॥ 144

గీ॥ మున్నెవలిగాలిద్రెళ్ళకముల్లుదీసి। కొజ్జడఁచుకొన్నకైవడిఁగొఅల
నెఱియు। మంటలనుద్రాగ్గినాకిందుమడియవలసెఁ। గటకటాయె
ట్టిచావందఁగలిగెఁదుదకు॥ 145

గీ॥ అనుచుఁదలపోఁత లెసఁగ బెల్లడలువడుగు। నరసియపుడుహరిశ్చం
వలెనని లేట తెల్లముగ వాకొనవందునఁ జేసి తల్లినిన్।
పిలిచి తనయ్యనిప్పుడమి వేల్పునకిచ్చి యనీయఁ బాఁడియాఁ।
గలిగినచొప్పఁ జెప్పితినిఁకన్ వెనుదీయుట మెప్పుగాదనన్॥ 155

ఉ॥ అప్పుడు కాలకౌశికుఁడహోయని యార్తిలిఁ బాఱుపో యనిన్।
మెప్పునఁ గౌఁగలించికొని మేనిమురన్ దమిఁ డాయఁదీసి మా।
యప్పకనుంగొనన్ జిఱుతవయ్యొగొనంబులఁ బెద్దవీవటం।
చొప్పిద మొప్ప నొండొరులు నొద్దికలాడుటవించు నయ్యెడన్॥ 156

గీ॥ తగవుఁదీర్చెదననివచ్చితడుపుదారి। యిచ్చకంబులువలెఱఁగానిం
కనేమి। సేయఁదగుఁదొల్తఁదానేమి సెప్పనదియ। నాయమని
యొప్పిమఱిదానిఁద్రోయుటురవె॥ 157

గీ॥ ఱోటఁదలఁబెట్టి రోఁకటిపోటునకును। వెఱవఁజెల్లునె తనతల్లి వెంట
పీని। బనుపఁదగవని తెగువనూఁకొనియుఁబనవు। మగనినూరార్చి
మఱిచంద్రమతిదొడంగి॥ 158

క॥ మదినింకమమ్మునాఱవుము। పదపడి వెతలెన్నిపైనఁబడిననిజం
బున్। వదలకుమీపాఱుండొగిఁ। బదరినఁనొకకొదవగాఁగఁ బట్టకు
మెడఁదన్॥ 159

గీ॥ నవయనక్షత్రకుఁడిన్నినాళ్ళుమనల। గదిమి బెట్టిదములువలిఁకనది
తలంపఁ। జీరి చెక్కిలినులివెట్టి చిఱుతకెలమిఁ। బాలుద్రాపినచం
దమ్మైమేలొనర్చె॥ 160

చ॥ అనిమొఱఁగించియున్ మగనియండఁ దొలంగుతలంపు నెక్కొనన్।
గనుఁగవనీరు చిప్పిలవగన్ మురటిల్లి కరంబువిన్ననన్।

బనవుచుఁగొంతద్రుకక్కఁగొనిపాసెదనేఁటికినిన్నటంచుఁజె।
ల్వనికౌఁగిల్మొక్కియంతనిసువుల్దమిఁజాఁగిలఁజేసవెండియున్ 161

చ॥ నెనరునఁగొంతువెల్లపుడునేరములుండినసైఁతువెన్నఁడున్।
గనలిమొఱుంగవెంచునొడికంబుగనాలుడిసూటిపాటిమే।
కొనిమెలఁగంగనేర్పుమవుహూర్తుపునామదికోర్కెలక్కటా।
పనికికడిందినల్పమ్ముఁబాపెనెనీదగుహజ్జదోయికిన్॥ 162

మ॥ అనివాక్రుచ్చుచునున్నచంద్రమతిఁజయ్యన్జూచి, యిందేమిసై।
దొనరింపన్దరవాయివేచెదవె, యోహోచాలునీబైజలె।
ల్లనుమున్నేవినికాంచినాఁడ, నిఁకవాలాయించినెట్టింతు, నో।
య్యననీమాటలనెత్తిమోదికొనిరమ్మావేగఁబ్రొద్దయ్యెడున్॥ 163

గీ॥ కరముఁగడుపునలేనిదికాఁగలించు। కొనినవచ్చునెబాళిలోనెనసి
నటుల। మగనిఁగనిపలెక్కదిఁకనేలిమాటలుడిగి। కదలుమనియేర్చి
చునుగాలకౌశికుండు॥ 164

మ॥ తనపైమూఁపుననొదలన్ వెలయనెత్తన్ మోయఁగాలేనియ।
ప్పెనుమూటల్ నెనరూడ్చిచంద్రమతిపై వేఁబెట్టియాపైవెసన్।
దనపావల్ గయిఁజేర్చిచేతిగొడుగున్జక్కంపఁగానిచ్చిక్ర।
న్ననఁదోఁదెన్మని, లోహితున్గదిమివిన్నన్జేయనయ్యన్మయున్ 165

మ॥ పలుమాఱున్దనపెన్నిటిన్గనుచునాపన్రానివంతన్మదిన్।
గలఁగన్గొనసియాడసైఁజెమటదోఁగన్గన్గవన్నీరుపి।
చ్చిలిచన్నట్లపయిన్దొరంగవెతనున్నెక్కిఘృజోత్తిల్లెన।
జ్జలుదొట్రిల్లఁగఁగాలకౌశికునిపజ్జన్గాశిఁగాసిన్జనన్॥ 166

క॥ ఎడనెడఁగలపైదలుల। పృడఁతిగఁగనియబ్బురంబువడుచుఁగటా
యె। యెయ్యెడయని చెలిమోకదయి। స్మడఁతుక, తన కెట్టి వెతల ప్రసంది
లవలసెన్॥ 167

సీ॥ ఇరుచేరలను గొల్వఁదరము గాదు కదమ్మ కనుఁగొనఁజీచానకన్నుదో
యి। కొసరి నీడలు జూచుకొనఁగఁబోలుఁగదమ్మ తలఁపనిమ్మసువచె
క్కిళ్లు చెలువు। ప్రతినక్కె పిడికిటఁబట్టవచ్చుఁగదమ్మ వెలయ నీపైద
లియంతికాను। అలరింతపోఁకినఁదలఁగికందుఁగదమ్మ యొలమినీము
సుదక్రొందళుకు మేను॥ ఏలనో చెల్లి! యీకొమరాలు మేలు। రా
చజవరాలిపోలికల్ రహించగనియుఁ। గ్రాలకెంతయునొక పేదరా
లికరణి। నడిగపాదలపైఁగొని వెడలుచునికి॥ 168

ఉ॥ ఇక్కడఁజూడరమ్మ చెలు వేర్పడఁ గ్రాలెడు పాలబుగ్గలున్।
జిక్కని కేలుదండలును జిన్నిచొకాటపుముద్దుమూఁకటుల్।
చక్కని మేనిపొందళుకుఁజాయలునున్దెలి గొప్ప కన్నులున్।
స్రుక్కులు వాలు బొజ్జయును జొప్పడవచ్చెడునిక్కుమారునన్॥ 169

ఉ॥ ఏరొకొ వీరు, వీరియునికేర్పడఁదోఁచదు గా! కదమ్మయే।
పారఁగముందుఁబొమ్మనుచునచ్చెలియాదల మోయలేని పె।
న్బారకముంచి వేగమిది పాటుఁడొకండదె వెంటనంటిపోఁ।
గారుచు, పీనినీచిఱుతఁగాఁజియవెట్టెడునిందుఁగంటిరే॥ 170

క॥ అని మేడలనుండికనుం। గొనిచేడెలు వలుకుచుండఁగుసుమిగొనియ
టదా। రిని వాడలననబోఁడులు। విని మోడులకెత్తినేల వేలుపుఁగ
నుచున్॥ 171

క॥ ఎడపక తిరిసియొయేఁడుడి। కుడుపులనోపోట్టవోసికొన కెందితడి।
వ్వడువునఁగ్గొనెఁదనకున్నర। వుడుగానీ రాచకొమరుఁబూవుం
బోణిన్॥ 172

గీ॥ అంచు వేర్వేఱఁ బేరిసడించువారు। వ్రేళ్ళు పెళ్ళన నెటికల విఱుచు
వారు। నగుచు నుండఁగ నంతలో నవ్వలంకు। లందుఁ జనుచున్న మె
ఱకరుల రసి డాసి॥ 173

సీ॥ నాఁడు గేస్తుఁడు చాగి నాఁడె మీఁదనకని ముందుఁ జేఁ జాఁచిన మొఱ
కఁడితఁడె। అలనాఁడు మనలఁ బోగిలు బాడి దారపోఁతల కాసులం
దినములు చయితఁడె। సోమాసులటులుండఁ దా మొనగానికై వడిఁ
వేగముఁ గొన్న వాఁడితండె। బంతివిందుల మెక్కి పడ మొన్నను
నలఁద్రోపాడి యీవులఁ గన్నయతఁడితండె। దొరికె నేఁ డనియొ
కఁడు చేమడ్డు నాఁచె। తివిరి జన్నిద మొక్కండు ద్రెంచివైచెఁ। గెర
లి యొక్కండు మనుబోరగిలఁ గఁద్రోచె। నిటుల నక్కల కౌశికు
నెడరుగుడుప॥ 174

చ॥ కనుఁగొని యంతఁ జంద్రమతి గ్రక్కున వారి కెరంగి యర్మిలిన్।
గనుఁగొనుఁడయ్యలా రమణి కాటియ వెట్టకుఁడంచు నెంతొ వి।
న్నన మదిఁ జాలి నెక్కొనఁగ నచ్చిక వేఁడిన వారలమ్మెయిన్।
గనికరమూని పోవిడువఁగా నటనమ్ముది పాఱుఁ డావలన్॥ 175

గీ॥ వడుగు లేగుటఁ బొడగని కడఁకలేచి। వలువ సవరించికొని జందెము
లఁ దెమల్చి। కొనిపదంపడిఁ జేయూఁతఁ గొనుచుఁ బదరి। చంద్రమతి
ఁగూర్చి కినిసి హైన రెపిసాళి॥ 176

చ॥ మడుకుఁ దనాననన్నిటులఁ దొందరఁ బెట్టిన ముంజి దారులన్।
జెడుగులఁ బట్టి కొట్టుఁడని చీరి తలారుల కొప్పగింపకే।
యొడవడి వారిఁ బోఁబనిచి యేమి యెఱుంగని దానిఁ బోలె నా।
కిడనయగారమున్ పలికి కన్నులఁ గప్పెదనే నెఱుంగనే॥ 177

గీ॥ ఇంటఁదినియింటివాసంబులెన్నినటుల। నేలమినేలెడువారికేమొ
గ్గుదలఁచి। తివిబళ్లాయీవదెట్టిజంతవో తలంపఁ। గదలునీపెండ్లి
నడకలుగట్టిపెట్టి॥ 178

క॥ అనియీతీరునఁగినియుచు। గొనుఁగుచునలకాలకౌశికుఁడుసనవెం
టఁ। దనపట్టిఁదోడనిడికొని। మునికితమునవెడలిచంద్రమతియట
వీటఁ॥ 179

సీ॥ గాలికినెగరిచిక్కనదప్పుపైకప్పుగుండనయ్యెయ్యెడనెండగాయ।
వంగినేలకుఁగూలువాచూరు బరువునకలఁతిగుంజలొకింత నిలువ
కురల। నెఱియుదంతెలనంటికఱిపాలుపాదొట్టువ్రాలిదండెం
బులవహిఁదలిర్చ। ఏనాఁడొయూడ్చినజానసంబుననెందు మొల
బంటిపెంటవుప్పలుసెలంగ॥ తొల్లిమున్నెండొకురిసినజల్లువాన।
చాఱలవిగోడపట్టైలచందమెనయఁ। జెలఁగుతనయిల్లుకాలకౌశి
కుఁడుగాంచి। లోనికేగుటయును వెంటఁదానుజొచ్చి॥ 180

గీ॥ క్రోఁతిమొగమొంటెమెడపుప్పిగొగ్గిపండ్లుఁ। జప్పముక్కునుమిడి
గ్రుడ్లుదొప్పచెవులు। వెడదనడుమునునిడుఁగూనిపీఁపుఁగలిగి। పరఁ
గునాకాలకౌశికుపడఁతిగాంచి॥ 181

క॥ ఆపాఱుతబెడిదంబగు। రూపునకుఁ బెగ్గలించిరుటమటిమైతా।
నేపగిదినేనినయ్యను। ప్రాపుఁగనవొదిఁగి మొక్కుప్రక్కనునిలు
వఁ॥ 182

గీ॥ ఇంతలోఁగాలకౌశికునీసడించి। కలఁగియాగేస్తురాలగుకలహకం
టి। యెప్పుడువోయినపోకయీవిప్పుడింటి। కరుగుదెంచితిక్కకింత
యఘుకులేక॥ 183

క॥ ఔసరె! నాయానతితే। కీసరినొకమెఱుఁగులాడినింటికిఁగొని॥
రా। మీసరమాయిదిగోసీ।పోసరమడఁగింతుననుచుమాతులువాడి
చెన్॥ 184

చ॥ పొడిచిపిసాళియచ్చెలియ, ప్రోవఁగ దేయనిచేతులొగ్గివేఁ।
డెడుతనపెన్మిటిన్ మొనసిడీకొనిపెత్తనమేటికింతయు।
కఁడనయినన్ బొకాలిమఱిగాతికిగింజలుదేక తెత్తెయి।
ప్పడుచునటంచుమీఱిసిగపట్లకునెత్తినజంకిపొలుఁడున్॥ 185

గీ॥ ఈవలావలనొదుఁగుచునింతినీకుఁ। గరముఁజేఁదోడువాదోడువర
వుగాఁగఁ। దెచ్చితి. నిఁకొండుతెఱఁగుగఁదెలిసికొనకు।మన, మ
ఱంతయునలిగియయ్యతివ రేఁగి॥ 186

మ॥ బళిరా! కాఁపురమేటఁబుచ్చిబ్రతుకున్ బాటింపకిమ్మాడిరొ రె।
చ్చెలనొక్కొర్తుక నాకుబానిసిపనిన్ జేయంగఁదెమ్మంచునేఁ।
గలలోనైననునీకుఁదెల్పితినె, రొకంబెంతపోకార్చితో,।
వలదంచెంతగఁజెప్పినన్ విడువవీవయ్యంపుఁజెయ్దంబులన్ 187

మ॥ అనితాఁబెన్మిటిమాతులంబొడిచియారాయెంత హెచ్చిల్లితే।
దనుకొందించెద, నీమొగంబునను మొద్దుల్ వెట్ట, మాటాడకిం।
కనటంచాఱడివుచ్చిపైఁజఱవఁబోఁగా, గాంచివల్దంచుఁజా।
య్యనవప్పాఱుతనాఁచిచంద్రమతియమ్మాయానెయికర్జముల్॥
188

క॥ అగడిదిపదుగురువిన్నన్।నగుదురుకడుఁజవ్వపాలునలుగురిలోనన్।
దగదిద్దిసిగ్గుచేటులు। మొగపౌనరించెదనుమగని మోదకుతల్లీ।189
క॥ పనీకుఁజెప్పఁగలిగిన। దాననెమాబోంట్లకెల్లతగవెఱిఁగిరిపం। గా
నేర్పుప్రోడవెంతయు। జాణవునీకెఱుఁగరానిచందముగలదే190

చ॥ పెనిమిటినివ్వహిన్గినిసిపేర్మిదొలంగఁగఁజూలనాడివా।
దునకుఁగడంగిపైఁజనుటదుండటికంబదిగాఁమ చేడెరున్।
జెనకియొకప్డుతాఁదగవుసేడ్పుడఁదప్పినఁదిద్దుకొంచునా।
య్యనఁదగుచూడ్కిఁబాడిదెలియన్నుడువందగునెంచునింతికిన్॥ 191

గీ॥ మగనికెదురెత్తిమాఱాడఁదగునటమ్మ। వెలఁదికనయమ్ముఁదనపా
లి వేల్పటంచు। దలఁపువాసేఁతలనుగూర్మి వెలయఁగొలిచి। ప
రఁగుటదియుందునందునఁబదవితనకు॥ 192

సీ॥ కొలసంద్రమును దాఁటఁగెలనఁజిక్కినకలంబతివకుఁబెనిమిటియం
దుఁగూర్మి। కోరికలీడేర్చుకొనువేల్పు వెలిగిడ్డియతివకుఁబెనిమిటి
యందుఁగూర్మి। మూదలగనుదోఁచుముంగిటిపెనులిబ్బియతివకుఁ
బెనిమిటియందుఁగూర్మి। పొలుపారుతమిబత్తిబుత్తిముత్తులప్రోవ
యతివకుఁబెనిమిటియందుఁగూర్మి। అనయమార్తిలిఁబెనిమిటియం
దుఁగూర్మి। గలిగినదైవాఱుపున్నెంపుగరితకింక। నేలనోములుపా
సంబులేలజన్నె। లేలబతములుగ్రుంకుడులేలతల్లి॥ 193

క॥ అనితానీలువుతెఱఁగుల। విని వినరాకాసివోలె వేఁడిమిచూడ్కిన్।
గనికలహాకంటిమిగులన్। బనుకుచునో వివ్వలాడిపాడిఁదెలిపెదే॥ 194

చ॥ ఎవతవెనోరుమూసికొనకీవొకక్రొత్తడివోలెనిల్చి, నన్।
దెవడినయంబుచొప్పెఱుఁగఁదెల్పెదు, నన్నరయంగనీకునున్।
జవకఁగఁదోఁచెనే, పొలువజాణెత, కూయకుమింకఁజీపురన్।
జవిరెడనోసియంతరువుచందమెఱుంగకమాటలాడుదే॥ 195

చ॥ తగవ్వనుదీర్పుమంచునినుఁదద్దయునిందెవరేని వేఁడిరే।
తెగుబడిసొత్తువోసినినుదెచ్చినదిందునకాపిసాళి? యీ।

తగులమటుం చిగోటుడిగి దండుగుఁదిండి మెసంగ కింక వా।
సిగమెయి వంచి యింటఁబని సేయుము పెత్తన మేల నీకిటన్॥ 196

శా॥ ఈవాఁడన్న నెఱుంగ వెంతయు, మగండే పొందినా కివ్వెడన్।
జేవిప్పుల్ పొనరించుటారసితివోసీ, మ్రోలమాఱొడ్డినా।
కీపీటన్ మగనాండ్రుమాంచు రెకడున్ హేరాములన్ దోరకే।
వేవన్ బూతములైన బిట్టఘుకు నా పేర్వ్వన్న నీ వేమిఁకన్॥ 197

చ॥ అనుడుకరంబుఁ జంద్రమతి యళ్కుచు నియ్యన కింక నేవితం।
బునముగ నాలి పాడి తెఱవుల్ వినఁ దెల్పఁగ నొనటంచుఁ దాఁ।
బనులనొనర్చి యాఁగ కెలి పాముననున్ బలి పుట్టనీని య।
ప్పనుఁగుఁదనంపు బాపనితఁ బేరిమిఁ గొల్చుచు బీతినిచ్చలున్॥ 198

సీ॥ తెల్లవాఱక లేచి యిల్లు వాకిలియూడ్చి ప్రాఁచిపనుల్ దీర్చి బావికేగి।
గ్రుంకి వల్వలు గుంజుకొని నీరు గొని తెచ్చి యాలుడివండియయ్యాలు
మగల। కిడి యోగిరంబింత బుడతకుఁ గుడిపింప మిగిలిన సరె లేక మె
లఁగి నిట్రఁ। దలియ యాకులు గుట్టి పాలము పట్ల నురోసి పరఁటలు గొని
రేయిపొరటము గుడ॥ వండి వడ్డించి యాపాటు వాగు గూరుఁ।
వొందు దనుకను వారి కొల్వనను మెలఁగి। వచ్చి దనపట్టె నిదుర వో
ఁబుచ్చి యంత। నేమికను మూయునో కొంత యోడము తాను 199

క॥ వెతగుడిచి చంద్రమతి యిత్వితమున బానిస మొనర్చి వెగచుటయున్
బా। ఉతకలహాకంటి గొదవలు। వెతను చుసిలుగుల చుఱింత వేఁపు
చు నెంతేన్॥ 200

క॥ కొట్టినఁ దిట్టినఁ బడియటఁ। గట్టిఁడి కట్టడుల మెలఁగి కాఱియవడు
చున్ గుట్టు మెయి నోడిఁగియుండిరి। పట్టియుఁ దానున్ గడెంగి పదప
డి తేఁడున్॥ 201

గీ॥ చంద్రమతిలోహితాస్యులఁజట్టిపసిఁడి। నోరసిల్లకవిడుగునకొప్ప
గించి। యరిగెదవె నేఁడుజడదారియప్పుడీతో। ననుడుతహతహప
డితేనినరసినవ్వి॥ 202

మ॥ బళిరా! నీవిపుడిడ్డపైకమది నేపారంగనీ వెంటఁగొం।
దలమందన్ బడివచ్చినందునకు నాతంబయ్యెఁగాదని నే।
సిలుగుల్ దూఁకొనివత్తునే, రవడినా చేఁజేర్పు, నేవచ్చియేఁ।
డులుఁబూంగ్లాయెనటన్న నవ్వడుగు వేడ్కన్ గూర్చి తేఁడంతటన్॥
203

మ॥ మునునా వెంబడినిన్నుఁబంచు నెడనా మోనంపుపిన్నాణిగ్ర।
కుఠాననప్పిల్లయుఁదిర్చిపుచ్చుమని నాకున్ జెప్పె, నీబత్తెమి।
మ్మని చెప్పండు, నయంబువో విడిచియేలా మాటికిమ్మాడిఠాజు।
శ్శైనయన్ దార్చెదు నన్ను మిన్నకయ నాకిమ్మంచుఁ గ్రైజీతమున్॥
240

గీ॥ ఐననెందుబత్తెముడుగుటగలదు, ఠూ। కలను రెండొ మూఁడొ కలిగి
నటుల। నిచ్చుటయును గలదు, పెచ్చుగనిటు వేల। కొలఁది పైకమి
డుటగలదె? యనుడు॥ 205

శా॥ ఈవున్ గన్నాను చండగాధికోమరుండెం తేఁదమిన్నాఁడునన్।
రావోయీయని చీరియేకతమునన్ గాఁదీసినిన్ జూపి సా।
త్రీవజ్జీరుఁడొ సంగుఁదేఁజనుము, నీకీతండెనా నాఁటికిన్।
ద్రోవన్ జీతమునిచ్చుఁదానఁడె వాదుల్ వూనియిట్లాడెదో॥206

శా॥ నేనీ వెంబడివచ్చి వేల్మితగవున్ నేజేయుక్రొన్నితమున్।
నా శెంపున్ మడుఁగుల్ నెఱాచదువులున్ నా నేర్పుతొల్విద్దెలున్।
మోనెంపున్ సమకోలుసందెలుఁదబంబుల్ నేలపాలయ్యె, నే।
మీ, నీకైనిటు వెల్లవిడుకొని నేనే తేరసిబంటనే?॥ 207

శా॥ ఎండల్ వానలు నాకవాడి వగుడైయే పాటినీ వెన్బడిన్।
గొండల్ గోనలు మెట్టి, వంకలును వాఁగుల్ దాఁటి, పేరాఁకటన్।
దిండింగానక యెన్నిపాట్లొవడియే తేరంగ, నీ నేఁడుడ।
బ్బుండకఱంచుకోనంబురే! తుదకు బేల్పుచ్చంగ నిట్లాడుదే॥ 208

ఉ॥ ఈపిటులింతలో మఱచితే, మది నేఁటికి నీకుఁదోఁచు? నే।
నావగపార్చ్చలో మఱచినన్ మఱపొందదు డెందమయ్యో! యా।
దేవర సుళ్ళఁగొట్టములఁ దిన్నెలఁ దీవుల నిండ్లఁ పంచలన్।
వావిరి నొండిలిన్ దవిలి వచ్చిన దంతయు నీదు వెన్బడిన్॥ 209

క॥ నీతోడఁగూడి యివ్వాగ। జీతము నాతంబు లేక సేగులఁబడినా। నీత
ములువదిలి క్రుస్సుర। నాతల వ్రాలాంబలారె? నాయంబిదియే?॥ 210

శా॥ పసి న్నాళ్ళ సయించియయ్యో! యనినీ హారాములన్ జూచియూఁ।
గానీ, నేఁటికో తేపాయిచ్చె దవురోకఱంబంచు నిజ్జాలిచేఁ।
బోనీయంగదయిట్లు వలఱతివి, బోమున్ దార్చి జఃకఱంపని।
న్నానాఁడేయిటఁ బెట్టి పొమ్మనిన మేలై యుండియుండుంగదా॥ 211

సీ॥ ఇకఱటుల స్రుక్కఱ పస్తులఁజిక్కఱ త్రోవఁ। మాలినీకు నేఁజేసిన మేలు
తుదకు। వేమునకుఁబోయు పాలయ్యెఁగా! మ ఈమి। సెప్పుదు నట
న్న ఈఁడు నచ్చెరువు వడుచు॥ 212

సీ॥ సివుని యొజ్జల గుగాధినిసు వునాన। నప్పగండఁగ నా వెంట నరుగు
డెంచి। తిపి, కతంబేమి నీకు బత్తెంబొసంగ। నిచ్చవోడమి ననిత్తుఁ
గాకేల బోము॥ 213

మ॥ సరవిన్ నీ వెను వెంటవచ్చి, మెసవన్ జానొప్ప మేల్వంటకం।
బరుదై యుండుటటుండఁబండుకోనఁ బాడౌగుళ్ళఁ జావళ్ళ నా।
కిరవయ్యెన్ గదయంచు నన్నెడవోయీ, యప్పిగా కబ్బునే।
పను నొప్పన్ నెరువర్గ్లకో వరులుఁబూఁబాన్పుల్ తివాసీలునున్॥ 214

గీ॥ అనవుడబ్బినసిగమఱియబ్బకున్న। గాళ్ళనఁగనున్న నిన్నాళ్ళుఁగ
రముఁబెరిమ। గడలుకొనఁదెచ్చియీనాఁడుగడచినట్లు। పలికెద
వునీవదెంతటిములుచవనుచు॥ 215

గీ॥ మీఱవడుగఁడువలుకబాజాలుపీది। నరుగు వారందఱిదివేమియా
గడంపు। వైనమరయుఁడు "కూలికివచ్చిపాలి। కడుఁగుటిది" గద
యనుచుండనొడయడపుడు॥ 216

మ॥ నను నేలాపరుసంబులాడెదవు, క్రన్న౯ నన్ను మన్నింపు, చే।
సినతప్పుల్ గలవెన్నియేనినిటనీచే నేఁడు నేనొప్పగిం।
చినసొమ్మ్మాజడదారియప్పునకు వాసి౯ గొమ్ము, నీసంబళం।
బును నెందేనిగడించియిచ్చెమఱి తేపోవాపౌనిన్నంచెదర౯॥ 217

మ॥ అనుడు౯ బాలుఁడునవ్వి వెంగలి నె, యెుయ్యందొత్తనాచేతఁజి।
క్కినరొక్కంబిటనీదునక్క అను నెగ్గింపంగమున్నిచ్చి నే।
వెనుక౯ దేవురిలంకఁ, గావలసిన౯ వేంద్రంపునీకత్తిఁజ।
య్యనన్రద్దెంచిపసిండిఁగైకొనుము సొత్తఁదాఁక నేసీనన౯॥ 218

గీ॥ "హరిహరీ" యెట్టిబెట్టిదమా బెడంద। నుడువువినఁగల్గె నాకునివ్వ
డువువలన। ననుచుఁగటకటఁబడియనరందిమేమి। సేయునది లేక
యాఅడిఁజిక్కియపుడు॥ 219

క॥ ఓవమగయేటికివ్వహి। దావంతంబొదవనీఅతా ఉలువలుక౯। నీ
విపుడుకోరినట్టులె। యీవిడిముడిఁగొనుమిఁకేమియేనొనరింతు౯
220

గీ॥ అనవుడుప్పొంగి తేఁడనాయమునకిపుడు। వచ్చితివిగాధిపట్టిసొమ్మి
చ్చిపనుపు। తడవొనర్చినఁదా నేమిదొడరియనునొ। యాతఁడుం
డునసొజంపుటలుకతబిసి॥ 221

క॥ ఎనుబోతుపైనజడిగొ। ట్టినవగనేమనకయటమటించితివినా। ళ్ళ
ను, మదకిచ్చితిబత్తెం। బొనకూర్చుటలెన్నినాళ్ళకోయిఁకనప్పన్
222

చ॥ అనవుడుతేఁడుపల్కెనిపుడప్పునకైననబోణినమ్మవ।
చ్చినపయికంబుబత్తెమనిచేకొనితింకగడించికాదెయీ।
కొనినపసిండినీవలయు, గోఁజుచుసారెకువాలయుంచితే।
న్మననెటనుండితెత్తు, ఁదడవాఁగుమొసంగెదనన్నఁబాఱుఁడున్॥
223

గీ॥ లగ్గుబళ్ళియినుముఁగూటిచి। యగ్గికిఁబెట్లనెడిమాడ్కినన యముసీకై।
వెగ్గలపుఁదబిసితిట్లుల। బ్రుగ్గన్ దటియయ్యెనింకమన్నియనాకున్।
224

గీ॥ ఇట్టినెపములుగలవెన్నియేనిబలుకఁ। జెప్పకవినాకువినివిబచెవులు
తూంట్లు।వడియె, ఁదొలినుండినిన్నునేనడిగియడిగి। నోరుగాయ
గాచెనుదలయేరువట్టె॥ 225

క॥ మొగమోడతేఁడనీవిఁ।దగుసొమ్మిటఁబెట్టితొలఁగుతడయక, నీకేఁ।
బగవాఁడనైనఁగాని। మ్మిఁగనీసాకులనొకింతయేవిననుడున్॥226

ఉ॥ ఆఁచకనాఁడెరాచటికమంతయొసంగితి, నాలుబిడ్డలన్।
దాఁచకనేఁడునమ్మినదినారినిబోసితి, జాలియేరికేన్।
దోఁచఁగఁగట్టుఁబుట్టములతోనిటనిల్చితి, నింకనేటికి।
శ్లేఁచెదు,నన్నునమ్ముకొనుమీ,నుడిపంల్దొరయప్పదీఱఁగన్॥ 227

గీ॥ అనవుడదిగదానాకుననువువెరవు। నురవనితలంచితేన్నికేల్గొడి
సిరమ్ము। విలిచెదనటంచువాడవాడలనుద్రిప్పి। వీటనెల్లరువిననిట్లు
చాటఁదొడఁగె॥ 228

సీ॥ ఈ రేడుదీవులనెల్లఁ గట్టడిఁ బాడిపోఁడిమి నేలిన ఱేఁడితండు। పుడ
మిన్నంతయు గాధిబోదకుఁ దేగంపు వాసిగనిచ్చిన వాఁడితండు। ఎ
క్కటిఁ ద్రైపాఱు రక్కసినదు కానవడి ప్రక్కలించిన వాఁడితండు।
ఎట్టియిక్కట్టుల నేనినొక్కింతయు వాతప్పఁ బోరయని వాఁడితం
డు॥ పుడమి వేలుపులార పేరొడయలార। కలిమి బేహారులార యో
కాఁపులార। బానసీనిగనమ్మెద వీని నేఁడు। వలసినఁ గొనుండు నేఁ
గోరు విలువ యొసఁగి॥ 229

క॥ అని వాక్రుచ్చుడుఁ గడు వెరఁ। గున నెల్లర దేమటంచు గుమిగొనికను
చున్। మనమెచ్చుటయీతేనిన్। గొను టెచ్చటయను చునటమగు
డఁగావడుగున్॥ 230

గీ॥ ఈతేనిఁ గనియేల నినుగొనఁ బూనరెవరు। నీడ, నేతెంచుమిఁక మాల
వాడ నేని। విలువచిక్కిన నేరికేఁ దోలఁతు నిన్ను। ననుచుఁ జనుడు వి
శ్వామిత్రుడంతమున్న॥ 231

చ॥ తనదుతబంపుబత్తిఁ దురితంబుగనయ్యెడఁ గాటినొండువి।
న్ననువునఁ గల్గఁ జేసియటనమ్మికమైఁ దనట్టుదీరుపన్।
బనుపరినుంపమిత్తిఁ దలఁపన్ వెసవచ్చియతండు బత్తిమైఁ।
బనివిన మ్రొక్కి మ్రోల నిలువంబడ నజ్జడదారి యిట్లనున్॥ 232

క॥ నీవును మును వినియుందువు। కావాయల వేల్పుఱేని కట్టెమటను
నేఁ। జేవమెయి హరిశ్చంద్రుని। చేవాతప్పొండు వోరయఁ జేసెద
ననుటల్॥ 233

ఉ॥ దానికిఁ గాబవంతములఁ దార్చితి, నేల్పడి కత్తిఁ బాపితిన్,।
గానలకీడ్చితిన్ వెతలఁ గందనలంచితి, నప్పుమోపితిన్।
బూనిపడ్డంతికిన్ దనకుఁ బొందెడ సేసితి వెండిమియేట్లన్।
దానొకయింతయేఁ బలికితప్పఁడ దేమిబతంబొ పంతమో॥ 234

గీ॥ అలవసిష్ఠునిపద్దెటఁగలిపిపేరు। వడసెదనటంచుఁదలఁచిన,' వడ్డి
యాస। మొదలుచెఱచెనన్నట్లునా మొదటిపలుకు। ప్రతినకేచేటు
నేఁడుపాల్పడఁగనయ్యె॥ 235

ఉ॥ నన్నుగుఱించినీవిపుడునానుడిఁజేకొనియీవిలాతినా।
పన్నినకాటిగాఁపవయిపంతముమైనలతేనివిల్చియె।
న్నెన్నియొబన్నముల్ గుడిపియేఁచినఁగానినిజంబుబింకమున్॥
సన్నగిలంగువాఁడనహసాదనివిచ్చుమొగంబునన్ వడిన్॥ 236

గీ॥ వాలకంబుననాకాశివల్లకాటి। పారుపత్తెంబుగొనివీరబాహుఁడ
నఁగఁ। బేరువడిహరిశ్చంద్రుఁడవజీరురాక। వార్చుచుజముండుతేని
పోవడినెఱింగి॥ 237

సీ॥ కండెనకొకవింతకఱవన్నెఁదేఁగల్లు మొగమునజేగుఱుబొట్లునుని
చి। తలకుఁజుట్టినపచ్చిపొలవల్చుచిఱుపేలికలతోఁడఁ గుఱువెంద్రు
కలనుజెక్కి। వాఱంటఁగాఁగొంగవాలిడిపెనఁచిననడికాసెచుం
గులునిడుపువిడిచి। మదురువానఁగఁగాఱుమైచాఱలనునీఁగమూఁ
గఁజాలనిపాఁతమొలబిగించి। కోరమీసలనులివెట్టికొనుచుఁబొల
సుఁ। గల్లులొట్టియుఁగైకొనిప్రల్లదములు। కెత్తివెడపాటఁబాడు
చునెదురుఁదన్నుఁ। గానకెంతయుమత్తునఁగదలియపుడు॥ 238

గీ॥ పాడిపోఁడిమిదప్పనివాఁడితండు। పరికడనేనిలెంకమైచేరితగిన।
పనియొనర్పఁగమైదాఁచుకొనఁడితండు। వీనిఁగొనరయ్యనమ్మెద
వెలకటంచు॥ 239

క॥ మొలదట్టిఁబట్టిమెణకరి। చలమరిమైరమ్మటంచుజడ్డిగమునమురి।
గలకీడ్వనించుకేమాదిఁ। గలఁగకయేతెంచుతేనిగని తాను వెసన్॥
240

సీ॥ దమ్ముఁడీ నేఁడు నా చేతఁ దగులువడియె। గాధికొమరుని పద్దు నెగ్గంగఁ
జేయ। ననుపువడెనంచుఁ జిందులనవలికివలి। కడుగు ద్రొక్కుచుని
క్కుచువడుగు నరసి॥ 241

క॥ పడిగాపైనాయింటన్। బడియుండఁగ వీనివిలిచి పడసెద వెలయే।
ర్పడఁ దెలుపు బేరములతో। నెడసేయకుమనిన వడుగఁడిట్లనె వే
డ్కన్॥ 242

క॥ ఏనుంగుమీఁద నిలఁబడి। మానిసిరవమీటుసొడవు మట్టుపసిండిన్।
జేనొసఁగి వీనిఁ గైకొను। మేనిచ్చెద ననిన నద్దియెంతనినగుచున్ 243

శా॥ ఆలున్ బిడ్డలు లేరు, వీనికొకయూరా! కానమూరూరుఁడా।
నోలిన్ ద్రిమ్మరువాఁడు, నొంటరియు నాకోసంబియంబయ్యె, ముం।
దేలిన్ నాళ్లొకకొన్ని వచ్చితుదఁడా నేరేయినన్నాఉనో।
యేలాగీతని నమ్మి విల్వఁదగుఁ, బోనీ, వీనికీవీయెడన్॥ 244

క॥ ఫ్రాఁటవడ నేరినేసీ। వీటన్ జూపింపు నమ్మివిలిచెదననరా। పోటరిఁ
గనివడుగఁడునీ। వేటికి నమ్మంగఁ బలుకవిదితగవసునే॥ 245

గీ॥ రాకరాక వచ్చినది బేరంబు నేఁడు। తొలఁగఁ ద్రోయక వెరవగుపలు
కులాడి। వడినొడంబడుమీ మాలవానికనిన। గరమునవ్వుచు నగ్గొడ
గరిని జూచి॥ 246

ఉ॥ ఏను ద్రిశంకుపట్టి విను మీవిగ గాధియనుంగుఁ జూలికిన్।
నా నెఱి నేలనిచ్చి తొలినచ్చిన జన్నపుటప్పుఁ దీర్పఁగాఁ।
జానఁగొమారు నమ్మియది సాలమి నమ్ముడువోము నింతకున్।
నేనెవరైన నేమి మదినింపునఁ గొల్చెద నేలువారినిన్॥ 247

సీ॥ తండ్రియొఱకువ, నను గన్న తల్లినిక్క। మాలు తాలిమి, కొడుకు పేరడ
ఁకువయును,। పాడిపైదోడు, దిటవె పెందోడుగాఁగఁ। బరఁగు నేనిం
క నెట్టులొంటరిని? యనుడు॥ 248

క॥ ఎంగటిఁగనుఁగొనసీవలెఁ। బొందుగనీతంబులాడి పొరఁజూపితు
దన్। సందుగనిజాఱిచనుపని। పందలవందలకొలందిఁబలుమఱుఁ
బుడమిన్॥ 249

చ॥ అదియునుగాక నీయునికి వారయఁ, గోమలికంబుడంబుచేఁ।
బొమపునుగాంచియుంటఁ దెలుపున్, మఱినాకడఁ జేరిరోయకం।
గడలకునోర్చియే పగిదిఁ గర్జములన్ మెయివంచి చేయనో।
పుమవిట, లావణంబునకు మున్నెయెఱింగిన మంచిదవ్వలన్॥ 250

గీ॥ పనికిసోమరిపోతవై పరఁగ, నీవు। సలితమున నాకుమరలు వేపిలువ
రోయి। యింతగాదంతగాదిప్పుడిచ్చటరియఁ। బసిఁడిఁజదలంటఁ
బోయఁగావలదె యనుడు॥ 251

ఉ॥ ఊఁడను నవ్వుచున్, ననుగుఱించి నిజంబుగ నమ్ము, పానలున్।
లోడిగనాడు, నీముదలలోఁగక చెప్పినకర్జమేదియేన్।
బాడినెఱింగిపోఁడిమినొనర్చెద, మాటలవాఁడఁగాను, న।
స్గాడుమునీవ మెచ్చెదవు చొప్పడ నాపని పేర్మికింతకున్॥ 252

చ॥ మఱచిననానతిన్, ఒసికిమ్రాలిన, ఁబెట్టిదగఁంచుఁజకరాటిన్।
వెఱచిన, ఁగర్జమున్ సలుపవీడిన, నోడినెపఁబులాడినన్,।
బఱచినఁ, బందమైనురిగిపాసిన, నీబెడిదంపుఁగైమవన్।
గఱకఱనాతలన్ దఱిగికట్టడ నీకడ కాళ్ళఁబెట్టుదున్॥ 253

గీ॥ అనవుడమ్మాలయంతలోనటుమటించి। యేడదెచ్చెనొ జాలెలఁబైఁ
డిఁబోసి। వడుగునకునిచ్చి తేనిఁదాఁబడ సెనవ్వు। డరుదుపడిచూడ
మింటిత్రోవరులుఁగరము॥ 254

క॥ వడుగంతట వొడయనిగని। కడువడి నీతలఁపు వెలయఁగలిమిన్ బలి
మిన్। బడసెదవీవని దీవన। లిడిగాధికొమారుఁడున్న యెడకున్
— —॥ 255

క॥ అనిమార్కండేయుఁడుచ। క్కనిమాటలవిన్నమానికపుమనుమ
నికిన్। వినిచిననవ్వులికతయున్। వినిపింపుమటంచుఁదన్నువేవేఁ
డుటయున్॥ 256

శా॥ మట్టున్మీఱిజగంబునింటరములన్నట్టించివిన్నాణిరా।
దిట్టల్ వట్టినవేల్మిపట్లఁజెఱపన్ ద్రెక్కొట్టిచిట్టన్ గడున్।
బుట్టన్ జెట్టలుదొట్టమిట్టుతొలి వేల్పుండట్టగిట్టింపఁగా।
దట్టంబైకనుపట్టుపట్టియముఁజేతన్ దాల్చుపెన్వేలుపా॥ 257

క॥ నెలదారికైలకోరి। సొలుపారుబిటారి వేసపున్దునెదారీ। కలిమి
మిటారివటారీ। బలువిడుపున్ దారి వేడబంపుఁగిలారీ॥ 258

తరళ॥ తలఁకుక్రీడికిబాసమైయరదంబుఁదోలిననేర్పరీ।
మొలకలెత్తెడివేడబంబులముజ్జగంబులమార్పరీ।
సొలయకొజ్జలకాన్కకాతనిచూలిమంచినపోటరీ।
మొలమికల్మిసతంబుబత్తులకిచ్చువేలుపుమేటరీ॥ 259

గద్య॥ ఇదిశ్రీనీలకంఠేశ్వరాభిధ పరమేశ్వరవరప్రసాదసంభూతసక
లకలాకుశలకులాల కులపారావారకళానిధిమండల మండ
నాయమానోర్వీమండలాఖండసత్కీర్తివిభవ మండితగుండ
యశ్రేష్ఠినామార్యకులసంజాత శ్రీమద్వైష్ణవసిద్ధాంతోద్ధార
కాద్దంకితిరుమలతాతాచార్యవర్యశిష్యప్రశిష్యవట్టివేళ్ళగోత్రో
ద్భవ అయ్యనకోటతిరుమలశ్రేష్ఠితనూభవ ఆంగ్లేయభైషజ్య
కర్మచాతురీధౌరేయ సరసకవితానికాయ విద్వజ్జనవిధేయ
పార్థసారథి శ్రేష్ఠినామధేయ ప్రణీతంబైనశుద్ధాంధ్ర నిర్వచ
నకావ్యంబును సత్యవిజయనామాంకితంబునునగు హరిశ్చం
ద్రోపాఖ్యానంబునందు చతుర్థాశ్వాసము.

శ్రీ

—* పంచమాశ్వాసము. *—

| సిరివెలఁదివలఁతియొంపున్। నెరసిన వేల్పనుచుఁదండ్రి నేరమిఁదర
పన్। బొరినుడువుసోఁకుఁబోఅనిఁ। గరిగాఁగంబమునఁబుట్టి కాచి
న జెట్టీ॥ 1

|| వినువాఁకయులలరవళికిఁ। బినుపడుక్రొన్నెలుఁగునుడులపన్నికవె
లయన్। విని చెమ్మృకండునికొడుకి। య్యనువున నాగొంతిచూలిక
వ్వలికతయున్॥ 2

.|| అటుల మోసంపుటాసాదియవ్వాజీగు। విలిచి, కొనుమునితన చేతిపా
లసుఁబులుసు। మదురువుపనంటిగదురింతగదురనొసఁగి। వెంటఁ
దెమ్మన ఱేఁడు వెన్నంటెఁగంటె॥ 3

క॥ ఎగ్గనితలఁపఁడుమదిలో। సెగ్గంతయునందఁడేవఁజెందఁడొకింతే
సిగ్గొందఁడుబాపురే! తన। యగ్గలపున్ నిజము ప్రతినయదియెట్టి
దొకో॥ 4

మ॥ సిరిమున్గోల్పడె, నాలనంబుఁదోలఁచెన్, సీమాటినిన్ విల్చె।
చ్చెరఁబట్టెన్ వెనుబుచ్చె,గట్టువడిగాసిన్ గాశినేఁడొకఁడు-గా।
బరికెన్ దానును మేనునమ్ముకొనియేవంబైనకర్జంబులన్।
దిరుగన్ మేకొనెఁగానియాఁకొనఁడొకింతేఁబొల్లునేజాడలన్।5

క॥ వెడలిహరిశ్చంద్రుండటు। గొడగరిముదలన్ మెలంగిక్రోలఁగఁదా
నే। కడఁబెట్టుమన్నఁగల్లా। కడనిడియెత్తుకొనుచవఁగడువడిఁజ
నుచున్॥ 6

సీ॥ పచ్చినెత్తురువాఱు పసరంపునంజుడులాఱఁగట్టిన జంపువాఱు
త్రాళ్ళు। ఇడియుండిగసికలకీడ్చి చాఁగఁగ నేల నెండింపఁబఱచిన
యెద్దుతోళ్ళు। ఎఱచియొల్చినబోరయెమ్ములుఁ బుఱ్ఱియలేదింపఁదు
నిఁగిన గేదెకాళ్ళు। గోఱజంబెడసిపోఁగనిడ్డగుండెకండెనకాయ
దొమ్మలు నెనడువాళ్ళు। ముడుసులెడనెడఁగలములకడపుదడపుఁ। దో
లుమురియలకొండొంటి తోడఁబోరు। మొఱసడంబులుఁగఱకుట్ల
కొఱగుగ్రద్ద। బోరువలఱంతుగలుగుగొడారిపెండ॥ 7

గీ॥ పిఱుతివియకద్దికడుపులోఁ బ్రేవులెల్ల। వాతికే తేరఁజేయువివ్వచ్చ
మయ్యు। నైఁచియమ్మురిత్రోవగోసంగినంటి। కొంకకటవానియి
ల్వొచ్చికొలువుగుదిరి॥ 8

చ॥ తెగుబడికీరువెత్తుకొని త్రిప్పుటో, చచ్చినయూరియెడ్లనూ।
దిగలనుగూడి మోసికొని తెచ్చుటో, వీటనుగస్తుపోవుటో,।
నగరునవెట్టిసేయుటలో, నమ్మినబంటయి వీరబాహురేఁ।
బగలనకోలగించి నెఱపన్దగుకర్జములెల్లఁ జేయుచున్॥ 9

ఉ॥ వెండియునొండురేయిముఱి వేసటదోఁపఁబరుండి తన్నుమా।
లండొగిఁగాళ్ళుబట్టుమన, లంపటవోవఁగనజ్జలొత్తుచున్।
దొంగొరుగాకయుంటఁగని తోరమునకఱ్ఱజమొందిమూరిఱ్ఱన।
ట్లుండిమనీనిదీమసపుటునిఱ్ఱఁదలంపునఁబిల్చి బాపురే॥ 10

ఉ॥ వస్తులఁజికఱ్ఱఁడేకఱటిపాట్లకుఁజొన్పినఁజొచ్చుఁగాని తాఁ।
గస్తివడండులొచ్చనఁడు కాదనిరోయఁడు ఖిన్నుఁబోఁడు పై।
బిస్తుదలంపఁడాదవిడిప్రేలఁడు తూలఁడు నాఁడునాఁటికిన్।
పిస్తుసెలంగినాపనువుఁ జెట్లలబెట్టిమఁడవ్యోనెంతయున్॥ 11

గీ॥ తమకపడి గాధికొమరుండు తాను జెడ్డ। కోఁతివనమెల్లఁ జెఱిచె నాఁ
గొందరి తాను। జెడునదియుఁగాక నన్నును జెఱుపఁదలఁచి। పంచెఁ 12
గాకున్న వీని నోడించు టెట్లు॥

ఉ॥ పటికిఁ దాననుం దలఁచె, నెట్లొ తలంచెను బోతొలంగకే।
నేటికి వచ్చితిన్, ముదలనేర్పడ వచ్చితిఁ బోకడంగితా।
నేటికిఁ బంచె, నిట్టిపని కెంచక పంచెను బోవ మెఱుంగకే।
నేటికి రానొడంబడితి, నెవ్వహి నాతని పద్దుదీర్చుటల్॥ 13

ఉ॥ మంచిది గాధిపట్టినుడి మానక వీనిని గాటనుండఁ బం।
పించెద, లేనిభీతి గుడిపించెద, గాములతోడుపాటు జెం।
దించెద, రేఁబగళ్ళ నరునించెద, నొంచెద, ఁజేతనైనదాఁ।
కెంచెద వంచనల్, పిదప నింతకు నోర్చిన నేమి సేయుదున్॥ 14

క॥ అనితలఁచి యపుడె తామే। లోఁగినటులన్ను సలిలేచి కూర్చొని
ద్రోలన్। దనకాళ్ళొత్తెడు తేసిన్। గనుఁగొని యిట్లానతిచ్చె గా 15
రముదోఁపన్॥

మ॥ మదిని న్మెచ్చితి నన్మితిన్ గరము, నామాటొప్పనివ్వేటికా।
టినరిన్ గాపయి వీరదాసుఁడన వత్రిల్లంగఁ బేరంది, బె।
ట్టిదమొప్పన్ మును గాటిసుంకమును బాటిన్ దండి, పీనుంగుకై।
పొడఁబేర్పన్ నెలవిమ్ము, పొమ్ము, నిలువ చోఁగొమ్ము నా చేగుదెన్॥
16

క॥ అనితన చేగుదె నొసఁగినఁ। బనివిని యానడికిరే యిఁద్రాఁబడుది
ట్టం। బున్నఁ గదిలి యూరివలకడ। గనువచ్చితు పాసి వెళ్ళఁగు గదురఁ 17
గనెమటన్॥

సీ॥ కటికచీఁకటికితోడ్తోఁగమిక్కుటముగాఁ గ్రమ్మఁగ్రొంబొగరాజి
కనలుసొదలు। సొదలఁగాలికరంబుసుడిగొనినరముల బిగినీర్ణిలేచె
డిపీనుఁగులును। పీనుంగలనుగాఱి పెలుచఁజుయ్యనమంటలనుబొ
ట్లుగాఁబడు నెనడుజిడ్డు। నెనడుజిడ్డఱచి మెక్కనపోతరంబుననఱ
చెడికొఱవిదయ్యములతఱుచు।తఱుచుబొఱియలఁదోఁడెడువఱడు
పిండు। తీండ్రగుండ్రలుగొలుపుకోటండ్రదండు। గండుపోఁకుపిసా
సులు మెండు నెంచు! వఱలఁజూడక్కి వెఱగొల్పువల్లకాడు॥ 18

గీ॥ తలఁకకటఁజొచ్చి, కడునిట్టతాటిపగిది। నుండునొకపోఁకుఁదడవి
యొవండవీవు।తలఁపనా చేతఁబడిన వేతాళుఁబోలు। పోఁడిమియుఁ
బోలికలుఁగన్న వాఁడవనుడు॥ 19

మ॥ అనరుల్లంబునఁగాఁడఁగన్గొనుచు నయ్యాతొల్తసీచేతఁజ।
చ్చినవేతాళునితమ్ముఁడన్ వెడఁగునై చేతాఁకునన్ గొంతనే।
నునుసీతోననినీఁగిపాఱికడకింమన్ పోఁకుపెన్మ్రాఁకునన్।
ధణినై నిల్చితినయ్యన్పయిఁచు వేతాళుండు నా పేరునన్॥ 20

మ॥ అనుడున్ జంకకురోరియిద్యోడకు నేరైనింకఁబీనుంగుఁదె।
చ్చినమోమోడక కాటిసుంకమును జేసేవారిచేదండివె।
నక్కనిటన్ గాల్పనొప్పూడ్పనో నెలవొసంగన్ వీరబాహుండున।
న్పనిచెన్ జూచి తెమచ్చమీగుదియ, చేవన్ దాల్పనాకిచ్చెఁదాన్।
21

ఉ॥ కావుననీవునన్ గడమగాములు నెల్లరు నేఁటినుండి నే।
నేవహినానదెట్టుమనొయేమఱకట్లు మెలంగికర్జముల్ ।
వావిరిఁజేయుటొప్పు, నిఁక వాయపుఁబోకలుసాగిరావుముం।
దేవలనొప్పఁజెప్పితిసుమీ, పఱిమార్చ్చెదఁబ్రాలుమాలినన్॥ 22

క॥ నాపుణ్యబుద్ధి యెఱింగితి। దేవరయానతి మెలంగి త్రిమ్మరిపను
లన్। గావింతుమున్న మీచే। హావడి బడితప్పి మంటిననినుదుష్పుట
యున్॥ 23

మ॥ సరెనాకియ్యెడఁగా దియుంపుటకు నోజన్ మీఱనీవిప్పుడే।
దరినెత్తౌతమగంబు వేగనొకటిన్ దాపించుమన్నన్ వెసన్।
బరువౌ బండలు వాఁడు దెచ్చియిడియప్పైమున్నుఁ జౌకంబుగా।
విరిపిన్ బోసి మెదించి మంచియను గావింపంగ తాఁడవ్వలన్॥ 24

ఉ॥ దానిపయిన్ మెలంగినలు కట్లుగనుంగొను చెవ్వరెప్పుడేన్।
బీనుగుఁదెచ్చి రేనిఁగని పేరెమునన్ జనికాచిసుంకమున్।
బోనియకందియవ్వెనుకఁ బూడుపొ కాలుపొ చేయనిచ్చుచా।
పాణసి తేనిఁదాఁగొలిచి పాయక కాటిని నిల్చి యెంతయున్॥ 25

గీ॥ తలఁక కొండలెల్లఁగన్నులు లిగికూరు - । టుడిగి తెఱగంటి కలిమిఁ
దానుండఁదనకు। కలుగనుండెడు తెఱగంటిగద్దెపదవి। చిన్నెలవి
మున్నెకనుబడమన్నె తాఁడ॥ 26

గీ॥ అప్పుడటఁ జంద్రమతి దానుహంసనారి। పేరఁ బరఁగుచు జిన్నికో
మారుతోడఁ। గాలకౌశికు విరిబోఁడికలహకంటి। తమకియ్యై పెట్టు
కట్టుదిట్టముల మెలఁగి॥ 27

సీ॥ కాలఁ జూపించిన కర్జంబులను జేతఁ జేయుచు వనటమైఁ జికిలి పొకిలి
తనకూర్మి పెనిమిటి యునికిఁదాఁ దెలియమిఁ గంటికిఁ బుట్టెడుగాఁ
గనేడ్చు। యెడకింతయో రెంబువడయమిఁ గొడుకుఁదానాఁకటిక్కం
గదనడలిభడలి। మురిపెంబు మెయిఁ బెంచి ముద్దాడవలసిన తనపట్టి
వెతఁగూర్చి తలఁగి కలఁగి॥ యెట్టకేలకుఁ దనప్రాంతే యిట్టిదనుచు।

నెంచిమఱితన్నుఁ జానూఱడించుకొనుచు। నొకఁడు నాఁడొక యేఁ
డుగా నొకఁడు యేఁడు। గడపుటయుఁ గాంచియటఁ గాలకౌశికుండు॥ 28

మ॥ ఒకనాఁ డాపయి లోహితుండు గదిరి రానోజన్ దగన్ బిల్చియుం।
జికదోఁపన్ జిఱు బుగ్గలన్ నులిమి గాసిల్లంగ నున్నాఁకటిన్।
నికటంబొప్పఁగఁ బట్టియీడ్చి యవురా నీయీడు వారందఱూ।
కొఱక చెయ్దుం బొనరింపఁగా మొసవి నీవోయింటఁ గూర్చుండుటల్ 29

మ॥ తెకతేరన్ దినియెన్ని నాళ్ళిటులఁ బ్రోదిన్ గాంతువట్లొప్పది।
విఁకపైవస్త్రులతోడ నెల్లపుడు వోయిన్ గట్టివేఁ బోకఁద।
ప్పకయెం దేఁజని పుల్లలాకులును దబ్బల్ వేళ్ళికట్టెల్ తొలం।
గకతెమ్మంచు నదల్ప నాఁడవుడు పేఁకన్ జెందివాపోవుచున్॥ 30

చ॥ చనియపుడింటఁ బ్రాఁచిపనిఁ జక్కటిదీర్చెడు తల్లినింగనుం।
గొనితను గాలకౌశికుఁడు గొట్టినవైనము దెల్లదెల్పినన్।
బనవికరంబు సారెదన పైఁటచెఱంగునఁ బట్టికన్నుదో।
యినిదడి యొత్తి యొత్తుకొని యొత్తెడునంగదనంగలార్చుచున్॥ 31

చ॥ నిను, బసిపాప, లేనిసువు, నేరిమిఁ దేఱనిచిన్నిపోఁడనిన్,।
గనుఁగొని కాలకౌశికుఁడు గట్టడిఁ బెట్టి కడింది చెయ్దుఁ బొ।
ప్పనఁదనవోరె టూడె, నకటా నిను నేని యిసంబు నేసియు।
న్గనుఁగొనకున్న నోర్వ, నికఁ గానని నెట్టుఁ బుత్తునన్నరో॥ 32

మ॥ చికటారిన్ గయిసేసి మేననగలున్ జిన్నారిఁ గైకొల్పి, కొం।
కక తేజీపయినుంచి లెంకలిరువంకల్ గొల్వ మున్నింద్రు రా.
నికరాఁడానసివాఱు వోవు పనిన్ నేఁటించి రాకత్మిక।
ఱుకొనన్ గాంచిన నీవు నేఁటికొక పాఱున్ గొల్వఁ బాలైతివే॥ 33

గీ॥ అనయమున్ద్రిమ్మరిఁగలుములనలరుపదవి। నోలయుగరితనఁబుట్టక యొరు
లపెట్టు। పోఁతలకులోఁగుపోరవిపుట్టువంది। పోఁడిమినడంగునా
కేలపుట్టితయ్య॥ 34

చ॥ అని వెతవేఁడివెచ్చ మదినాఁగకయుబ్బుచునంతకంతకున్।
బనుపడువంతగ్రుక్కఁ గొనపట్టిరొయింతకుఁబాలునానతిన్।
బనివినకుండఁగాదతనిసన్నొనరించుటపాడి, తండ్రి, యం।
చనువుగబుజ్జగించి తనయుకున్ నఁజేర్చికొమారుబాళినై। 35

ఉ॥ కాలియపిండునుండియును గండుఁబులుంగులదండునుండితో।
ల్వేలుపుదాడినుంటియడవిన్ గలదండిమెకాలనుండియొం।
డాలరిమూఁకనుండి చెడుగందనియట్టుల నెల్లవేల్పులన్।
దాంటి ఖేఁటిపట్టిచెయిఁదాయెతఁగూయిగట్టియాడటన్॥ 36

ఉ॥ తోరము జాలువాఱ నువోయిఁదొరంగెడునట్టిబోట్లుఁదా।
సారెచెఱంగునన్ మడిచి చక్కటిముద్దిడిమోముమోమునన్।
జేరిచియన్నగోసరఁజెట్లుఁగొలంకులుగట్లుఁబుట్టలున్।
సాకువలున్ దలంచియొటజంకెదవోపవిలంబునాయనా॥ 37

క॥ అనిహఱియు గొమరునడవికి। ననుపఁగమదిరాక చేతులాడక తం
డ్రీ। యనిపులపొఁషుచుచఁగానఁ। జనుతడుపుండార్ల వెంటజతప
ఱచితమిన్॥ 38

గీ॥ అన్నలాఁగపీనినని పెదమీవెంటఁ। దోడుకొనుచు నేగితోడితెండు।
మున్ను నెన్నఁడడవి తెన్నెఱంగినవాఁడు। గాఁడు నేఁడుగ్రొత్తక
రము మెమక॥ 39

క॥ అనిపనిచి, తరలుకొమరుని। వెనుజను, ఁదనినిలచు, నదిగొ వెడలె
డునని ముగ్ధనుఁగొను, మరలును, మఱిమఱి। వెనుదిరిగికనున్, గ
ర్ంబు వెనుగొను, మగుడున్॥ 40

గీ॥ మగిడికనుచూపుదనుకకో మారుఁగాంచుఁ। గాండివియంతంతపోడ
మసకలనుజూచుఁ। జూచికంటికిదవ్వైన నంత వేచు। వేచిసైఁచ
నితమి వేఁడి వేఁగు నేగు॥ 41

గీ॥ ఇటులనాహంసనారితానింటికరిగి। పనులొనర్చుచునపుడప్పుతన
కుఁదోఁచు। చెడుగుఁజిన్నెలఁగనియేమిచెడ్డపోసఁగ। నున్నదోయం
చుఁబొగలుచునుండెనపుడు॥ 42

క॥ పనిగొనికనుకనియునుమదిఁ। గనరనరును బెనఁగొనంగఁగౌశికుఁ
డాలో। ననెవినుకలికంటివలం। తినిదక్షుకుఁబిలువనంపితీవసమె
నయన్॥ 43

క॥ మునుపావేలుపుదొరకొ। ల్వునను హరిశ్చంద్రుబొంకుఁబొరయిం
పవసి। ష్ఠుతితోడఁబ్రతినచేకొని। పానరిచితిన్ వెతలువాఁడుబొం
కండెంచున్॥ 44

ఉ॥ ఆఁచితిరాసిరుల్, మఱియునాఱడిఁబెట్టఁగనైనవారిఁబ్రే।
రేచితినాలుఁదానెడయ రేచితి, లోఁచితి, లొచ్చుఁజెయ్యులన్।
వేఁచితి, నేఁచితిన్, దడవు వేచితి, జూచితి, నుల్లమూఁచితిన్।
ద్రాఁచితి, మాయురే! తనదుకట్టడియొట్టిదొ, బొంకఁడేమిటన్॥45

చ॥ పలికినలాగొనర్పమినిబైసుకదప్పుటెగాక మోనపున్।
వలఁతులునల్పురంపుఁదలవంపులునున్ నగుబాటుచేటునున్।
గలుగును, నన్నుఁగావలసికాఁదగుఁజెట్టలనాకుబాససై।
నిలబడి నేఁడునాప్రతిననెక్కొనఁజేయఁగనీకుఁబోలదే॥ 46

క॥ నీవాకొండలనేనినె। ఊవేంద్రపువిసముసెగలఊంపిల్లైడుపే। రా
వడికోఁజలఁద్రాఁచం। గావలఁతివి, పెఱలదెంతకలఁచఁగనీకున్॥

క॥ పనివినెద వేనిఁ జెప్పెద। వినుము, హరిశ్చంద్రు వెలఁది వెతనిపుడీవ్వి।
టనుగాల కౌశికునియిం। టనువరవైకలహకంటితవతవకిరవై॥ 48

గీ॥ ఊడిగంబులా నర్చుచునుండియుంటి। పుడమి వేల్పానతీ వేల్మిపుడక
పోఁపు। పానికతుంగలఁ దెమ్మనితనకొమారు। జన్నిగట్టులజతఁబం
చియున్నదిపుడు॥ 49

చ॥ కనుకయిదే మొడంబుసుమి, గ్రకుఱ్ఱ ననీపుడేరికీయెడన్।
గనుపడఁగి కాననొకకట్టనొపుట్టనొడాఁగిలోహితా।
స్యనిఁ గెడపంగమాకొనుము, చొప్పటిమైపిని వానితండ్రిషి।
న్ననఖిగుపీఁగితాను బ్రతినన్ విడిపట్టుఁదొలంగుఁదక్షకా॥ 50

మ॥ అని నన్ దక్షకుఁడంతవట్లైయని యొయ్యన్ బాసి తామన్నగో।
వణపున్ దాల్పులువోవు తెన్నెఱఁగియవ్వే పేగియందొకెఱ డన్।
బొనుఁగున్ గంమవన్స్ట్రఁ గాంచియటవైపున్ జూచియా చెట్టుక్రిం।
దను బుట్టన్ గనిలోహితున్ గఱచు చేఁతన్ నిల్చెనప్పట్టునన్॥ 51

శా॥ ఆలో వెల్వడిపాఱుబొట్టియలతో డైలోహితాస్యుండుమై।
దూలన్, హజ్జలుగంద, మేనఁజెమటల్ దోతేరఁగా, ఁగూకటుల్।
వ్రేలన్, మాటికినూరుపుల్ నెగయ, డప్పిన్ డస్సి, యోలంబులన్।
సోలింతల్ వడనిల్చుచున్ బడలికిన్ జూఁకించుచీతీరునన్॥ 52

సీ॥ పుంతలగనిమలఁబొలములఁబడి పిల్లకాలువలను మెట్టచేలు దాఁటి।
వడదేఱనటమగ్గిగుడినొండుఁగనియంచుఁదడ వాఁగిచని కాలిదారిఁ
జీలి। ఒలుకులకొకయింతవలకడ తెరువందిపోలి మేరగడచి దాపొ
లముఁదటిసి। గుబురులొపొదలనుగుట్టలు జలజలను లివ్వాడినొడడు
న్నాట సెలలు॥ నేలకందెడుకొమ్మలగ్రాలు చెట్లు। పానికతుంగలు

తెల్లనుబోదపట్లు। నరవలును బుట్టలోలముల్ గరువుగట్లు। నాకు
లలములుఁ గలుగు చిట్టడపిఁ జొచ్చి॥ 53

చ॥ వసుగుల దేమొ కౌశికుని వాలక మోసుటి వేల్పు సేఁతయో।
నిసువని యేఁడు తక్షకుఁడు నిల్చిన చోటిక యేగి నాత్రిలిన్।
బొడగని యంచు నాకులను బుల్లలుఁ గోయుదమంచు నయ్యెడన్।
విడిసిరి, లోహితాస్యుఁడును వెన్బడి త్రోవయలంత వ్రాలుచున్ 54

గీ॥ అచటఁ గెంఁజునఁ గొలఁకు నొండరసి డాసి। దగసనఁ గనీరొకించుక
త్రాపినాఁగడి। నాత్రి మొదలునఁ దల మోపి మాఱు చినిమర। వోవుట
యు లేపి వడుగులు వోదుమానిన॥ 55

చ॥ పౌనికను ద్రేళ్ళి కట్టియలుఁ బుల్లలు వారలు సేకరించిప।
మ్మి చదదిపూచి తాఁబడయమున్ దఖి నాకుల నాత్రికొమ్మలన్।
గనుఁగొని నికిఁ యుంమకొనఁ గానటఁ దక్షకుఁ డుండు పుట్టపైఁ।
దనకిఁడి కాలునూదక యిదండ నొకించుక యొత్తైన త్తజిన్॥ 56

శా॥ పుట్టన్ వేచిన తక్షకుండపుడు నిప్పుల్ గ్రక్కు బల్ క్రేవ్వఁడపున్।
సట్టాగ్నుల్ నిగుడన్ మరీనఁబడగన్ నిత్రించి తెకొల్టుచున్।
గట్టుల్ బుసకొట్టి క్రొవ్విసపునాలల్ దేర్చి క్రేఁగోఱలన్।
నాట్టన్ బెట్టఁగ లోహితున్ గఱచె, నన్నాయంచు నప్పప్పుడున్॥ 57

గీ॥ కాటువడి సోలె నాత్రియుఁ గాలెఁగాని। త్రాఁచు పని విని వచ్చియా
రాచపట్టి। నన్ని గొనఁ జాలదయ్యెమున్ దన్నునటుమఁ। బనుచునె
డఁదల్లి యొట్టిదివనలని డెనో॥ 58

క॥ వెఱచఱ వియుపుసు మెఱకరు। లఱుతన్ బెను విల్వలోహితాస్య
ని బెలుచన్। గఱచుటయున్ సుగ్రైయ। స్మృతిపోడవడఁగుటయుఁ
గాంచి మరలె డుఫ్రానిర్న్॥ 59

మ॥ అలరాపట్టిఁ గలంచియచ్చెరువుగాదా! త్రాఁచుకాటండియున్।
బాలివోఁ గల్లవిసంబుఁ దిన్న నెలదాల్పున్ బోలియొక్కంతతా।
సాలసెన్ గానిమ ఈమిగాఁడరయుఁడీ సొంపిల్లునై కెంపుఁజా।
యలువోవజ్జలు గాజు వాఱవు మొగంబా వాఁడు దోఁకొంతయున్। 60

ఉ॥ ఆయతపాటు జేసినఁ దినాఁగ నిజాలిఁ గొనూరు పీనిము।
నాఁయనహంస నారియిటకన్పుచు నేమని కాఁపుగొల్పనీ।
తాయత రెట్టఁ గట్టి దొతప్పక తాఁకిన త్రాఁచుకాటుఁదా।
వాయువుప్చితోంటి చెలువంబునఁ గ్రాలెడుపీనిఁ గంటిరే॥ 61

గీ॥ ఇప్పుడొల్లవోయెఁ జెప్పరిల్లనొకింత। తడవువట్టుపీనితల్లి కెఱుఁగ।
పఱపనురవుసునకుమాఱి నాలసింపఁగ। నడనుగాదటంచుఁ బదఁద
లంచి॥ 62

క॥ కడువడినిండ్లసుమగుహుచుఁ। దొడిఁబడనఱపెడలనొకటఁ దొలిను
డులుగవు। ల్చైడలఁగ మిడియలఁబలుకుచు। నెడనెడ లోహితుని
చందమెన్నుచుఁ ద్రోవన్॥ 63

సీ॥ ఇంత సేపటికిలోహితుఁడు దాఁగఁ జేరు, గఁళ జేరినఁ నలక్రై కాంచె
నేమొ। కాంచితానొంటరిగానున్న కతమునఁ గళవళపడి వెఱఁగం
దెనేమొ। వెఱఁగందియింటికి మఱలుచో నెఱుఁగ మిదడబడి తాఁ దా
రిదప్పెనేమొ। తప్పివేఱొండుక్రంతను జేలి నఁ అపునస్టంపుట
డవిఁదాఁ దరిసెనేమొ॥ యింతకాంపాముపిస మెకిఁగంతుకొనె
నాఁ। యేమొకో, వానిమనవెంట నెడపకనిచి। తోడి తెండ నెనయ్య
స్మృతోడనిప్పు। డేమనుచుఁ జెప్పఁ గఁగునంచు నేగ వేగ॥ 64

చ॥ వడుగలుపీఁళ్ళికిర్ మఱలివచ్చిరె, క్రుంకెడుఁ బ్రొద్దు, దూఱిలున్।
దొడుకులువచ్చె, రాఁడిఁకను, దూపిలిప్రుకెఁ నొత్రోవఁ జికెఁ నో।

కొడుకనిమాటికిన్ దెలిపికొంతపడన్ దలసాలనంది, లో|
నడఁగనితాప్తిఁ జంద్రమతియప్పుడు కన్గొనుచుండియంతలో॥ 65

సీ॥ మసకలైకనదవ్వుపోసఁగ నేర్పడరానిపాడవుల వడుగులపొడ
పుఁదలఁచుఁదలఁచికన్మూఁచుపు మేరలగొంతవోడకట్టుమెఱకన్లఁగని
వత్తురనుచు నెంచు| నెంచియంతంతకు నే తెంచువారలఁ బసఁగఁ
గన్గొనితనపట్టికరయు| అరసిడగ్గఱుమూఁకఁబోరిఁ గొమారుఁడు లే
మి వెనుజికెర్గనోయంచు వెతఁగలంగుఁ| గలఁగిడాసినవడుగులఁ
గాంచితండ్రు| లారలోహితుఁడేఁడనియడుగవడుగు| లడవడులు
వోవుచునుగుండెలవియవాని| యునికిఁ దెలుఁగును జెప్పనయ్యో
యటంచు॥ 66

గీ॥ వెఱఁగుఁబాటున మొనటికినటుకఁబడిన| యరఁటివహినిట్టనిలువు
నకొరగి నేల| సోలి వ్రాలివితాకందిసుంతదెలసి| హాకొమారాయ
టంచుఁ బేరాడఁబనవి॥ 67

క॥ నేలందడవుచు బ్రాఁకుచు| వాలుంగసుదోయినీరువఱదగొనన్
లో| జాలిమునుంగుచు దేలుచు| హాలెమునవరందిలోహితా
స్యాయనుచున్॥ 68

క॥ పడిచేష్టడిబడిఁగళవళ| పడిచిత్తనుబొమ్మవగిదిఁబడినుడిసేతల్|
విడికొంతవడికి దేరొఁ ని| కొడుకాకొడుకాయటంచుఁగుందుచు
దనలోన్॥ 69

చ॥ పెనిమిటి బాసియున్నవెత పెంపునఁ గ్రాఁగియునీకతంబునన్|
దనివగపార్చియుంటి, దరిదాపిఁకనెవ్వరునాకు, నెవ్వగన్|
మనుగడఁబుత్త్రు, నేకరణిమానుమునివ్వగ, దండ్రి, నిన్నునా|
తనకలిపుచ్చుముట్టునెడఁదగ్గఱిమొంతతలంకితోమదిన్॥ 70

క॥ అనిపలువగలఁ వగలఁ। బన వెడియాహంసనారిఁ బదరికరంబుఁ
గనలిపరుసంపుఁజూటుల్లఁ। గనుఁగొనియక్కలహాకంఠి గసగు
చుఁబలికెఁ॥ 71

శా॥ నాకానే ర్పెడపీవగల్ తవళి కానా! పట్టిమున్నేడకో।
పోకఁ దారిచినీవునుఁ సురుఁగుచొప్పుఁ వేచిప్రెబ్బొత్తి, న।
య్యోకుట్టుం బొడపుద్వ్యము క్టైననినన్నూటింపఁగా నేడ్చుచుఁ।
బోకిళ్ళఁ బడునీ తెలంగెటుఁగుమఁ బో, యోసితొత్తాయిఁకఁ 72

మ॥ పనిపా టెయ్యదిఁ జేయకిప్పగిడఁగు వ్యాడంబునఁ దేఱినిం।
డినయింటఁ మునిమాపునఁ జెడుగు వాటిల్లంగ వాపోయినఁ।
మనుకొందించెదనోరు మూసికొని యెంచుఁ బోకనీ చెయ్దికిఁ।
జనునా నాకడసాగి రావివి, గరాసా, హంసనారి యనఁ॥ 73

చ॥ అనయముఁ బోకిరి, కన్నకడుపొటఁ గొమారుపయిఁ దలంపులోఁ
బనుపడియంతకంతకునవారిగవంత నెలర్ప, ఁబాఱుతఁ।
గనుఁగొని యాపె కొళ్ళపయిఁ గ్రాఁచు వెతఁ బడియానటఁ ననుఁ
గొనకొని కాచినాయడిగికోలునొసంగ వెతల్లి మ్రొక్కెదఁ॥ 74

చ॥ అడవిని బాముకాటువడియక్కటమ్రాలియనుంగుఁ బట్టి పెం।
పెడ లెడ్చుఁ దల్లి, యెడవిస మెక్కొనొ, యొక్కకమున్నె యీడకుఁ।
దడయక వానిఁ దేఁ బనిచి దక్కఁగు మందులు మన్పఁ బోసినా।
యెడ రెడరింపఁగాఁ గొమరు నిచ్చినపున్నెముఁ గట్టుకొమ్మనఁ॥ 75

మ॥ మును నాపెన్నిటి వేఁడుతైగడన సొమ్ముఁ బెట్టి జట్టిఁ నినుఁ।
గొని తెచ్చెఁ మఱి దానివడ్డికిఁ కఁగాన్పుఁ మన్పఁగా వెజ్జురాఁ।
బనుపఁ జేసెపసిండి వెచ్చమునకుఁ బ్రాల్మాలకీ నేఁడుపుం।
దొనరింపఁ దగు! బాగు!! చెప్పినవి నాకోయమ్మ లాండీ, బళా!!! 76

చ॥ వడుగులఁగూడి వేల్మి నెఱపన్ గొనఁ దెమ్మనిపంప. వారివె।
న్పడిఁబడి రాక బల్మిడిసి పాటునఁ ద్రుళ్ళుచు నుండఁ బట్టక।
ప్పొడవడు నీకొమారుఁడటఁ బుట్టలగుట్టలఁ జెట్టుఁజేమలన్।
బడుకుల నెక్కి నేటికటఁ బ్రాఁకెడు పుర్వులఁ జిక్కి నేటికిన్॥ 77

గీ॥ అడవిఁ బుట్టలఁ గోమలనడరుపాప। గమికి మునుము న్నె వాకట్టుఁగ
ట్టమైతి। మదిగదా మే మొనర్చినయట్టి తప్పు। తప్పులోఁగొనిమ
న్నింపు తల్లిమమ్ము॥ 78

క॥ అనియుల్లసములనుల్లముఁ। బని కెడుములుకులను బోలు పలుకులు గదు
రం। జెనకియును నెట్టకేలకుఁ। కనికరమొదఁ గొంతదొనుకఁ గాని
టువలికెన్॥ 79

చ॥ బ్రతుకని బిడ్డ బారెఁడిఁకఁ బల్మరు వానిగుఱించి యేలొకో।
వెతపడెదిట్లు ముందొసఁగు వెజ్జట లేఁడు కొమారుఁ జూడఁగా।
మతకరియాసయున్నదొరిమాన్ బను లెల్లనొనర్చి యేమిటన్।
గొతుకులు వెట్టకీ వెడలి గొబ్బునఁ బ్రేపునరమ్ము పొమ్మనన్॥ 80

గీ॥ సంజవడదివ్వెలుంచిపసాపడంగఁ। బ్రొద్దునకువండి వారిచిబోన
ముంచి। మంచములఁ బ్రాల్చియయ్యాలు మగలునిదుర। వోవుదనుక
నువరవుడముల మెలంగి॥ 81

చ॥ వనటఁగలంగి చంద్రమతి వైశ్యమపట్టినిఁ గాంచుఫ్రానిఁదా।
రొఁకనినకడిందిచీఁకటిని గొంకక యన్నిసినొంటిఁ బెన్నిటన్।
దనమదినిల్పియత్తలఁ బెత్రాణయుఁదోడునుగాఁగలోఁగఁ గ్రాఁ।
గినవెతముంజి దారు లెఱిఁగించిన దారినిబట్టి యేగుచున్॥ 82

గీ॥ సైఁపరానివంతఁ జఱియలఁ బట్టియ। టంచుఁ బిలుచు నిలుచు ననరుఁ
జెనుచు। కవులఁ దవులుమాఱురవలినున్నాఁడని। వించుఁ గాంచు
ఁబలవటించునెంచు॥ 83

సీ॥ గుట్టల గాలించుఁ బుట్టల నాలించుఁ బట్టీయటంచు లోఁ బలవరించు।
పుంతలఁ బొడగాంచుఁ వ్రంతలకడఁ బొంచు బిడ్డాయటంచు రాఁ
బిలువ నెంచు। సీమలఁ బరికించు నేమల దరిసించుఁ గన్నతండ్రీయం
చుఁ గలవరించు। గరువులఁ బఱతెంచు దొరువుల కరుదెంచు హాకో
మా గాయంచు నాలపించుఁ। దఱిసికనుఁ గొన్న చోట్లకుఁ దరలి మ
రలు। నెమకు నెంచును గానక నెగులబొగలుఁ। గొడుక యెందేగి తే
యని గుందుఁ గందు। నేమి సేయుదునని నేల కెఱఁగి యొఱలు॥ 84

క॥ అలుఁగుల వెలుగులఁ గలుఁగులఁ। బలుఁగుల నెలుఁగులను జిలువప
లుగుల రోయుణ। గొలఁకులఁ గెలఁకుల నొలుకుల। కలఁకుల వలఁకు
లను డాయుఁ గానక యెందుణ॥ 85

సీ॥ కరలార నీటిజక్కరలార మీరైనఁ జూపరే నాముద్దుపాపనిందు। దరు
లార చెంచుచొదరులార మీరైన నరయరే నను గన్నయనుఁగునిం
దు। మఱులార రేయిద్రిమ్మరులార మీరైనఁ గానరే నా మేలికందనిం
దు। గడులార మెకపుసంగడులార మీరైనఁ గంటిరే నాకూర్మికాన్పు
నిందు॥ కొమ్మలార నిరాబారికొమ్మలార। మావులార నెఱాగాడ్పు
మావులార। దారులార జగాజడదారులార। పడనున్నాఁడొ యె
ఱిఁగింపరే కొమారు॥ 86

సీ॥ పొదలలోనిసుమంత మెదలిన నాయనాయని డాసి నెమకి లేఁడను
చు మరలు। సెలలను నులివాడు జలజల నాలించి తండ్రీయటంచుఁ దా
ఁ దడవి తెరలు। చఱులమువ్వులు వెట్టు గుఱకలఁ బాటించి యన్నాయ
టంచుఁ దానరసి యొఱలు। కెలన మ్రాఁకుల గూండ్లఁ బులుఁగుల రొద
విని యయ్యాయటంచుఁ దానడగి తెరలు॥ నంతకంతకుఁ బట్టి పైనల
ముమరులు। హెచ్చఁబడి సొమ్మసిలుఁ దేఱు నిచ్చ నెరియు। నుదిల గొను

వేఁడు త్రైచూచు నొల్లఁబోవు। బిచ్చవడు లేచు నిలబడు వెచ్చనూ
ర్పుఁ। బొగులు వోలోపి తాయని పొక్కి పొరలు॥ 87

సీ॥ కటికత్తైమీరు నాకన్నతండ్రి నడంచి విందొనర్చితిరే మొవిను చరేల।
కట్టిఁడులైమీరు పట్టినాపట్టిని దిని నారొయది నాకుఁ దెలుపరేల। నె
నరుఁబోకార్చియాఁకొ నిమీరు నాకూనను లిమి మెక్కితిరే మొను
డువరేల। కరకరి మైమీరు గని నాకొమారుని సొరిది భ్రమింగితిరే మొ
చూపరేల॥ కడిఁది పసిదిండులార సింగంబులార। మెగపురాగొం
గలార యొమగ మొగంబు। పులుఁగుగములార మీరు నా సిలుగు దొ
లఁగఁజూపరే నేఁడు నా ముద్దుఁ బూపనించు॥ 88

క॥ అని తా మెగములగములన్। గనుపులఁ గనుములను, వలలగనులన్
వొనలన్। గనుఁగొను నెందున్ గానక। మునుకొను పేరెడరుఁ గడ
లిమునుఁగున్ మునుకున్॥ 89

క॥ మఱియున్ బైకొను నెగులున్। వఱదన్ బడి తెరలఁ దేలి వనటకుఁ దు
దిగ। బ్బెలుఁగకతొరఁగుచునపుడపు। డెఱకువమఱకువలఁ గలఁగి
యిట్లని వనరున్॥ 90

ఉ॥ కానఁగదయ్యనిన్నిపుడు, కట్టిఁడి రాలిది గాక తల్లియా।
నా! ననునీకడిందియెడకంచిన దెంత తెగించెనింక నే।
దీని మొగంబుఁ జూడ వెనుదీయక తారొక్కనుదోసమంచు, నీ।
లోనఁ దలంచి యీరములలోయలలోఁ గికురింపదొఁగితో॥ 91

ఉ॥ లేక, జగంబులన్ సవతు లేని జగాసిరిఁ గన్న రాచక।
న్నాకు ననుం గుఁబట్టినయి, నాడిక లేలెడువాఁడనయ్యె, నే।
నీకడనొక్కపాటు నికినీకొని లేఁక గనైతినంచు నో,।
రాక మొఱంగితింతక నరాయనరానను గన్నయన్నరో॥ 92

శా॥ అన్నాపున్నమచందమామనగునీయందంపునెమ్మోమునా।
కన్నుల్ చల్లనడంగనెంతొమెలమిఁగ్రాలంగనుంగొంచుఁబై।
బన్నంబుల్ మదినేర్చనెన్నివడినన్ బాటింపనేనకటా।
కున్నానన్నిటుబాసిపోయదవెనాకున్ బ్రాపుఁబ్రోపేరికన్॥93

ఉ॥ లాయ, నుసింగితింతకనలాయను, నింకనుదోఁపరాదబే।
లాయనులేకడించునరులాయనుగన్నడసేయఁగంద్రిమే।
లాయనునేపరింపనగులాయనునింతటియొల్లఁబోకలే।
లాయనురాచబొట్టియనెలాయనుబాయఁగఁగోరెఁలాయనున్
94

మ। అనుచున్ గ్రంతలవ్రంతలన్ సెలలలోయల్ గాంచితానెందునున్
దనకందన్ బొడగానమిన్ నిగుడువంతన్ దోఁగిముఁగ్రోయుచున్।
జనుచేదోయొకయీరెలుంగువిని యాచాయన్ గనుంగొంచుఁబె।
ల్చనబూతంబులునకఁలున్ గొజలువోజల్ చూచుచందొకెఁడన్
95

మ॥ కనుచున్ గుట్టకొకింతదాపాలముప్రకన్ వాఁకఁదాగ్రాణఁగ।
గ్గోనిమున్వ్వాడ్వాలుదెల్పినట్టియలపుల్గుల్ చూచికన్గంటనం।
డనుజెట్టొకఁటిగాలిబూదియయియుంటన్ డాసియాచెంతనొ।
య్యనఁబుట్టన్ గనియాడఁదెర్లువెతమైవాలోహితాయంచుఁదాన్॥
96

చ॥ అడఁగినమట్టిబూదిపయినజ్జలుమోవఁదలాఁపిపుట్టగా।
నడరనొకింతఱొమ్ముపయినజ్జొకయోరకువ్రేలనేలఁజే।
పడియరమోడ్పుకన్గవనెపంబునఁగూరిఁనవానికైవడిన్।
బడినకొమ్మారుఁగాంచిపడెఁబట్టుఁదొలంగినబొమ్మచాడ్పునన్॥97

క॥ పడిమైగుఱచియొకించుక। వడికిన్ దెలివొందియిచ్చవడికొమరుని

పైఁ। బడి మోము మోముఁ జేరిచి। తడవుచు నెద మోముకొనుచుఁ దల్లడపడుచున్॥ 98

చ॥ జడిగొని కంటినీరురలి జాలొలొన నేడ్చుచు వ్రాలి కేల్లవన్।
గెడయొనగూర్చి గ్రుచ్చి యొడికిందనకందను జేర్చి మేనము।
స్సడుచుచు నంతకంత వెతదూకొనసొమ్మునింగిపోలెన।
య్యెడరునఁగన్న తల్లికడు పెవ్వహినోరిచియుండునకటా॥ 99

క॥ తని తెలిసి మొలుఁగు రాల్పడ। మునకుచుఁబుడుకుచును గాళ్ళు మొగ
మున్ జేతుల్ ।గని వెచ్చ లేమికయ్యో। యనిపొగులుచుఁ దండ్రియా
సలడఁగించితి వే॥ 100

క॥ అనిమఱి మెయినుసురులుగల। వనిముకుఁ జెరవులను గెలుసనువుగ
నిడిక। గ్గొని వేచియేటికీవల। వనియాసలు, చనినవారువత్తు రెమ
ఱలన్॥ 101

గీ॥ అనికిొమారుని పైవ్రాలియాందవ్రాలి। సెరగుసుడి గొనఁబరికించి
సేకరించి। యడఁచినను మాటికుప్పొంగి మొడఁదగ్రుంగి। పేర్చియే
ర్చెడు వనట మైబిడ్డఁగూర్చి॥ 102

ఉ॥ నాయనుఁగా, తొలంగఁదగు నాయను, నన్నిటుడించి యేగనొ।
నాయనువంత పైఁచఁగల నాయను, నకట ప్రాపిఁకేదియ।
న్నాయను, వేల్పుఁదోడుపడె నాయను, నొంటరినైతి నయ్యొకు।
న్నాయను నింక నేమనుదు నాయనుఁ బైఁబడి నాయ నాయనున్ 103

క॥ వడువుల వెనుబడి వేలిమి। పుడకల నెపమున నువచ్చి పొనుపడియడ
విన్। బడికడకు నెట్టి వెతపాల్పడతివిరా!తండ్రి! విలువపాలై యొం
టిన్॥ 104

క॥ పదినెలలుమోసినినుగ। న్నదినిడుపనిపాలుసేయనా! తుదకక
టా। యదవదనేకోజనోములు। మొదలన్నోచితినొయ్యవ్వియుమూఁ
డకయున్నే॥ 105

ఉ॥ హాయనుజూడవేమిబరువాయనుబల్కవదేలకూర్మిప్రో।
వాయనుమోనమూనమురువాయనునన్నలరింపకున్నఁబ్రా।
వాయనునాయలంతవినవాయనునర్మిలిముద్దొసంగలే।
వాయనుగాననీకునిరవాయనునావెతఁదీర్పవాయనున్॥ 106

గీ॥ అన్ననిన్నుగన్నదదియొక్కటియగాని। పెంచిగారవించిపెరిమ
ఁజేసి। గోముసోముఁగాంచనోమనైతినినాఁడె। గొంజనైనవెల
యుఁగొంతమేలు॥ 107

సీ॥ పుట్టినప్పుడునిన్నుఁబొడగాంచినిడుమన్నివెలయుదువనిరిజోస్య
లుకొమార। పొత్తులనుండనీపాలుపెంచిపేరుపెంపులఁగందువనిరి
పెద్దలుకొమార। మువ్వంటులటుపోకమున్నెనిన్నని కొలంబెలరిం
తువనిరిపాఱులుకొమార। దొఁగాడునాఁడె నీతులకింపుఁజెలు
వెంచిగఱువయౌదనిరి యందఱుఁగొమార॥ అక్కటావారిపలు
కులనైనఁగొంత। పెనుపుఁగనవైతిమనవైతినసదనైతి। నింకనే
మందునిఁకముందునెటులమందు। నన్ననీవంతనెట్లోర్తుఁగన్నతం
డ్రి॥ 108

క॥ హా! నెలకెల్లతేనిగ। నేనినుగాంతునని యుంటినిట్లాయెఁగటా।
తానొకటివలఁపదైవము। దానొక్కటిసేయుననుట దలకొనెని
జమై॥ 109

క॥ పట్టీపట్టములేలన్। బుట్టియునీవిట్టులడవిఁబుట్టలఁబడ్డుకున్। గుట్ట
ల్పబడనీనుమఁటన్। గట్టిఁడియలనలువయెట్లుగాఁబ్రాసెనయో 110

మ॥ నెలఱా బంతిబవంతి మేలుమగఱా నిద్దంపుఁగీల్తాఁగుఱు।
య్యెలఁద్రాల్గంటులుజోలఁబాడఁగడుహాయిన్ గూరుఱ్ఱనీవెట్లుమ।
వ్వాలుగోండ్రింపవఱళ్ళులార్వవెఱపున్ బోకార్చియీకాఱుకో।
నలఁదెన్నుంటివదెట్టులోర్చెనోడలన్నానీకు నేఁడీయెడన్॥ 111

ఉ॥ వానియదల్పులన్ బరువువాఱుచువచ్చి చెఱంగుఁబట్టియు।
మ్మానను గాలకౌశికుఁడుహావడిఁగాఱియఁబెట్టి వేసవన్।
గానకు నేగి వేల్మికగుకష్టలఁదెన్ను నెనంటివయ్యనా।
తోనిపుడేల చెప్పవదితూలితొడీలితొ ప్రూలిదోరితో॥ 112

సీ॥ పలుగుఱాలెకఱ్ఱమంపిలనుండియీవిందుఁబలుగుఱాలెకఱ్ఱమంపి
లితెనేఁడు। మనుజేంద్రదొరలమన్ననలందఁగలనీవుమనుజేంద్ర
దొరలమన్ననలుగంటె। వాలమ్ములొద్దఁజేపడఁబ్రోవుగనునీకువా
లమ్ములొద్దఁజేపడెనె నేఁడు। మరమునజముదాఁడిఁబోరయంగఁజె
నుపొందిమరమునజముదాఁడిఁబోరసితిపుడు॥ వాఁగునడపులఁబెం
పునుబడయఁగల్గి। వాఁగునడపులఁబెంపునుబడసితిపుడు। కడిఁదిరా
క్షితుడకు నెకఱ్ఱరణిన్నైనఁ। దనరెనని నేఁడు తనివొందిచని తె
తండ్రి॥ 113

సీ॥ నాయనాయన్ననన్డాయంగఁబరువెత్తి యొలమిముద్దిచ్చువారెవ్వ
రింక। ఎటకేగితన్నఁగౌఁగిటకాగి యాడఁబోయితినంచుఁదెలుపు
వారెవ్వరింక। గిలిగించిపటచిచెక్కిళ్ళగుంటలుదేరనవ్వినవ్వించు
వారెవ్వరింక। చుంచుమవ్వమనన్నజుణిఁగిదవ్వాలకేగియొలరార
ఁబలుకువారెవ్వరింక॥ ముడుకొనర్పకుమనవినఁబోకుఱ్ఱపలుఱ్ఱ। లె
లయసొగయింపఁజేయువారెవ్వరింక। గురువువాఱుచునావంత
కొంతయింక। నెలమిననుఁబలుఱ్ఱరించువారెవ్వరింక॥ 114

మ॥ అనితాఁబల్కుచుఁబిదియింకనుసురేలా, బొందిపొందూడ్చ తే।
యనువంచూనియటంతలోఁదలఁచిమున్నస్మంగనన్ గొన్నబాఁ।
పనిజూటాడినదాననౌచుఁగొలకున్ బాలౌదుఁగానంచునెం।
చి నెజన్ బట్టికిముందొనర్పఁగలయాసేఁతల్ కరంబెన్నుచున్॥ 115

చ॥ కనలుచుఁబేర్చియక్కలహకంఠి, కొమారునిచొప్పెఱింగిప్రే
పునఁదనురక్షటంబిటకుఁబుచ్చెను, దామసమయ్యె, నింతలో।
మనిఁగినవీనికింకఁదగుమంబరపున్ బనులెల్లఁదీర్చి వేఁ।
జనఁదగునంచు లేచి వెసస్సైఁపమిఁజేడ్పడి వ్రాలి నేలపై॥ 116

గీ॥ పలవరించుచునొక్కింతయలవరించు। కొనినదిటమునఁబూనిమూఁ
పునఁగొమారుఁ। బెట్టుకొనిలేచియటఁగూఁతపట్టు నేలఁ। గనలుసొ
దలుంటఁజూచియక్కడికినపుడు॥ 117

సీ॥ ఉరకహరిశ్చంద్రువరఁకులనలయించి చెందఁగాఁగ్రమ్మకౌశికునిస
డిరెయొ। చెలిచంద్రమతిచెంమ చెట్టలఁగని వేల్పుముగుదలువడుజాలి
ముష్మరంబో। చెనసిలోహితునిమాకొనినతక్షకునింకఁజలపెట్టఁ
దవులుదోసంబు పెంపొ। పితహరిశంద్రుని వెతనొంపఁదొడరినయి
లమి త్తినుఱకువకలిమినింపొ। నాఁగఁజీఁకటినిండనానడికి రేయి। న
డలుడడబడనిట్టూర్పుగడలుకొనఁగ। వెతగరంచఁగఁగనుదోయి వెల్ల
గొనఁగ। పడువలను దారెఁసడవుచుఁపరలివుంచు॥ 118

ఉ॥ త్రోపడిగాములొండొరులెదురొక్కనిపిన్నలఁదిన్నమత్తులై।
నేపుననార్పజాపులవిరొల్లెడలంతిలఁబొంతబొత్తులన్।
గోపునదోఁడునక్కనుమికూఁతలుగ్రందిలఁబుత్తెలెందుఁదెం।
దేపలుగాఁజెలంగవెలదీకొనుకాటినిడాసిగాసిమై॥ 119

గీ॥ ఆఁపుగొను రెండుచేతులమూఁపునుండి। డించియక్కనఁజేర్చితం

ద్రీయటంచు। మునుకుచునునుంగు మోమున మోముఁదార్చి। యా
లపించుచుఁబట్టి మేనలముకొనుచు॥ 120

సీ॥ అపరంజితూఁగుటుయ్యాలలోఁబవళింతగన్న మేనాయిటియన్న
తొల్లి। కప్పురాల హారంగుఁగనఁబ్రోదిఁ బెంచినకూఁకటులా
యివికూర్తిదిఱుత। కడియంబులోలయనఁ గాఁగలించి మొగంబుని
విరినచేతులాయివికోమార। మరియునందెలుగ్రాలఁబరువుపాటి
నదిట్టియడుగులాయివినామననుఁగుఁబట్టి। మేలిమిబవంతినగరుల
జోలవాడి। యేమదాముల పెనుపునకెడసి నేఁడు। చెన్నువిడికాటి
సౌదబ్రుంగనున్ననిన్నుఁ। గాంచియెట్లోర్తురానుఁగన్నతండ్రి॥ 121

గీ॥ అనికొమారుని నేలపైనునిదిపనవి। కెలనియొలుకులఁగడకొఱవుల
నుదెచ్చి। చేర్చికుఱుప్రోగుగాఁ జేర్చిదిఱుతనుంది। దిచ్చిడఁగఁజేతు
లాడకసేగిఁదోఁగి॥ 122

క॥ పట్టినా కేటికినిటు। పుట్టితివొక పేదయింటఁబుట్టిననీ వె। ప్పట్టునన్నై
నన్ సిరిఁజే। పట్టిసుగంబొదవబ్రతికిప్రబలింతువుగా॥ 123

గీ॥ కాలకౌశికుఁడేమనికసరినిన్నుఁ। గాటికనిచెనొయమ్మాటదాఁటకీ
వు। వేళ్లికకట్టెలకనివీడు వెడలికడకుఁ। గాటికేవచ్చితివి నేఁడుకన్న
తండ్రి॥ 124

మ॥ అనిచెక్కుల్ జెయిఁజేర్చిమాటికిఁ గొమారాయంచుఁ బేరాడఁబే।
రోరనుచంతంతకుఁబొంగిపొర్లి తెరలై క్రుయ్యింపఁగాఁ దెగ్గుపం.
తనుగన్దోయిఁదొరంగినీరురలిప్రంతల్ గట్టఁగాఁబే రెలుం।
గునవేడ్చెన్ వినిజాలిగాములటగోల్గోలంచు వాపోవఁగన్॥ 125

సీ॥ ఆయేడ్పునులివప్పుడటఁ గాటికాపరియైన హరిశ్చంద్రుఁడాలకించి।
నివ్వెఱవడిచూచియెవ్వరీనడురేయినను గన్నబ్రామివచ్చినదియి

టకు। మఱియునీయలుకుఁదు తెఱఁగారయ వెలందియెలుఁగు గాఁ
దోఁ చెడిఁగలఁకదీఱఁ। జనిచూచివత్తుఁగాకని లేచి మొలదట్టివ్రేలు
గనీబునవాలుఁబోదివి॥ గుదియమూఁపుననిడికొని గుంటినుండి।
దుముకుసింగంబుగమకంబుదోఁపఁదనదు। తమగముననుండివడి
దూఁకితమకమునను। పొదలమంటలవెలుఁగునఁగదలిముంచు॥ 126

సీ॥ కేలుకెందమ్ములఁగీలుకొల్పినమోము పాయలైదొరుఁగుకన్దోయినీ
రు। వాపోవఁగెంపారువాలుఁగన్నుంగవ విడినేలఁబడిపొర్లునిడు
దకురులు। చన్దోయిపైసుంతజాఱుపైఁటచెఱంగునొలయువేంద్రం
పునిటూర్పుసెగలుఁ। బగిలిబీఁటలువాఱినాగిలినకెమ్మోవికయిదో
ఁపవెగచుడగ్గుత్తికయును॥ నెఱియమాపుడుపుట్టంబునెవ్వఁబొర
ల। మవ్వ్రబుంగిననెమ్మేనుదొరయఁగెలనఁ। బేర్పుసొదనిడ్డతనము
ద్దుబిడ్డఁగూర్చి। పలవరించెడుచెలిమ్రోలనిలిచిమఱియు॥ 127

క॥ తనుఁగనుఁగొనిమదినివ్వెఱఁ। గునునళుకున్ నానగడలుకొనఁబైఁట
చెఱఁ। గునుజక్కనొత్తుకొనియాఁ। గనిజాలిన్ బలవుగరితఁగనియి
ట్లనియెన్॥ 128

ఉ॥ ఎవ్వతవీవుపేరునెలవెయ్యదియానడురేయినొంటిమై।
నెవ్వగవచ్చితియ్యెడకు, నీపసిపాపఁడెవండు, వెండివీఁ।
డెవ్వహిద్రెళ్ళెదాఁచకవియెల్లనిజంబుగఁదేటతెల్లమిన్।
జవ్వని తెల్పునాకనినజాలిఁగరంచెడునెల్లుపెంపునన్॥ 129

క॥ అయ్యాయేమనినాతెఱఁ। గియ్యెడనెఱఁగింతు సిరులకెడమైపడి—
నేఁనియ్యూరనొకరుపాఱుత। కొయ్యనవరవసుచుఁబన్నులొనరు
చుచుండన్॥ 130

శా॥ ఆలోఁ బాపసి పీని నాకొడుకు నేఁ డాయింటి పాఁబుండులో।
జాలిన్ బోకడ వెట్టి వేల్మిదిమగున్ జడ్డూడ్చి తెన్నుంచుఁడా।
వాలాయంబిడి కానకన్నఁ జని వేవన్ బాముకాటంది, యి।
య్యాల్యాలాఁ పేడెను జేఁరు జెంపులిఁక నేలా గ్రావాఁతలిట్లుండఁగన్।131

ఉ॥ ఈ రెవరయ్య వేడ్క మెయి నెయ్యెడకో యసివాఱువోవుచున్।
గూరిమిదోఁప నామ నెలుఁగున్ విని వచ్చిన పున్నెపున్ నిరా।
బారులరో, తలంది వెతఁ బాపఁ గొమారుని పీనినున్న నే।
తేరిన గాము పెద్దలరో, తెల్పరె నా మది వంతఁ దీర్పరే॥ 132

చ॥ అలఁతులరే నొకారు తెలుఁగారయ, నాపటనికొ మారుమీ।
వలఁతితబంపు బల్మినో, యవారిగఁదోఁచిన కూర్మి కల్మినో,।
కెలయుఁగసొమ్ము దేఁబ్రతికింపరె, యొప్పరికింపకిప్పుడ।
ర్మిలి నుదినింపరే, కనికరింపరె, నాకుయిలాంలకింపరే॥ 133

చ॥ అనవుడు తేఁడువలుకు విను మా విరిబోఁడి రొసికొ మారునిన్।
మనుపఁగ బంపు గన్న రుసి మన్నియగాను, మొఱాలకించియి।
చ్చను జెలువారు కోరుకుల నాఁ సంగెడి క్రొన్నెల దారి గాను, న।
న్ననుఁగొని యిట్టు లేటికివగన్ మరటిల్లెమనింపు వేఁడుతై॥ 134

చ॥ గొడగరిపీర బాహుఁడిడుకొల్వా నరించుచుఁ గాటిసుంకమున్।
బడయుమ, వీరదాసుఁడను వాఁడ, హెతారము మానికాటికా
సిడిసొదఁ జేర్పు. కాసిడకయేకిసురింపుచు నీసబంబుఁ జి।
చ్చిడనిటుఁ దెచ్చితే! పడఁతియొంతటి తెంపరిదానవారయన్॥ 135

చ॥ తెలినవృ గాననిన్విడి దితిన్ మాటియెరయి రేనిఁ బూసియి।
స్తుజుఁగలి వాలుఁ బైఁబఱపి త్రుంపనె, మాటలిఁ కేల పెచ్చు, క్రొ।

చ్చఱనిటవాఁటిపాటికనొసంగు మొసంగని చోసబంబుతో।
మఱలుమనంగఁ జంద్రమతిమన్నియఁగన్గొని వేఁడుకోలునన్॥ 136

ఉ॥ ఏనొకయయ్యయింటఁబని కేర్పడి చెప్పినయూడిగంబులన్।
మానకొనర్పనప్పటికిమాడ్చెడు నాఁకలికింతయోరెమున్।
గానకయెన్నియే వెతలఁగాంతు, నిఁకెవ్వహిమాడఁదెత్తు,న।
య్యా, నిఁక పేదరాలనెటులైననుమన్ననసన్నుఁ జూడరే॥ 137

క॥ అనిమఱిమఱి వాఁచారుచుఁ। దనయునుఁగుఁగొమారు సబముఁగడవు
చుమది నె। కొఱనువనటఁదొంటిసిరిపద। పిసినప్పటి లేమిఁ జలఁచి
వెగచుచు నెంతేన్॥ 138

క॥ అనుగులకుమడుగులిడుచున్। బడిదీవుల తేంద్రుగొల్వఁబరువడిసి
రి.బొల్లడరెడునొడయనిబుడతకుఁ। గడకానునొసంగఁగడకుఁగఱ
వయ్యెఁగటా॥ 139

మ॥ అలవున్ బేరిమి నేఁడు సంద్రములు మైరెమిఱుమాఁడెంపుమా।
న్నెలుగొల్వన్ దమసీసకంపుమగఱానిద్దంపుఁ గ్రొండాలుని।
గ్గులునివ్యాఘులుహజ్జదోయికొసఁగన్ గొల్వైలలిన్ గ్రాలురా।
నెలపూఁబట్టికి నేలచేరెడకటా నేఁడింము లేదయ్యెనే!॥ 140

క॥ అని వెగడుపడుచు, నయ్యా,। కనికరమొక యింత నెడఁదఁగడలుకొ
నన్ నా।న్ననిమన్నింపరెతడవ।య్యెను పాఱుతముదల మెలఁగనేగఁ
గవలయున్॥ 141

చ॥ అనవుడునుజ్జవోయిమొవతకఱటయిచ్చెలి, యెల్లురూపునే।
వినికనియున్నయట్లుసరవిన్ మదిఁదోఁచెడి, నీపెచందమో—
వినవిననాతెఱంగుఁదలఁపించెడి, నింతటికొకఱపోలికన్।
దనరెడువారలెందఱో, కతన్ ననుబోలినవారలెందఱో॥ 142

మ॥ అని డెందంబున ఱల్చియవ్వేలఁ దిచాయన్ జూచియావిత్తైలం।
గున వేయేఁడులుపిన్నపైఁబొరలియెల్లున్ బోవవాపోవఁజ।
చ్చినవాఁడేత్రైలవచ్చునే, యుడిగినీసేగిన్, వడిన్ గాటిమా।
డనిటన్ బెట్టుము,పాడియకఱటికలీడన్ జూపనే నెవ్వఁడన్॥ 143

క॥ పనుపరిని,వీరబాహుని। మనుపరినిగఁగొలిచియతనినున్ననిటనే।
ననుపరిగనుందు,ఁదగవున్। బెనుపరినా? మాడవదలి పెట్టఁగమఱి
యున్॥ 144

మ॥ కొలమున్ బెంపు వెలార్చి,పేరునువడిన్ గూలార్చి,యాకొన్నయ।
ప్పులకున్ బట్టనకోర్చి,పట్టి వెలఁదిన్ బోకార్చి, నేఁడిట్టులీ।
యొలికిన్ గోసఁగిఁగొల్చి, గాము తెవతో మారాటఁబోరాటవ।
ట్రిలునా కెకఱడిపాడియున్ నెనరుజోటీయేటికీచాటువల్॥ 145

మ॥ అడరన్ వీఁడిపు డేఘసంద్రములుహాస్యైక్రాలుమాగాని నే।
లెఘరాసింగపుముద్దుపట్టియనియాలిన్ బలిఱతీవట్టియొ।
కుఱఘురాకల్మి వజీరుదే వెరివినీకున్ వీనికీసుంకపున్।
గడకాసున్ జెయిఁజేర్ప లేమి తెఱఁగున్ గన్గొనిజంబెట్లగున్॥ 146

మ॥ కొతుకింకేటికినీమపేదఱిమినాకున్ బొత్తుగాదింక, గు।
బ్బెత,సుంకంబిడినీకొమారునిసొదం బేర్పం దెఱంగెంచుమి।
వ్వెత మొప్పన్ బలవింప నేవిడుతునే, వేమాడకున్ వాసినీ।
కుతికన్ గ్రాలెడుతాలి నేనినిటనాకున్ జేర్పుతావిచ్చెదన్॥ 147

గీ॥ అన్నుఘుబిట్టులిఱ యీాలువుఁదనము జేసి। పెనిమిటికిఁదకఱ నాతా
లిమినుకిఁ కేరి।కగుపడఘదితండ్రునా చెల్వుఁడకటయొట్టి। సేగికిరవయ్యొ
ననిసొష్మసిలియెఱింగి॥ 148

గీ॥ ఓహరిశ్చంద్రనీపట్టిలోహితాస్యుఁ। గూర్మిఁగనుఁగొనుతొల్లి నీకు
ఉపుదోయి। నరతినిమరించి నేఁడిందు నాదవఁబడి। కాటిసోదమిఁ
దఁగూరుకుగన్నవాని॥ 149

చ॥ అనితనలోనఁదేరి తెరలైపయికుబ్బెడువంత పెల్లునన్।
గనుఁగవనీటిబొట్లురలఁగాదురటిల్లుచుఁ గేలుఁగ్రుచ్చి పే।
ర్చినసౌధనుండిమొత్తితనచిన్నకొమారుసబంబునాదటన్।
బనిమిటియుంజవోయిపయిఁబెట్టిమొరంగి మొఱంగి యంతయున్॥
150

క॥ చెలువునియునికిఁగనుంగొను। కొలఁదికి మదినెరియు నెగులుగ్రు
య్యింపఁగనోం। జలిమైతోలుతటిరాసిరి। తలఁపునకున్దట్టబి
ట్టుదల్లడపడుచున్॥ 151

సీ॥ మిసిమిగుజా మొకరాలనడరునీతమగంబుదీపిమానికపుగద్దియమెనీ
కు। ప్రీలికకావికవిడిరాలుసిన్నెరుల్ వీచఁగానిడినసీవిరులెనీకు। క
నలుకార్స్రోదలనుబోనలునీకొఅకచ్చులేలిన చేదివిటీలెనీకు। కొ
జవోవఁజేయునివ్వజళుల యార్పులు తగుగాణకైతసందడులెనీ
కుఁ॥ గాంచనివ్వెజగొల్పునీగాముతెవలు। కన్నుసన్నలమెలఁ
గు వేగరులెనీకుఁ। గరమువివ్వచ్చమెనుపునీకాటిమిట్ట। విరివిసిరుల
కునిరవైనవీడెనీకు॥ 152

సీ॥ పనుంగుగుమిమీఁద నెలరారునీవిందుఁజీనుంగు గమినేడఁజేరువడి
తె। నగరులలోనమన్ననలందునీవిందుడగరులలోనఁజెంపగలవిడి
తె। సాముపట్టులబల్మిచేమించునీవిందుగాము పట్టులకల్మిగలిసిమని
తె। మంతులచదరూనిమలయు నీవీసోఁకుఅంతులపదరానిఅవ్వ
గంటె॥ కలిమినేడుకడల్లకివ్వాలివిలాతి। వలఁతి తెవనుండికప్ప

ముల్ వడయురాచ। మేటిప్రోవరివైయీూవుకాటికావ। రిగమెలం
గితె, హానల్వయగడు చెల్లు!॥ 153

ఉ॥ ఆయెలరాదునైనెలువనాయురక్షించునసంబు పేరుపెం।
పాయుడివో నిరాచబలమానవతొందనిరాయసంబునిం।
పాయెదిరింపరానితిరునానెఱతేగపుఁదెంపులెల్లన।
య్యా, యిపుడెంమవో యెననియంగపెల్లుననంగలార్చ్వడున్ 154

మ॥ కలయుంజూచితలంకి తేఁడెఱుక చిక్కన్ కూలిహానిక్క మో.।
కలమోాయియ్యది, యెనెవండ, నిటనేఁగాటన్ గదాయుండుట్।
చెలియెవ్వర్తుక, వీఁడెవండనుచుఁ జేసేనెంచిచొప్పంతయున్।
దెలివిన్ గన్గొనసోలికొంతవడికిన్ దేరొంచుఁ బేరాదమై॥ 155

గీ॥ కొడుకుపైప్రాలి పదఁపడిగ్రుచ్చియెత్తి। కొంచునక్కనఁజెక్క
నఁగూర్మిఁ జేర్చి। మోముమోమునగదియించిమున్మరించు। నడలు
నవొరంగుకన్నీరుజడిగొనంగ॥ 156

సీ॥ కొలమును నెగడింపఁగల మేటి కొడక వైకలిగితివనుకొంటిఁగా కొ
మార। పెనుపొందరాచకల్మిని మేలుబంతి వైక్రాలుచ వనుకొంటి
గాకొమార। ముదిమిఁ జిక్కిన నాఁడు మున్నునా కాదటఁ జేకూర్తువ
నుకొంటిఁగా కొమార। మున్నెన్నఁడో మాకుఁబున్నెంపుఁబదవికిఁ
గతమౌమవనుకొంటిఁగా కొమార। పుట్టుచెలువంబుఁబోకార్చి
ప్రోదిమురిది। రాచపెంపూడ్చిపున్నెంపురహిఁదొలంచి। పొదలు
నాకోర్కెలెల్లనుబదటఁబుచ్చి। యేపరింపఁగనను బాసితే కొమా
ర॥ 157

మ॥ అనియెంతేఁబలవించిలోనెఱుకచొప్పాలోనఁబాటిల్లఁగ।
గ్గొనియెల్లామదినిల్లు మేద్పడితి, నాకున్ వీరబాహుండు చె।
ప్పినకగ్గంబటియేది, నేనిపుడు వానిన్ జేయుతీరేది, యం।
చనరన్ జీకటిఁదెల్వి ప్రొస్థుబడిఁ బాయన్ జేసి తానంతటన్॥ 158

చ॥ అనుఁగుఁగొమారుఁగూర్చి వెతనందు వెలందినిఁగాంచియీవితం।
బునదురటిల్లనేల, చనిపోయినవారునుమళ్లివత్తురే।
యెనయఁగమిత్తిచేఁదవులు టెరికిఁదప్ప దెఱుంగుమింతకున్।
మనుటమునుంగుటల్ జగమునన్ మెయిదాల్పులకెల్లసాజమా॥159

చ॥ చినిఁగినవల్లెపోఁదోలఁచిచెచ్చెరవేఱొకవల్లెఁదాల్చున।
ట్లనయముబొందిడిందువడునప్పటికింకొకబొందిఁబొందుమేన్।
దనరెడునావి, యిందనుకఁ దాఁగొనియూడ్చినమేనులెన్నియో।
యెనరెడి, నట్టిమార్పులనిదొక్కటినేఁటికిఁజూడఁగ్రొత్తలే॥160

సీ॥ చిగురింపఁబులుఁగులచేనొక్కఁబడుటయు, మొగడువేసినవాడిమొ
క్కచెడుట,। వెలరారునరవిరివిడిగిపెంపాఱుట, విచ్చినవిరిదూయ
వీడిపడుట,। కాచినపూఁబిందెగాలిచేరాలుట, కసుగాయచీడచేఁ
గమిలిపడుట,। దోరగిల్లినఁబుర్వుదొలిచినఁబ్రీలుట, పండైనఁబ్రేఁగుదె
బ్బలనుబడుట,। ప్రిములమాఁగుటక్రుళ్ళుటమొదలుగాఁగఁ। గలుగు
దెసలతెఱంగునఁగడుపులోనఁ। గరుడుగట్టినదదిమొదల్ పెరిఁగి
పుట్టి। ముదిమిఁబడుదాఁకబొందికిమూఁడుఁజేటు॥ 161

ఉ॥ ఎక్కడితల్లిదండ్రులొ, మఱెక్కడివారొకొమాళ్ళు, సంతసైకె।
యొక్కఁడవచ్చి, కర్జమెనయన్ దమయంతటవారువారలున్।
ఒక్కగనూళ్ళకున్ మఱలుచాడ్పున, బొల్లగునీజగంబునన్।
ఒక్కటిఁబుట్టుచున్ మగుడఁజచ్చుచునుందుము మేలమక్కవల్ ॥
162

సీ॥ మన్నీరుకరువలివిన్నింగలములేను నెనసి దైవాఱెడియిల్లుమేను
ప్రాణమేనిచెల్లి వెంబడిడీననావికొన్నాళ్ళుండితటిదీఱునాఁటికెడ
లు। చెడెనేనిబొందియచెడుఁగాక యలయాపికెన్నండుఁజేటొ
కయింతలేదు।ఆపియుబొందియునరయవేఱ్వేఱుగఁగాని యొక్క

టియొప్పుగా మతలఁప॥ కట్టియలలోనఁ గాలునింగలమునఁగిడి। నో
లి మేనులనోల సెడుగాలిమాడిఱఁ। నమ్మితూఁడులఁగలయాఁకస
మ్ముకరణి। నావిబొంమల వేర్పాటునరయవలయు॥ 163

ఉ॥ కానసతంబుగాకొగిఁబొకారెడియిచ్చౌబొందికెట్టులే।
లా నెసులొంచెడింతజగమున్ వెడనట్టువసాలనాడఁగా।
నూనిన వేసపున్ జతనులొప్పఁగనుండిన రెండునాళ్ళనున్।
గాని తెఱంగులూడ్చితగుకర్జములన్ బొనరింప మేలగున్॥ 164

చ॥ కనుక వెడంగువై వెతనుగందకయీవిఁకపీనిమంబరం।
బునకయి కాటిమాడఁదఱిఁబుచ్చక చేఁబడ వేయుమాదటన్।
నినునిట నాపడంతియని నే వెుగ మోడినఁబాడిమే? నిజం।
బునలవీరబాహునికి మోస మొనర్చినవాఁడనౌదుఁగా!॥ 165

క॥ కావునఁజనినీపాఱుత। వావిరినీవడిగి వాతిపొలికఁగొనితె। వ్వా
వఱకువీనికగ్గికిఁ। దావీయఁగవలనువడదుతగవదియనుడున్ ॥166

చ॥ పెనిమిటిదెల్పు మేలెఱుకపేర్మికినిక్కఁపుఁగొల్వు సేఁతకున్।
దనమది మెచ్చి చంద్రమతి తద్దయు వంతనొకింతమానివే।
గనుజని వేఁడ్ర,రోఁగలహాకంఠియొసంగునొకొట్టవచ్చునో,।
యనితలపోసిపోమగిడియత్రిలిపట్టిఁదొలంగనొచ్చుచున్॥ 167

గీ॥ కన్నకడుపుగానఁగానుపునటుడించి। పోవఁగాళ్ళు రాక పొగిలినొ
గిలి। కొంతవడికిదిటముగొని వానినటఁదన। మగనికొప్పగించిమ
ఱలుటయును॥ 168

క॥ అక్కటయిందను కెన్నిన। తక్కడియుపములుగనన్ వితాన నెనని
పే। రక్కసమున్ వెక్కసమున్। గక్కసమున్ బడుచుగాధికా
న్వారేయిన్॥ 169

సీ॥ మొఱకువెండ్రుకలును ముదురుమీసంబును, గఱకునల్లని మేనుజూఱు
కుఁడనము। మొలదిండుబలపంబు సెలకట్టెములు బంతికత్తినోర
చ్చులుఁగలుగునొకఁడు। కన్నగానిఁడబాఁపుఁగలిమిమై రాఁబంచి
యోరియీరేయినియ్యూరితేని। నగరునకరిగికన్నము వేసి యొ
కఁడుటఁజొచ్చిలోపలిపైఁడిమచ్చునంచుఁ। గ్రాలుబంగారుదూఁ
గుటుమ్యేలనిమర। వోవురాపట్టిఁజంపియుబ్బుడుతయొడలి। రవ
ణములఁదెచ్చివచ్చు చంద్రమతియొడిని। వైచియచ్చానపైరట్టు 170
వ్రాల్పుమనిన॥

చ॥ గవఁకులఁజొచ్చి, వాఁడపుడుక్రంతలనకుఁడుచు, గస్తువారినిన్।
దవళిమొఱంగి, లోప్రహరిదాఁటి, బవంతికిలాఁగవెట్టి, రా।
తెవదొరలించి, కన్నమునఁదేఁకుచుఁ, దూఁటివటూరుఁజేరి, తే।
కువననువెంచి, యంతిపురికూటమునన్ నెలజాలమచ్చునన్॥ 171

ఉ॥ పొంగఱతోట్లదాదికడఁబొత్తులనిద్దురవోవురాకొమా।
రుంగనిడాసి, తానునెనరున్ విడి, కుత్తుకఁబట్టియొత్తిమ।
న్నింగొని, మేనఁగ్రాల్నగలనేరిమిదొంగిలి, తూఁటికన్నమం।
దుంగనిపింపకన్నవరుదోరములంబడిదాఁటిచయ్యనన్॥ 172

గీ॥ గవనులనుమించి లెంకలఁగన్నుమఱపి। యరిగియాప్రోలితలపీటినం
టివచ్చు। చంద్రమతిఁగాంచినమ్మికసరవిఁదోఁప। సరమఁగొనిము
చ్చిరుచునాపెచందమడిగి॥ 173

ఉ॥ జాలిఁగరంగువానిబలెసంతనదాఁనునుగొంతయేడ్చి, యెం।
తోలయకారిమాటతనమొప్పఁగఁదానెచరించి, తల్లినీ।
చూలికివాఖిపాతికయుఁజొప్పడదా? యిదిగొమ్మటంచును।
య్యాలరిదొంగ, సొమ్మువలదన్ననొడింబడవైవనంతలోన్॥ 174

చ॥ తరుణ మెఱింగి చన్నుఁడు పదాదిలి వేలు నిగుండె నీరుగాఁ।
గరఁగ నిసుంగు చందము దిగన్గొని వాచఱచంగ నారొదన్।
బరువడి లేచి దేవెరికో మారుసబంబును జూచి నివ్వెఱన్।
దొరిఁగి కో మారయంచు వెతతో కరఁట నొకరఁట నేడ్వ నయ్యెడన్॥ 175

గీ॥ ఉలికిపడి తేఁడు హెగ్గడుల్ దెలుప నెఱిఁగి। యాదఁగొఱవోయి త
ని దేరి యూరెకులను। బెలుచ రాఁబంచి బుడుతఁ జంపిన గరాసు। దఁబ
ట్టితెన్నని కట్టడఁ బనుపవాంద్రు॥ 176

క॥ నెలవరులై పొలపరులై। పొలయిక నెటుసందుగొందు పొంతలమ
ఱిపుం। తలఁగల నెలవుల నరయుచుఁ। దలపొలము నవల్ల కాటిదరి
నొకచోటన్॥ 177

ఉ॥ అంతకుమున్వెలంది వలడన్న నొడింబడవై చినట్టిసా।
ష్టాంతయు నల్ల కల్లరి నయంబుగ మచ్చ మెలర్పఁ జూపుచున్।
గ్రంతల వచ్చు నారెకులఁ గన్గొని రండి దెదొంగ చిక్కెన।
న్నెంతయు బేలు వుచ్చి వడి నేగెడు పట్టుకొనుండు దీనినిన్॥ 178

క॥ అనిపిలిచి తలారులక। న్ననఁ బోణిన్, దొడ్డఁగొన్న నగలన్ దాఁగ్ర।
న్నన నొప్పగించియుటఁ బ్రా। మినసందడిసురిఁగి కంచుమిం చైపఱ
చెన్॥ 179

చ॥ తలవరులాపయిన్ నిజముదబ్బు నెఱుంగక కావలంబునన్।
మలుచన వచ్చి యేయలఁతిదోస మెఱుంగని యల్లక్రొత్తడన్।
జెలిఁబెడ కేలుగట్టి కరిసించుచు వేఁబిడి కిళ్ళ మోఁమచున్।
సిలుగులు వెట్టుచున్ బెలుచ నెట్టుచు ముచ్చని చీరి తిట్టుచున్॥ 180

గీ॥ ఇట్లు కావళ్ళి హారలాయించుఁ బోణిఁ। బట్టుకొని గుంపుగుంపులై చు

ట్టుకొనుచు। విచ్చుకత్తులఁదోడ్కొని తెచ్చితమకుఁ। బెద్దయగుభీష
ణునిమ్రోలఁబెట్టినతఁడు॥ 181

చ॥ కనితనకోఱమీసములఁ గ్రచ్చఱఁదీడుచు లేచివాలుచేఁ।
గొనితలద్రుంతునంచుమదిఁగొంకక తానమకట్టిదీమసం।
బుననడిదంబుఁబైఁబఱుపఁబోవుచు నేటికితేనిమ్రోలఁబె।
ట్టినఁగసిదీఱఁదాముదల తేవనిడుంగదయంచునచ్చెలిన్॥ 182

క॥ పరుసనలాడుచుఁగొనిచని। యరుసుకడన్ నిలిపియిదిగొయరయు
ఁడునగరున్। బొరిఁజొచ్చికొల్లఁగొనినె। త్తురుకంమున్ జంపినట్టి
తులువఁబిసాళిన్॥ 183

క॥ అనితార్కాణగరాకొమ। రునిపైనిడినట్టినగలఁబ్రోవుగనటఁబె।
ట్టినఁగడుపెరియఁగఁదాఁజెలిఁ। గనినికరపు మ్రుచ్చటంచుఁగనర
నరెనయన్॥ 184

ఉ॥ కట్టెఁడిజంతయీనగలకై నెనరోసరఁదొట్లనున్న, లే।
బొట్టియ, నెత్రుకంము, నెఱిపొత్తులకున్న, నిసుంగు, ఁజంపితే।
పెట్టుకొనంగసొమ్ముడుగఁబెట్టనె, యింతటికాకొమారుపైఁ।
బెట్టినసొత్తునాఁచికొనిబిడ్డనటంతటమానవైతివే॥ 185

క॥ ఎంతటికొలకొడిగట్టితి। వంతిపురింపూఁగుఁదొట్లనలరెడు నిసు
పున్। గొంతొత్తియుసురులార్చితి। వింతసుఁజేయొట్టులాడె నేయి
ప్పనికిన్॥ 186

క॥ మగవారికంటెమగువలు। తెగువన్ వెసనాలురెట్లుదేరుమర్ఖి
చె। ప్పఁగఁబెద్దలకడవింటిని। దగనీయెడనద్దినేఁడు తార్కాణిం
చెన్॥ 187

క॥ పొలసురాలా యెవ్వగ। జాలిన్ విడియిట్టి కడిఁది చందంబునకున్।
బాలైతివీవు పొడగన। గోలవుగా వ్లజమునికోలవుపుడమిన్॥ 188

గీ॥ నినుఁగనుంగొనఁగొలజుట్టుకొనునటంచుఁ। గినిసియా ఘేఁడుభీష
ణుఁగనినిజంబుఁ। గానకాయింతితలను "నెద్దినెనన్నఁ। గొట్టము
నఁగట్టుమన్నట్లు" కొట్టఁబనిచె॥ 189

చ॥ పెనిమిటి కాటికాఁపరిగఁ బెంపఱుటాపయి, ఁదానునొకర్తె బాఁ।
పనికొలువంది ద్రెళ్ళు తనపట్టికిఁజిచ్చిడఁ గాటిసుంకమున్।
బనుపడకుంట, యాపఘుఁగ నారిలితన్దలవగ్గు రాచొఱన్।
ముని మెనటంచు జట్టునిదిత్రుంపఁగడంగుట నెంచితానటన్॥ 190

గీ॥ పేర్చుమంటలకును దోడుపిడుగనంగ। నలయునాకింకసడిదొశ్టె
నాయటంచుఁ। దలఁచితలవంచుకొనిలాఁతితలఁపుడకిర్। బ్రమాను
వడియున్నయాచంద్రమతిఁదలార్లు॥ 191

మ॥ వడిగద్దించుచుఁబట్టిగోసడచినొవ్వ న్నెట్టుచున్ ఘేనిక।
ట్టిడఁ దెల్పంజనివీరబాహుకడఁ బెట్టన్ వాఁడుగిట్టించుమే।
వడిఁగాటంగలవీరదాసుకడకా వాల్గంటిఁదోడొర్ంచుఁబ్రా।
మిడిసట్టించుచు సూరెలన్ దలవరుల్ మిట్టాడఁబోనత్తఱిన్॥ 192

క॥ బల్లిమఁడ్డైతానిఁకపైఁ। నెల్లరవినుగెంపుకొలపు టేలికపొడిన్। జ
ల్లగనే లెడువైనము। తెల్లముగాఁజలువకమ్మ తెమ్మెరలాలసెన్ 193

ఉ॥ ఎట్టిబవంతపున్ వెతలొయెన్నితి, నింతకునీత్రిశంకురా।
పట్టినిజంబువాయఁడిఁక, వట్టితలంపు, వసిష్ఠుపంతమే।
గట్టిగనిల్వఁజొచ్చెనని గాధికొమారుఁడువిన్నఁబోయ్యెచె।
ల్విట్టులఁబాయునోయనఁగనింద్లను దేజుదొలంగెదివ్యియల్॥ 194

గీ॥ చంద్రమతికినిఁ దారహరిశ్చంద్రునకును। దొట్టిన వెతారమిమ్మాడిఱ
ఁదోలఁగుననఁగ। గుఱుతువోడకట్టెనోయనఁగొఱలునిరులు। దూ
లఁబోఁజొచ్చె వేవేగఁ దూర్పునుండి॥ 195

క॥ ఇదిగో మేలఱనిచూడుఁడు। పొదలిహరిశ్చంద్రుఁడింకఁ బుడమిన్ గ
డిమిన్। గమకొనఁగ నేలుననునుడి। కొదుకక చాటెననఁగోళ్ళు
కోయనికూసెన్॥ 196

క॥ కడుహరిశ్చంద్రుఁడుని। లఱడపంతము నెఱపి రాచగద్దియ నేఁడీ।
వడుపున నెక్కెఱడుననినా। పొడుపున్ గట్టెక్కెఱఁ దమ్మిపూపొంమ
వెసన్॥ 197

మ॥ అవనా చంద్రమతిన్ దలార్లగుము త్రైయవ్వీటి రాదారి నేఁ।
కటఁదోడొఱంచటువోవమందిగుమి వేగన్ మూఁగికన్గొంచునా।
కటరా పట్టినిసుంగుఁజంపెనఁట యీ క్రొల్గంటి, యారోర, యెం।
తటివోసంబునకొగ్గఁజూరెయనియాదన్ బోవ వెఱ్ఱొండెడన్॥ 198

ఉ॥ గోరను నాకరానిసువుఁగూల్చివటారును గొల్లవెట్టియే।
నేరమెఱుంగనట్లిపుడు నేరిమిఁ దాలిచినంగనాచియై।
పేరజపుంబిగాచి, యడె పెల్చనవచ్చెడు, నౌరదానితీ।
రారయ మేఁకవన్నెపులి రా! యనికొందఱు వలఱనద్దరిన్॥ 199

ఉ॥ చేరినయమ్మలక్కలటఁ జెక్కునముక్కునఁ గేలుఁ జేర్చి, ముం।
దారెకలీద్వఁ దొట్రువడియంజికఁ బగ్గపుఁ గట్లఁ జిక్కియే।
తేరెడు నా వెలందిఁగని తెంపరియక్కరొ యెట్టిసేఁతకున్।
జేరి తెగించెనిప్పొలువ తెక్కలికత్తెయటంచు వెండియున్॥ 200

చ॥ బలిమియుఁ జేవయున్ గలదు, పాయపుఁబ్రైదలి, యొందొయేరి నేన్
గొలిచిరొ, వేఁడిరో, తుదకుఁగూలికినిల్చిరొ, లేకనాలుగిం।

డులకడబిచ్చమెత్తియొ, యెటో, తగుచొప్పునఁబొట్టవోసికొ।
కిలువడివిడియిట్టిపని కేటకి నిచ్చెలిసొచ్చె వేఁడు త్రా॥ 201

గీ॥ పుట్టిబుద్ధియెఱిఁగియిట్టి తెకఁలికత్తె। నెంచుఁగనియువినియు నెఱుఁ
గమ్మ। పుడమిరాను రానుముం దెట్టివింతలు। గొఱలునొకఁయ
నఁగఁగొందఱంచు॥ 202

చ॥ కలుగరెదొంగలెంచు, మఱికన్నము వెట్టరె, దారిగొట్టరే,।
పొలయికసొత్తునాఁచికొనిపోరె, వటారుననున్నయువ్యెలన్।
గలయెఱుగంచమున్నగలకైయిటుచంపిరె?యందునేఁడొ, తె।
కఁలివినఁబువ్వుఁబోణియఁట! కన్గొనరేయ దెవూళవచ్చెడిన్॥ 203

చ॥ ఎడనెడ నేలపైఁగసటు హెచ్చఁగనిట్టిపిసాళిచేడియల్।
వాడముటఁజేసి కాదెజగముచ్చులు పైదలు లెంచు, వారినె।
న్నఁడుమదినమ్మరాద నెడి నానుడి మేటిలె, నమ్మచెల్లి! యె।
కఁడనగరేడయివ్వెలఁదిగద్దఱి చెయ్యము దేడచూడఁగన్॥ 204

గీ॥ ఇన్నినాళ్ళునో లెనిఁకముందునోయమ్మ। చంటిబిడ్డలకుఁనంటము
నకు। నాదమఱవికూరుకంటంగఁదగదమ్మ। యనుచునాడుకొనఁగ
నప్పుడవల॥ 205

చ॥ వలఁకు లెఱింగి, కోటలదవంత్రులదాఁటి, బవంతిమేడకున్।
గలచవుసాలలన్ మమికి, కన్నముదోఁపిడిఁబోతుటీఁగకున్।
బొలయఁగరానిలోనగరుమ్రుచ్చిలఁజొచ్చుటకొకఁ చేడకున్।
దలఁపఁదరంబె, యే మొయిదితద్దయువింతగనాకుఁదోఁచెడిన్॥ 206

క॥ అందీనన్నఁబోణి నెఱా। చందముఁగన్గొనఁగనట్టిజగతైగువకుఁదా।
నొందినదనూటకరంబది। పొందనికతగాఁగమదికిఁబోడమెడిమఱి
యున్॥ 207

చ॥ తఱుసలికన్నగాఁ డెవఁడొ తప్పకయింతలొనర్పనంతలో।
నెఱిఁగితలార్లు వెంటఁబడ, నెక్కుడఁజిక్కకదూయ, నప్పుడే।
కొఱుకయివచ్చుచుండెనొ, నొగుల్వడనిక్కొఱము, దీనిపైనగల్।
కఱుకగవై చిపాఱఁగనికొంకకవారలుదెచ్చిరిచ్చెలిన్॥ 208

క॥ ఎఱుఁగమెతలార్లగోహరి। నెఱి, దొంగలువడినయాఱు నెలల
కుఁగుక్కల్। మొఱిగొననిక్కసిలిగి। యుఱికినద్రుచ్చెందుఁబో
యెనోయటమున్నే॥ 209

ఉ॥ ఇంతకువారుఱేనివను పేమఱినన్దలదీయునంచు, లో।
మంతనమూని, యొక్కతలమాసినదానినిదీనిదేర, దా।
వంతఁగలంగి లేనికొలవచ్చెనటంచెదచిక్కినిక్కముల్।
సంతనఁదెల్పనోడిన, వెసన్దలద్రెవ్వఁగఁబంచెఱేఁడునున్॥ 210

గీ॥ చెవులెకన్నులుఱేండ్రకు, ఁజెప్పవిన్న। యదియనిజమనికడగట్టు
కానయిడుమ। రంమఁగదఱేండ్రుదొరతనంబవలబిస్తు। బ్రుంగు
దురటంచ్రుపెద్దలుపుడమి నెంచు॥ 211

గీ॥ ఇంతకేముకలేనియీనాల్గ వేయుతె। అంగలాడునిజమెఱుంగ
గఁగలమె। నిరుపల్లమెఱుఁగునిజముదేవుఁడెఱుంగు।నను చుఁబలు
కంగొందఱుండ్రుమఱియు। 212

సీ॥ ఎట్టిసేఁతకునొడిగట్టెనిచ్చెలిదీని నమ్మినఁగసిదీఱ నెడువారు।
నిజముపొల్లొయిదినిసుఁగుఁజకాఱడిన దనుమాటయనియాడుకొ
నెడువారు। ఔ నే రెఱుంగుమరన్నెమ్ముఁబున్నెమ్ము తెలియు వేల్పు-
నకంచుఁబల్కుకువారు। రాజింతదెలియకగ్రొల్లంటిపైనెట్టియాఱడి
ఁబెట్టునేయనెడువారు। నగుచునటఁగ్రొక్కఱిసమూఁగియరయుప

జలు। గచ్చుపోదపెచ్చుఁగదలినకరణిసడ్డు। హెచ్చుఁదమతమయి
చ్చకువచ్చినట్టు। లాడుకొనుచుండిరప్పుడయ్యతివఁగొంచు॥ 213

చ॥ అరుగుచువీరబాహుఁడును నారెకులుంగుమిగట్టి కాటికాఁ।
పరికడఁబెట్టి, యియ్యది నెపంబుననంతిపురిన్ మొఱంగినె।
త్తురుపసికంమ రాకొమరుఁద్రుంచె, దనీఁడదిచేసిదని, సూ।
నరి, తెగటార్పనీకడగొనన్ సెలవిచ్చినఁద్రోయకానతిన్॥ 214

క॥ తోడికొనివచ్చితిమిదిగో। వడిఁద్రెంపుమటంచువీరబాహుఁడువలు
కన్। బడఁతిన్ బోడగనితనప్రేపి। ముడియిల్లాలుగనెఱింగిమనుకొనె
డివెఱన్ 215

గీ॥ సేగిఱాపడికొండొకసేపునకును। సేకరించినముదియుకస్రు చిక్క
ఁబట్టి। కత్తిమటబెట్టిదంపుఁబగ్గంపుఁగట్లు। సలిగగనుచంద్రమతిఁగూ
ర్చిజాలివడుచు॥ 216

సీ॥ చిగురాకు తలిమంబుఁజిన్నబుచ్చెడునీదునును గేలుగవకెయిప్పె
నపుగంట్లు। నెత్తమ్మిహూండ్లగున్నింపనినీమ్రుకైదండలకాయిట్టిదడ
పుఁగట్లు। పూవుమారంబింతపోలయనోర్వనిసీమనంజలకాయిట్టి
యరిదిత్రాళ్ళు। అలరంతమోవఁజేరలయునీజిగిమేనికాయిట్టికడిఁ
దిపగ్గంపుటురులు। అనయమునవత్లనైనిండ్లనంటపురిని। గలిమిమె
లఁగెడునీకెయీవెలుచపాటు। కటకటాయల్లతోలిజన్నిగట్టుద్రా
ఁతఁ। దరమెతప్పింపఁబుడమినెవ్వరికినేని॥ 217

చ॥ అని, యనిఁదీయువాని, ననునారయరేయనివేఁడువాని, ఁజీ।
వ్వనుబులునంటువాని, ఁగయివాలిడకేమటువాని, ఁబ్రోవఁగాఁ।
బనుపడునేను, నేఁడరయఁబైడలి, నందననాతి, నేతెఱం।
గునఁగోలనాకయిక్కడిఁదికొంతమునన్ దెగటార్తునక్కటా॥ 218

ఉ॥ ఈకొమఁ జంపినన్ గొలయు, నేమొగమోటునఁ జంపకున్ననో।
యాకట! నన్ను నేలుధణి యానఁ దొలంగినదోసమౌను, నే।
నీకడఁ జేకొనంగ వెరవెద్దియటంచెదనంతకంతకున్।
వేఁకర మొందికుందు తనపెన్మిటి నచ్చెలిగాంచి యిట్లనున్॥ 219

చ॥ అఱమఱయేటికింక దొరయానతిఁ ద్రోయకకర్జమౌనఁగా।
సుఱవగుఁగాదె, యొంమవినరో, తను నేలెడివాని యానఁబోఁ।
దొలఁగుట లెంకకున్ గరముదోసమటంచని వాకొనంగ, మీ।
కెఱుఁగఁగరాని పాడిగలదే వినుపింప, వినుండు వెండియున్॥ 220

ఉ॥ దోసమునాకరానవరు దొడ్డగొనన్ జనిరాకొమారునిన్।
మోసనడంచెనిప్పాలువ్రముచ్చు, విగాది, పిసాళి, ఱాఁగయం।
చీసడమొందితిన్, మనుపికేటికి, నేఁటికిసామికట్టడన్।
జేసి తెగింపు, మిట్టియెడఁ జెల్మియుఁ జుట్టఱికంబుఁ జూతురే॥ 221

చ॥ అని, వినుపీదివేల్పులరుదందికనుంగొన, దానొకింతయున్।
వెనుబడకర్మిలిన్ దనమపెన్మిటియంజలద్రావలి మ్రొక్కిఁగ।
న్గొనఁదనచీరెఁజక్కనిడుకొంచట నెత్రుకరళ్ళుగట్టినె।
కొన్నుపాలిబండ నెక్కియటఁగూర్చొని చెల్వునినిల్పి తామదిన్॥ 222

గీ॥ వెలుఁగుమినుజోత్తపై జూడ్కినిలిపియింకఁ। బుట్టుపుట్టులనీనిక్క
పున్ వలంతి। యాహరిశ్చంద్రుఁడేచెల్వుఁడైచెలంగఁ। గనికరింపు
మునాకుఁ బ్రామినుకుమనికి॥ 223

చ॥ అనిజతనంబుఁదెంపువెలయన్, గనియత్తఱివీరదాసుఁడెం।
దనదల, ప్రాపుఁజేరిమనువారయువారలఁ, బ్రోవఁగల్గుని।
య్యనువరికేలునేఁడువిడనార్పఁగడంగెడి, నింకన్నెన్నెయూ।
కొనలిడుగొరపుంగొలలమున్ ననుబాల్పడఁజేయునున్నదో! 224

క॥ ఐనన్ వేసనామనుపరి। యానటీనటువంగఁ బాడియగు, నాకేలా।
పానలుఁ బెఱతలఁపులు, నిటఁ। బూనెదఁ గాకింకఁ గర్జమునకనికడఁ
కన్॥ 225

చ॥ వలనుగనిల్చి తానుకయి వాట మెఱిఁగిగనీబులోనియి।
ట్టలపు మెఱుంగుఁ జాయల బెడంగుఁ గటారిమరీనఁ దీసి, పే।
రెలుఁగున తేని యానన నటనెల్ల రెఱుంగ వినంగ ముస్మలున్।
గలయఁగఁ జాటి, బోటి మెడఁ గత్తిగుఱిన్ దగనిల్పి యూఁకువన్॥ 226

క॥ వడిఁదీసి కేలుకోలఁదెకి। నడిదముఁ బైకెత్తి వ్రేయనంకిం। చుడు, నెయ్యె
డనుండి వచ్చెనోయ। య్యెడ గాథేయుఁడెడ చొచ్చి యెత్తిన కేలున్
227

గీ॥ పట్టి క్రమ్మరించి పాపి హరిశ్చంద్ర। యెట్టి తెంపుఁ జేయఁ గట్టికొంటి। వ
కటకటిక వాఁడునైననీ బెడిదంపుఁ। బని యొనర్ప నిట్లు పాలువడునె!
228

క॥ రక్కసుఁడవు గాకీవొక। నిక్కపు మానిసివె! తలఁప నెలఁతల నిటు
లన్। జక్కాడ నినువసిష్ఠుం। డెక్కటఁ బనిచెనొకొ! యిట్టి వేరా
తగవుల్!॥ 229

శా॥ కంటున్ బూని, మరంబునం దెదిరి, బలాక్కంతాశపున్ బేర్మిఁ బై।
నంటన్ వచ్చు మునీంద్రకుత్సుకల నేత్రాపోవఁ గాఁద్రావి, యొ।
గ్గంటున్ గాననినీమపట్టియము, సేగిన్ జెందనిమ్మాడిక్కా।
ల్గంటిన్ ద్రుంపఁగ నేఁడు పాలువడ నేలా చేసెదీవీయెడన్॥ 230

కం॥ అదిగాకిల్లాలును నెఱి। మొదలున్ బాడిసిరి కోరిక్కముగుతులు నా
ల్గీఁ। గుమ్మరైయుటన టనింపున్। బొదలించె మగరితఃసూల్పుఁ బోలు
నెసీసన్!॥ 231

ఉ॥ రాచఱికంబువీడికొని,రట్టడిలాఁతులపెట్టుపోఁతలన్।
వాచరమొప్పఁజిక్కి, వెలిపంనికిబంటయి,ప్రాపుదక్కి, కా।
ణాచిగఁగాటిఁగాచి,సుదినానవెటోవిడి,యంతఁబోకనేఁ।
డాఁచకయిట్టియాండుకోలకకక్కటయీవోడిగట్టితేతుదన్!॥ 232

క॥ తనయాలిఁజంపిపదఁపడిఁ, గనఁగలిగినమేలుమేలె,గరితకుఁగాదా।
వినువాఁకదాల్పుదక్షుని। నణఁచెను,నీకున్నతెలివియతనికిలేదే॥ 233

గీ॥ ఆలిఁదోఁజంగినపదఁపడినందఁగలుగు। నేలుబడియేలసిరులేల నేల
యేల। ఆలుగలిగినఁగాదె పెంపలవునెలవుఁ। గలిమిబలిమియుఁజె
లిమియుఁగలుగుటెల్ల 234

మ॥ తొలినామాటఁదొలంగి, రాచపదవిన్ దూలన్ జనన్ బుచ్చి, ఉ'
వ్వలపాలైపడికానలన్ దిరిగి, నీవాల్గంటిఁబోనమ్మి. యీ।
యెలకంమున్ విడిరిత్తఁజంపుకొని. యిందీమాలనిన్ గొల్చి; పి।
న్గలకాఁపైపుదకిన్నిచాలకువిదన్ గూలార్పఁబాలైతివా!॥ 235

ఉ॥ ఇంతటికైననాముపలుకించుకనీవిపుడాలకించి, యి।
య్యంతివలంతి, యేదోసఁగునేనినెఱుంగనిక్రొత్తడిన్, వితా।
పంతపుఁబూనికిఁజంపకుము, పట్టియముంచుగనీబునన్, జగా।
మంతుననీదుతొంటినెఱిమన్నెఱికంబిదెయిత్తునావుడున్॥ 236

చ॥ పకపకనవ్వియొంతబిసిబాగరి, యాఁ!దగవాడితీరలిం।
తకుమునుపట్టినాయములుతద్దయుమీకడనెన్నివింటి, నం।
దొకటిగదాతలంపనిదియున్, మఱియేటికిఁగ్రొత్తగాఁగనా।
కిఁకనెఱిఁగించుటించువినుఁడికలపోఁడిమినేఁడుచెప్పెదన్॥ 237

క॥ మునుమీయప్పునకీమా। లనికమ్ముడువోవుపట్టులనునేఁడాఁజె। ప్పి
నకర్జమేదినైనన్। బనిపినియొనరింపఁబ్రతినఁబలికితివినరే॥ 238

క॥ కావునఁబలికినచొప్పున। నే వెనుదీయక యచేయు టేయదినాకున్।
దావలపుఁబాడియాఁనిఁక। వావిరినాతోడమీకువాదా వేలా॥ 239

మ॥ ఒఱకంబైన, (గోలంబుగొల్పడిన, గోడువ్వేస్తున్ మూఁడినన్।
జెఱుపైనన్, జగమట్టె గెంటువడినన్, జేడ్పాటుమైగాములే।
క్షైఱఁదార్ఘొన్న. దోసంగుఁజావోదవిబిద్దిన్ మాలినన్, బేరుఁబెం।
పుఱిదిన్ రానియసంబుఁబోని, పలుకో హోహాతప్ప నే నెంతకున్॥ 240

ఉ॥ పటికినింకమీకుఁబసి కెక్కనియీనుడులిట్టిపట్లమీ।
బోటులుసిల్వఁగాఁజనను. పొందుఁ. చెయిన్ పిడుపుండటంచుమో।
మోటముపీడి తేఁడనుడు, మోనపుఁబెద్దదొలంగియారన।
స్టేటనుబుట్టిగూ లెననవింతకు నానుడిరిత్తవోయెఁగా!॥ 241

గీ॥ అనుచుబ్రహ్మాన్నడియటనుండనంతఁగడఁకఁ। జంద్రముఖితలఁదెగద్రే
యఁజాఁచి కేలు। వడిహరిశ్చంద్రుఁడు మెఱుంగుటడిద మెత్తి। ద్రే
యఁగమకింపనంతలో వెన్నుఁడపుడు॥ 242

సీ॥ ఇదిగదా తఱిమెట్టి యుడుమ నేనినోకింత వాతప్పువోరయనివానిఁ
బ్రోవ। ఇదిగదాతరుణంబుమదిఁబెన్మిటియ వేల్పుగా నెంచిచెన్నా
రుగరితఁగావ। ఇదిగదామెడ రెట్టి యుదిల నేన్దను బాయకోలిన
మ్మినడింగరీల నేల। ఇదిగదాపదనుపన్నిద మూని వెతగొల్పగా ధే
యుఁడిడుకనుకట్టుఁదెలుప। ఇదిగదాముజ్జగంబుల నేమబిరుదు। లా
నికకట్టికముఁబాడిఁగానుపింప। (గలుగునదననియాపాలకడలి
నెడలి। వడిహుటాహుటినడల వెల్వడియెనపుడు॥ 243

మ॥ సిరికిన్ జెప్పఁడు, చిందముర్ గనఁడు, వాసిన్ జుట్టువాలుంగొనం
డరయండొద్దబలంగముర్, గరుడిదాయన్ జీరఁడొక్కింతయేఁ,।

గురులన్ దీర్చుకొనండు, సాల్వాడలఁగెల్లొల్పండు, కేల్సాఁచుకొం।
చరితన్ జంద్రమతిం ద్రిశంకుచా అనో యయ్యన్ బ్రోవవిచ్చేయుచో॥ 244

ఉ॥ వెన్నునివెంట, లచ్చిసిరి వెంటవటూరుబలంగమూపయిన్।
బ్రన్ననఁబక్కిఱేఁడు, నటవానిపయిన్ సుడివాలునాబడిన్।
గ్రన్ననఁజిందమున్ మొదలుగాఁగలయత్తెలిదీవిపాళెమే।
పన్నినని వ్వేఱన్ వెడలివచ్చెనువచ్చినఁజూచిగుంపులై॥ 245

చ॥ నలువయుమిత్తిగొంగ తొలినాడికమన్నెయునీటి కాన్పుపోఁ।
కులమొకిమీఁదున్ మొసలిగుజ్జుపుజేజెయు, జింకరౌతునున్।
గలుములబచ్చునున్ మొదలుగాఁగలముప్పదిమూడుకోట్లవే।
ల్పులుగనియిట్టులెచ్చటికిఁ బోయెడు వెన్నుఁడటంచుఁదారునున్॥ 246

చ॥ వెనుబడఁగా వసిష్ఠుఁడును విష్ణుఁడుఁగశ్యపుఁడత్రిగౌతముం।
డునుజమదగ్నియున్ గపిలుఁడున్ వరతంతువుగార్గిగాలవుం।
డునుతృణబిందుడున్ భరతుఁడున్ బకదాల్భ్యుఁడుశక్తినారదుం।
డునుచ్యవనుండునున్ దొలినుడుల్ నెఱిఁబాడుచు వెంటనంటఁగన్ 247

సీ॥ వెన్నంటితనకల్మి వెలఁదిగావించెడుననువుకొల్పింతయునరయఁడ
పుడు। తముపీడిచనెనంచు దత్తఱంబున వచ్చుగరుడికైను వలను
గాంచఁడపుడు। కళవళంబున మూఁగకదలితారెడు వేల్పుఁగమ
పాకింతయుదండఁగానఁడపుడు।తడఁబాటుమైఁదొంటినుడులఁబా
డుచు వెంటఁబరుగిడుతబుసులఁబలుకఁడపుడు। తనరఁదనునమ్మినిజ
మూనిమనెడివారి। సిలుగుఁబాపఁగఁదనకెంతతలఁపుగలదొ। కా
నిపంటింపకకర ఱగలిగియపుడు। క్రచ్చఱనుతెప్పపాటున వచ్చె
వది॥ 248

గీ॥ ఒండుకేల్దోయిఁబొలిబండనుండిచంద్ర। మతిఁదొలంగించియాడ
టమఱియునొండు। కేలుదోయిహరిశ్చంద్రువాలునుడిపి। తనదు
నెఱరూపునను మ్రోలఁదనరఁబొలిచి॥ 249

గీ॥ మెచ్చు మెచ్చితినినుహరిశ్చంద్రనీవు। నిజమునీ రేడుజగములనిలిపి
తింక। నిన్నుబోలినరాచమన్నియలుగలరె। యనుచుఁగడకంటిచూ
పుజాలొల్కనఁగఁగాంచి॥ 250

క॥ లలిడాయఁదిసికడుగా। దిలిమైమైనిమురనెలమీఁదెలివిఁగనిమై।
పులకలు వొలయఁగఁ జేఁడా। కలుములచెలిమగని కెఱఁగికడువే
డ్కమెయిన్॥ 251

సీ॥ పెకేల్కంక్లుతబుసుమైఁబేర్చువిన్నాణంపు దంటలకందని దంటవీ
వు।పొనరునీజగములఁబుట్టింపరెట్టింపగిట్టింపఁగాఁగలదిట్టవీవు। త
ఱిఁబేరనెడమునఁదఱుఁగకెయ్యెడనిండియును నెద్దియునునంటకుం
డువీవు। ప్రాఁబలుక్కొనలనేర్పడరోయఁగాఁగల్గువఱలు జగాజే
జెగఱువవీవు॥ జగములకుఁదొంటితాతవుజంటవీవు। క్రాలునన్నిం
టిప్రాపవుకాపవీవు। తోఁచుకనుకట్టుపాదవుతోడవీవు। వెలితిలే
కుండనిండినవెలుఁగవీవు॥ 252

సీ॥ గొనములందియు నందకెనసి వాకొనరాని నలువుమై వెలయువి
న్నాణమీవు। జగమంటియంటకజగమువైయదిగాకయన్నింటిలో
వెలినలరుదీవు। ఇట్టిదట్టిదటంచునెడఁదనోటఁదలంపనెన్నంగరా
నిపేరెఱుకవీవు। పనిరూపుపేళ్ళందియును లేకకొలఁదికందకనిండి
యున్నపెందలఁపవీవు। అలఁతికలఁతివివలఁతికివలఁతివీవు। ఉనికి
కెఱుకకున్నెలమికిమనికివీవు। డంబుజగమంతటికినిగఱంబవీవు। స
డలునీగారడమ్ముమించుసత్త్వవీవు॥ 253

సీ॥ పడెనూయిదొరవు లేర్పడియును నందలి నలరు నీరొకఁటి యైనకర
ణి। దివెపంజు లారతి దివ్వెటీ లొప్పియు నటజోతి యొకఁటియైనక
రణి। కడియంబు తీఁగె రాగడి బిళ్ల లొప్పియు నటఁ బైఁడి యొకఁటి
యైనకరణి। గురిగ దుత్తపరంట్లు నరయ వేఱ్వేఱయ్యు నందు మన్నొ
కఁటియైనకరణి। తనరని మ్మేను, వెండి యద్దాని మీఁదఁ। బరఁగు నెల
వరియును, వాని పైనఁ బొలిచి। వఱలు తొంబదియాఱవ వాఁడు, వే
ఱు। వేఱునైయుండియును, నంత వెలయు దీవు॥ 254

శా॥ ఆనీవిప్పుడు మమ్ముఁ బ్రోవఁగ నిప్రాయందమ్ము మైఁజుట్టువా।
ల్జానా చిందము లొప్పఁగాఁ, దొలసి పేర్లన్ దాల్చి, మెమ్మేలు చె।
ల్వ్యానన్ బంగరు సేలయున్, మొసలివాయుంట్లో లిఁగీలొఁల్పి, వి।
న్నాణెంపున్ సిరితోడ వచ్చితి టకున్, మాపూన్కి నీ డేర్పఁగన్॥ 255

క॥ అని తెలివికలిమి, వేడుక। కనునీర్వెల్లువలు గట్టఁగాఁ జాఁగిలి, బత్తిని
మ్రొక్కి, నిలువ, నాలోఁ। గని క్రొత్తడి చంద్రమతి, నిగారపు టెలమిన్ 256

గీ॥ వెలయఁ దా మ్రొక్కి, యో వేల్పు వేల్ప, నాదు। నగడువో, వెండి
తలిదండ్రులలరఁ, గాశి। మనిఁగిన కొమారు రాచూలి మనుపు మను
డు। తో నెయట వాఁడు నిటలోహితుఁడు నను మనిరి॥ 257

ఉ॥ అప్పుడు లచ్చి, చంద్రమతి నారసి క్రొత్తడిబంతిలో జగా।
మెప్పును గన్న దానవు సుమీ. యగడాను నె? నిన్నుఁ గాధిరా।
నెప్పరి చూలి నీ మగని నికఁ మేటంగఁ దలంచి, లేని పెం।
ద్రిప్పులఁ బెట్టి యోటువడె, నీ నెఱయీలువుఁ జేసి పైదలీ॥ 258

ఉ॥ ఎంతయు వన్నెవాసి నెనయించితివీవని తెల్ప, నంతలో।
వింతగఁ గాశి ఱేఁడు తనబిడ్డ మనన్ గనుగొంచు నివ్వెఱన్।

సంతసమంది, మందివలనన్ సిరిప్రోడవలంతిరాకచో।
ప్పంతమెఱింగి, తానుఁదనయర్మిలిదే వెరియున్ బరాబరిన్ 259

గీ॥ వెడలి వెన్నుని పొడగాన్పుఁబడయవచ్చి। మ్రొక్కి, తమకూర్మిపట్టిని
మ్రొక్కఁజేసి। యొదిఁగినిలువ, హరిశ్చంద్రుఁడువిదతోడఁ। దె
చ్చిలోహితుమ్రొక్కించి తేరినిలిచె॥ 260

క॥ అత్తఱినమ్మ్యోడఁదనకున్। హత్తినఱాపాటొకింతయడఁగినమది
లో। నత్తరమున్ దత్తరమున్। గుత్తగొనన్ గాధిచూలిగోల్పడిప్రా
ణిన్॥ 261

ఉ॥ ఏటికి వేల్పుఱేనికడ కేగితి, నేగితిఁబో, యతండునం।
డేటికి నిక్కువంబు పలుకెత్తెనొ, యెత్తెనుబో, వసిష్ఠుఁడం।
డేటికి వీని నెక్కువగ నెంచెనొ, యెంచెనుబో, యెఱుంగకే।
నేటికి నామికన్ బ్రతిన నెన్నితిఁగల్లరి వీనిఁజేయఁగన్॥ 262

చ॥ మునుపొకటేఁడనయ్యు, నుడివోకగడించినయత్తబంపుబ।
ల్మినిఁగద, యెన్నికన్ నలువమించి చెలంగితి, నంతఁబోకతా।
నొనరిచినట్టివానికరుదొప్పఁగమాఱొనరింపఁగల్గి, పెం।
పనయముఁ దేఱిబన్నురుసినైయసమొందితిముజ్జగంబులన్॥ 263

గీ॥ ఇంతటికిఁదలంప, నీతండునిక్కంబుఁ। బలుకకున్న నేమి, పలికెనే
మి,। దారినున్న పెంటఁగలమీఁద వైచుకొ। న్నట్టువట్టిగొడవఁగట్టి
కొంటి॥ 264

ఉ॥ ఏమిదివింత! తొల్తఁగలయీసు గొనంబుల నెల్లఁబాసి, యెం।
తేమదిదిట్టమూని, తబమెక్కుడొనర్చి, వితావితాతలం।
పేమఱి, నేఁటికొక్కపని కెక్కినిమాటకుఁబూనిబేల్లనై।
యేమఱి, యేల, చెట్లకునిట్లాడిగటి, నయాంబునూనినిన్!॥ 265

క॥ అనయము నెఱఁగుఱువలు నే। “వినఁ బెద్దలతోడ వాదుఁ బెతరుల పొం
దుగా”। బనుపడదనిరిదియెఱిఁగియుఁ। బనిమాలి వసిష్ఠుతోడఁ బద
రితి నేలా!॥ 266

సీ॥ ఒకనాఁడు మీనితండ్రికిఁ ద్రిశంకునకుఁగా, దలఁకి వసిష్ఠు చేఁ దబము
చెడితి। ఒకతేపఁ దొల్లి మేనక డాసి వలపింపఁ, దగులంబు మైఁ జికిఁ—
తబము చెడితి। ఒకమాఱు వేల్పు ఱేఁడోజఁ బంపిన రంభఁ దగఁ ఱాయి
వడఁ దిట్టి తబము చెడితి। ఒకతూరి మున్ను కాటకమున గొద మేను వ
రికొనఁ బోల మెక్కి తబము చెడితి॥ సరవి నిన్నియుఁ దెలిసియుఁ “జదు
వవేయ। నున్నమదిపోయె” ననఁ దబంబెన్ను వెరవు। నిచ్చ గొనకవసి
ష్ఠుతో మచ్చరించి। క్రుంగిలఁగ లేని వెతఁ దెచ్చుకొంటి మగుడ॥ 267

క॥ తడవులఁ దడియలు మడువుల। నడవుల నిడుముల గడించి నట్టి తబంబుల్
బొడవడఁగ దారవోయఁగఁ। గడగండ్లిటఁ దాపరించెఁగా! నాకక
టా!॥ 268

ఉ॥ ఇంతటికైన దేమి, మును పేనును ఱేఁడను, వీఁడు ఱేఁడు, నా।
కెంతయు వేడ్క గాదె యితఁ డిట్లు నిజంబు, బతంబుఁ బట్టి తా।
నెంతటి వంతలన్ గలఁగ కే నెలకొల్పుట, దీనరాకొలం।
బంతటి కెంతొవన్నె నిడె, నట్టిఁడు మన్ననఁ గంట యొప్పదే॥ 269

క॥ అని మది మనికి తమును విడి। మును పల తెలుగంటి ఱేని ద్రిమోలను దా
నా। డినపగిది, బాస చెల్లిం। పను మునుబడి, తబుసు లాదుఁ గబలిత
పు వేడ్కన్॥ 270

గీ॥ వచ్చియన్న హరిశ్చంద్ర మెచ్చి నాఁడ। నిక్క మీ రేడుజగముల నిలిపి
తీవు। నిన్నుఁ బోలిన రాచమన్నియలు గలరె। యంచుఁ గూరిమిఁ దాఁ
గౌఁగలించి మఱియు॥ 271

క॥ ఈవింతదనుకఁ బొందిన। యావంతల కెల్లమేనయరయంగగతం।
బే వా క్రుచ్చెదనదివిను। మీ వేల్పులుఁ దబుసులందఱెఱుఁగఁగ నిచ
టన్ 272

ఉ॥ మున్నొక నాఁడు నేను మిను ప్రోలికి నేగఁగ, వేల్పురాయఁడం।
దున్నతబంపు తేంద్రఁగని మోలి నిజంబు వలంతి యొవ్వఁడం।
చున్నయ మొప్పఁ దెల్పుఁడన, ఁజూచి వసిష్ఠుఁడు నిన్నుఁ జెప్ప, నే।
నన్నడి ద్రోచి కల్లరియయంచు నినున్ గడుదూఱి పల్కితిన్॥ 273

క॥ అంతట మాకిరువురకున్। గాంతాళము మచ్చరంబు గడలుకొనన్
వా। డెంతయుఁ బెరివినఁ జివరకుఁ। బంతంబులు వడెను బాస వాల్దొర
లరయన్॥ 274

ఉ॥ అంమననీవు నాయిడినయగ్గలపుంగడగండ్ల కెల్లనో।
జందయి వాఱఁజిక్కియు, నిజంబుఁ దొఱంగక నిల్తువేని, నీ।
కందఱు మెచ్చ, నాతబము నందఱపాలు నొసంగి, మింటిప్రోల్।
పెందొరగద్దె పైఁ దడవు బెట్టెదనంచట బాస చేసితిన్॥ 275

సీ॥ దాననిన్నిను మాడఁగా నెలగను వేఁడి, యవల నేల్బడిఁ బాపి, యప్పు
మోపి। కానపాలొనరించి, క్రొల్గంటి నమ్మించి, కాల కౌశికునింటఁ గా
సిపఱచి। నిన్ను నమ్ముడు వెట్టి నిద్రపాల్పడఁ జేసి, వీరబాహుని యొద్ద
వెతలఁ గుడిపి। నీబిడ్డఁ జంపించి, నెలఁతరట్టందఁగఁ గాశిరాజు కొమా
రు గంతు గొలిపి॥ సిలుగులొందించు పూనిక, నా చేతఁ జేయఁ। గ
లుగు వెరవులనన్ని నేఁ గొలిపినాఁడ,ఁ। గాని యవి నీ మనిక్కంపుఁ గ
లిమి బలిమి। నం చెలంచెలుగను బటాపంచెలయ్యె॥ 276

చ॥ గొడవలు పెట్టనాయడిగి కోలున, నిన్వెలఁ గొన్న వీరబా।
హుఁడు వెలివాఁడు గాఁడు, నిజ మొప్పఁగఁ బ్రొద్దుకొమారుఁడింక
ఁగ్రొ।

త్తడియగునీపడంతి వెతఁ దార్పఁగ బాని సెరాలుగా వెలన్।
బడసినకాలకౌశికుఁడు పాఱుఁడు గాఁడదె చాయపట్టిచూ॥ 277

సీ॥ ఇదిమసనంబుగాదెల్లకోర్కులుపండవలనైనజన్నంపువాడగాని।
ఇవియెమ్ముతెవలుగా వేపు తేజు ననివ్వటిలఁజేయు వేల్మికట్టియలు
గాని। ఇదిపుఱ్ఱె నెనడుగాదిందు వేల్పఁగఁ గిత్తిఁ బోయఁగాఁ గూ
ర్చిన నేయిగాని। ఇవి వెంద్రుకలుగావు తవఁజకఱ్ఱటినొనర్పఁబొన
రఁ జేర్చిన తెల్లుపోఁపుఁగాని॥ ఇవ్వికలయఁజూడు మేవంపుఁబీనుం
గుఁ। బరులుగావు వేల్మిపసులుగాని। మాఱెయునివ్వి గావు కొలవిద
య్యములు, ప్రాఁ। బలుకుఁబలుకు నొజ్జబంతిగాని॥ 278

ఉ॥ కావున నామొనర్చుకనుకట్టిది, యింకఁ గలంకుఁ బాసి నే।
నా, వినువీటనీకొసఁగ నాడిన కైవడిదారవోసెదన్।
బ్రావుగ నాతబంబుఁ జెయిపట్టుము, నీదగు మేటిపట్టమున్।
జేవను గట్టుకొమ్మిచట జేజెలెఱుంగఁగ నంగనర్మిలిన్॥ 279

చ॥ తడవిటనాల్గుసంద్రములు దాఁకఁ జెలంగెడి నేల నేలు పే।
రొడయఁడవై కరంబు తిఱిదియున్ నెఱిపాడియునిజ్జగంబునన్।
గడుకొననుండుమంతటఁ దగన్ బదునాలుగుమన్వులైన దాఁ।
కెడపక నిన్నుమిన్నొటికయేలిక రాసరిగద్దనిల్పెదన్॥ 280

క॥ అనుడు హరిశ్చంద్రుఁడు గనుఁ। గొని, యోజడదారి, నీదుకూరిమిఁ
గాదే। పసుగొన నేనొకనిజమరి। గను వెలసితి, వన్నెవాసిఁ గాంచి
తిఁ బుడమిన్॥ 281

ఉ॥ ఎంతటి మేలొ నాకు నెనయించితి వింతకుఁ బెకుఱ్ఱ వేలయేం।
ట్లింతయునిలుఱ్ఱడన్ గడఁగి, యేర్చెడు వేసవిసావివానలన్।
వంతలఁ దోఁగి, దప్పిఁ బసివాడి, తబంబొనరించుజోగిరా।
బంతికి నేనిఁ గన్నడని వాఁడిటఁ దోఁచెను నీకతంబునన్॥ 282

ఉ॥ ఇట్టియవారిపున్నెమున నేచెడునాకుఁగలంకు లేల, నా।
పట్టినతొంటిబాగెములుపండె, నిఁకేటికి నీతబంబు, నీ।
పట్టము, మింటిప్రోల్మనికిపట్టును, నామదిఁబాయకీజగా।
దిట్టని వెన్నునిన్ గొలిచి తేఱనుటొక్కటెయేను గోరెదన్॥283

శా॥ అనినన్ జిర్ణగవొప్పవెన్నుఁడను, ఈఁడా, నేఁడుఁ గాధేయుపం।
పునుగావింపు, పదంపడిన్ బదవిపెంపున్ గల్గఁగా, నిన్ననీ।
ననఁబోశిన్ గడుగారవంపుఁ బెరిమన్ నామునిఱకిన్ జేర్తు, నం।
దనుకన్ నీవిటఁదొంటియట్లకలిమిన్ దైవాఱుమన్నన్ వెసన్॥284

మ॥ విని, గాధేయుఁడు, వేడ్కనైనచటమువ్వేల్పుల్ నిరాబార్హుదీ।
వనలీ, నచ్చరలెల్లపైవిరులుగుప్పన్, వేహరిశ్చంద్రుఁగూ।
ర్చి నెఱిన్ నిక్కమునిల్పితీవనుచు వాసిన్ బేర్మినగ్గించి తాఁ।
దనపున్నెంపుఁదబంపు సామొసఁగియంతన్ బూనిక నెగ్గింపఁగన్
285

సీ॥ అప్పుడు వేల్పు తేఁడటకుఁబొన్పనఁటులమిను వాఁక నీరుఁదేఁబనిచి
యొరిమఁ।జంద్రమతిన్ హరిశ్చంద్రు లోహితుఁదావినలుగు లొంద
ననుర్చి జలకమార్చి। పసనిపసిండి దుప్పటములఁగట్టించి చెన్నుమే
ల్నగలఁ గైసేయఁజేసి। నెలత్రాలబెడఁగుఁదిన్నియనొండుగావిం
చి వేలుపుగట్టుతో వియ్యమందు॥ వేయివిన్నానికముల పెన్వాలుఁగు
మీఱు। నుదిరిసింగంపుగద్దియనునిచిప్రొద్దు। వంగసపుటొంజ్జనువసి
ష్ఠుఁబజ్జఁబలిచి। యొడపకిఁకమీఁద చెయ్వొఱునడుపుమనుడు॥ 286

చ॥ అలరులుసోనలైకురియ, నచ్చరలెల్లరుగొండ్లిసల్ప, వీ।
నౌలపయి వేల్పుగాణలొకనేర్పునఁబాడఁగ, బేగ్లుమ్రోయ, ఁబే।
రెలుఁగునఁదొంటిమిన్నులురహిన్ జడదారులువలు, నప్పుడ।
బ్బలియు వెడందనెన్నుదుటఁబట్టియఁగట్టివసిష్ఠుఁడర్మిలిన్॥ 287

క॥ వెన్నుఁడు, నల్వయు, గుబ్బలి। కన్నియ చెల్వుఁడును, రుసలికం
గల వేల్పుల్,। ప్రన్ననిదీవనలిచ్చుచుఁ। జెన్నారఁగ జన్నికపుడు సే
సలు నెలమిన్॥ 288

గీ॥ వేల్మిగుండంబులఁ గరంబు వెలుఁగు జోతు। లజెమి వలక డగాపించి
తుఱఁగలించె। జగమదెంతయుఁ జల్లనై సంతసిల్లఁ। గన్నవలితాపితె
మ్మెరల్ గలయవీచె॥ 289

గీ॥ ఓగిరపు బంతులును, బైఁడి తేగములును,। వలిపరెంటంపుఁ బెట్టులు,
వలపుగొలుపు। మేలుకలపంపుఁ బూఁతలు, బూలముడుఁపు। లు
ను, బదంపడి వీడెముల్ దిన రెనచట॥ 290

ఉ॥ అప్పుడు తేనిఁ బాలకడలియల్లుఁడయోధ్యను నేగితప్పకీ।
వెప్పటియట్ల బల్మిసిరి నేల్బడి నిక్కపుఁ బాడినుండుమం।
చొప్పుగఁ జెప్పి వీడ్కొలిపి యొయ్యన లచ్చియుఁ దానుఁ బక్కగా।
నెప్పరి పైన నెక్కికొని నెట్టనఁ దాఁ దెలిదీవిఁ జేరినన్॥ 291

క॥ కడమ తెఱగంట్లు రుసులటు। విడితమతమ నెలవులకును వెడలుడు,
వాలో। వడి నారదుండయోధ్యకుఁ। గడఁకన్ జనిసత్యకీర్తిఁ గాంచి
యతనితోన్॥ 292

గీ॥ లిహరిశ్చంద్రునిక్కంపుఁ గలిమి, నతని। రాకయును దెల్పఁ బ్రెక్క
డరపిఁ జెలంగి। వీటనెల్లరు నాసుద్దివినఁగఁ జాటఁ। బంచుటయు
వేడ్కనుప్పొంగి పజ లెఱెంగి॥ 293

సీ॥ కపురంపుటనఁటి కంబంబులమునింగిళ్లఁ గన్నులపండువు గాఁగనిలిపి।
దట్టంబుగా నెల్ల పట్టుల నెత్తావి పదనీననగరుధూపములు పెట్టి। తెల్లి
ముత్తియపుజాలరులమీఱు పచ్చతాఁగమిదోరణముల మేల్లట్లనర్చి
పలుచోట్లఁ గురువేళ్లపందిళ్ల నెలకొల్పి తళుకునున్నారితృచిత్తరువులు

ని చి॥ నిగనిగ సెలంగఁ బన్నీట జగి లెలలికి। అరిది జవ్వాది చేఁ గలయం
పిఁ జల్లి। యాణిపూసల ముగ్గులనమరఁ దీర్చి। చెలువు నిండార వీడు
నై సేయుటయును॥ 294

క॥ దొరలున్ బ్రెగ్గడలున్ దీ। ర్పరులున్ జెలులున్ బడాళ్ళు బందుగు
లున్నై। సరులున్ గ్రిక్కిఱిలు గాణలు। నరుదేరన్ సత్యకీర్తియప్పుడు
వేడ్కన్॥ 295

చ॥ అరదము లేనుఁగుల్, గుదిరలందలముల్, నడజోదుపాజులున్,।
గర మొలయంగఁ దా నెదురుగాఁ జని, వచ్చు త్రిశంకుఁ జూలికిన్।
దిరముగ మ్రొక్కియంతఁ దన తెచ్చిన మేలరదంబుపైనన।
య్యరుసుఁ గొమారుఁ జంద్రమతి నర్మిలిఁ గూర్చొనఁ జేసి తానటన్॥
296

చ॥ చనవొక యింతయీఁ బడసి సంతన వెన్బడి, గాధిపట్టిప।
న్పునఁ దొలుతొల్త నేవమునఁ బ్రోలెడఁ బాసిన నాఁటినుండి తేఁ।
డనయముఁ బడ్డపాట్లు, మఱియాపయి నేరికిఁ గల్లనట్టి వె।
న్నునిపొడగాన్పు సద్దినుదినూలొఁ నఁగావిని సంతసించుచున్॥
297

మ॥ జగమున్ మార్పఁదబంపు బల్మిగల విశ్వామిత్రు పంతంబు మా।
లఁగని కట్టుల వ్రాలియున్, నిజము నేలన్ బ్రాల నెకోఁల్పి, జా।
నుగఁ బేరెన్నిక మీఱి, యేరికినిఁ గన్గోరాని యవ్వెన్నునిం।
పుగ రాఁగాంచితివట్టి నిన్గనఁగ మాపున్నెంబదెంతో కదా॥ 298

క॥ అనుచాయావంటెంబుల। వణితంబులఁ గొటిక యేఱువలఁ గలపజ
మే। ళ్ళనయముఁ బ్రెగ్గడ దెలుపన్। వినుచు హరిశ్చంద్రుఁ డపుడు వేఁ
జను దేరన్॥ 299

26224

చ॥ ఎడనెడఁగల్గుమన్నియలు, నేలికలున్ మఱిమాఁడెపుందొరల్।
కడువడివచ్చిమ్రొక్కిపొడగానుపుమన్ననలందిపెక్కుపా।
వడములొసంగివెంటఁగొలువన్ జదలంబులతోఁగరంబువే।
న్బడఁగనయోధ్యఁదాఁదఱిసెఁబట్టమునన్ బజలప్పువేడ్కమై॥ 300

సీ॥ ఎన్నాళ్ల కెన్నాళ్ల కీమనరాఱేఁగన్నులపండువుగాఁగఁగనుట।
ఎట్టిదెప్పరములనేనినీమనఱేఁడుమాటదప్పఁడుకదామఱచియైన।
ఇల్లాలనంగఁనీయింతిగాకిఁకనేరిఁజెప్పనొప్పుజగానమెప్పువడయ
కలిమిలేములనుబ్బుఁగలఁకలందకకంటెయెట్లుతాఁజెల్వునినెడయ
కుండె॥ ఈనిసుంగేదివెన్నునియొలమిచూడ్కి। నెసఁగిమనెనఁట
యింతటికితనినిక్క। మీవెలందుకయాలువుగావెకతము। లనుచు
గొనియాడఁబ్రోల్సొచ్చియంతఱేఁడు॥ 301

సీ॥ చామరల్ సుమిమీఱసందడింపఁగ, మ్రోలఁగైవారములుగ్రిక్కి
సములొనర్వ। బలువాయిదములు గ్రందిలఁగాఁజాలాలతి వీనులకిం
పసువింపుఁగూర్ప। వెలఁదులుసీవిరుల్ వీవ, మేడలనుండియైదు
వల్ సేసలునలరిచల్ల। లలికెంపుటారతుల్ చెలులునివాళింప, వ
డివేగరులుబరాబరులుసేయ। వఱలఁబాఱులుగూడిదీవనలొసం
గ। నెల్లరొక్కటజేజేలునిడఁగనగరు। నింపుమైఁజొచ్చిపసిఁడి
సింగంపుగద్దెఁ। గలిమిమైఱేఁడుపేరోలగముననుండె॥ 302

సీ॥ నిజముఁబాడిజగాననిండారనెఱయంగ, మగలెవేల్పులుగాఁగమ
నఁగఁజెలులు। వడిదప్పకదనునవానలుగురియంగ, మెండుగాఁ
బంటలుపండుచుండ। పసులయందెల్లడఁబాఁడిపెంపారంగ, హో
ళినెన్నదినసందియలరనారిమ। తెఱఁగెన్నఁబుడమిపైఁదెఱగంటి
జగమిదినుమియంచువేల్పులుసూచిపొగడఁ॥ గలిమిబలిమియుఁజె

లిమియు నెలమిమీఱ। సంతసమంతయు నెంతేఁ గొఱంత లేక। పుడమి
నంతయుఁ దేజునఁ గడిమిఁ బెనుచు। వేలయేంగ్లు హరిశ్చంద్రుఁ డేలు
చుండె॥ 303

మ॥ అని, తొల్రాఁతసుడిన్ గరంబెసఁగియుంపెనా హరిశ్చంద్రు తా।
ని నెఱ్ఱాసుద్ది, వృకంశు చూలిపెరిమెన్ నెర్పొప్పఁ గాఁ బ్రొద్దుమ।
న్మనికిన్ జెప్పిన మాడిరా, గబ్బమెనయన్ నాఁ నెన్నిస్త్లుచ్చుపున్।
దెనుఁగుఁ నూటలఁ గూర్చి నీకొసఁగితిన్, పెన్నుండ! ఎన్ బ్రోవవే॥ 304

క॥ ఎవ్వరు దీనిన్ వ్రాసిన। నెవ్వరు చదివినను విన్న నెమ్మిఁ దులఁ గలిమిన్।
నివ్వటిల సంతసంతుమున్। ద్రెవ్వని మనుగడను ... వేగుచాశెల
మిన్॥ 305

సీ॥ కబ్బమియ్యది వ్రాయఁ గాఁ గొంత. నొకనాఁడు కలలోనఁ బొదియ
బొట్టులు వెలుంగఁ। గావివల్వలు దాల్చి కాళ్ల బావలు మెట్టినసుఁ బ్రో
చునుడయవర్ణనఁ గనొకరు। యరిది మాకిసి నాయనగుచడ నే ముక్క
ఁదటిసి తానన్గొట్టఁదలఁకియేను। అటఁ గొలంకుప ప్రక్కన నలరుదగ్గడ
మొకండరసి డాఁగినఁ దాను నరుగుదెంచి॥ అరితిని నా చేతియొకబ్బ
మందియులరి। యొారినీ చేతఁ బొత్తమిఁ గొండుమంతు। పరఁగఁ జే
యుంపవలెనంచుఁ బైని వలువ। కొంత నాకిచ్చి మఱిఁగె, ఁదలంతు
నతని॥ 306

సీ॥ వెలయఁ గ్రీస్తుపుట్టి వేయు నెన్మిది నూట తొంబదాఱవ యేటితోడ
నడిచి, క్రొత్తలెడుకలి నాల్గు వేల తొమ్మిది నూట తొంబదాఱవయేటిదొ
రసియపుడు। పరఁగు మన్మథ పుష్యబహుళ త్రయోదశి, నింగ్లిషుదొ
రతనంబెలయుచుండ। సరవి విక్టోరియా చక్రవర్తిని యేలుబడి, ము
న్న పెద్దనభట్టుమూర్తి॥ రామభద్రుఁడు లోనగు ప్రబలు కయితో క

ఉవలకు నెల్లనెలవయి క్రాలు కృష్ణ। దేవరాయల పెనుగొండ దీనిఁ
బూని। వ్రాసితిఁ దెలుంగు బాస నేర్పరులు మెచ్చ॥ 307

క॥ ఎందాఁకఁ బ్రొద్దుజాబిలు। లెందాఁకిఁకఁ బ్రాఁతమినుకు లెందాఁకఁ
జగం। బెందాఁకఁ జుక్కలుండునొ। యందాఁకీకబ్బ మెందు నల
రున్ గాతన్॥ 308

క॥ కలిగిన యొప్పులఁ గడవిడి। కలగని తప్పులను రోయఁగను కఱటుల
చే। తుఁ నీకబ్బం బెన్నఁడు। మెలఁగమికల వేల్పు వేల్పు మేటిన్ గొ
లుతున్॥ 309

---:o:---

మ॥ గొనయంపున్ బిగిమీటునన్ బయిపయిన్ గోలల్ వడిన్ బుచ్చి వెం।
ట నెకంటూనిన తొంటి వేల్పుఁ బెనుదంటల్ మంటలన్ గ్రక్కఁగాఁ।
డను దానన్ దెఱగంట్ల మేలెలమి నింటన్ దేల్పఁగాఁ జేయు పా।
టను బంటింప నితొంటి వింటిఁ బిడికింటన్ దాల్చు పెన్వేలుపా॥ 310

---:o:---

క॥ సినైతాఁ బేతైయే। తైనెరసరియై మెఱకరియై పాఱుంతై। రానె
లయై గొల్లంతై। మ్రాను నెలవరియయి ముంచు రౌతగు వేల్పా। 311

---:o:---

శుద్ధనిరోష్ఠ్యసీసము॥ చన్నియ దరిఁ జేర సాగిన రాకాసి చేడియఁ జెండిన
చిట్టికంద। అఱచేతఁ గడఁగి గట్టులఁ తిగఁ దాల్చి నెచ్చెలి కాంత్రనేచి
నచేగ కాఁడ। యేత్రైఱఁగా డెల్ల నేర్చరా నెరగలి నెడయ నడంచిన
యెకరటీఁడ। అని కేగఁ గడఁగని యలకత్త్రి నెకొఱడి కంగి సకనిచిన
కఱతలాఁడ॥ కెరలి యెదిరిన తాటి కెకిఱయ గలానిఁ। గాఁడునే
యంగఁ జేర్డిగి కైనరాజిఁ। దాల్చి యంతన క్రీడి సంతనందలంచి। తి
రిగిన కడిందిచెట్టల దిట్ట జెట్టి॥ 312

గద్య॥ ఇది శ్రీనీలకంఠేశ్వరాభిధ పరమేశ్వరవరప్రసాదసంభూతసకల కలాకుశలకులాలకుల పారావారకళానిధి మండలమండనాయమానోర్వీమండలాఖండసత్కీర్తివిభవమండితగుండయశ్రేష్ఠినామార్యకులసంజాత శ్రీమద్వైష్ణవసిద్ధాంతోద్ధారకాద్దంకితిరుమల తాతాచార్యవర్యశిష్యప్రశిష్యవట్టివేళ్లగోత్రోద్భవ అయ్యనకోటతిరుమలశ్రేష్ఠితనూభవఆంగ్లేయ భైషజ్యకర్మచాతురీధౌరేయసరస కవితాసికాయవిద్వజ్జన విధేయపార్థసారథిశ్రేష్ఠినామధేయప్రణీతంబైనశుద్ధాంధ్రనిర్వచనకావ్యంబును సత్యవిజయనామాంకితంబునునగుహరిశ్చంద్రోపాఖ్యానంబునందు సర్వంబును పంచమాశ్వాసము సంపూర్ణము.